పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 49 బుధవారం 20-5-2026 పేజీలు 12 వేల 5/-

## పాలమూరు-రంగారెడ్డి

# ఈ టర్మ్‌లోనే..

## ప్రాజెక్టు పూర్తి కాకపోవడానికి భూసేకరణే ప్రధాన సమస్య

**- భూ సేకరణ పూర్తి కాగానే ప్రాజెక్టు పనులను ప్రారంభించాలి - ఉమ్మడి మహబూబ్‌నగర్ మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్**



**హైదరాబాద్, మే 19 మీడియా టుడే**
పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును ఈ టర్మ్‌లోనే పూర్తి చేస్తామని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి నిలిచిపోయిన భూ సేకరణ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలందరూ పాలు పంచుకోవాలని, దగ్గరుండి మరీ పూర్తి చేయించాలని నిర్దేశించారు. భూసేకరణ పూర్తి కాగానే పనులు కూడా చేపట్టాలని స్పష్టం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్; మక్తల్-నారాయణపేట- కొడంగల్; కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలకు అవసరమైన భూములను సేకరించే ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో మంగళవారం ఆయన ఎంసీహెచ్‌ఆర్డీలో ప్రాజెక్టులపై సమీక్షించారు. పాలమూరు-రంగారెడ్డికి సంబంధించి నియోజకవర్గాల వారీగా ఉన్న సమస్యలను చర్చించారు. కొల్లాపూర్ నుంచి షాద్‌నగర్ వరకు నీటిని తీసుకెళ్లే ప్రధాన కాల్వలకు భూమిని సేకరించే ప్రక్రియ పెండింగ్‌లో పెట్టడమే ప్రధాన సమస్యగా గుర్తించారు. నియోజకవర్గాల వారీగా ఎక్కడెక్కడ భూమిని సేకరించాలి.. దానికి ఉన్న సమస్యలు ఏంటన్న దానిపై సమీక్ష చేశారు. ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తికాకపోవడానికి భూసేకరణ జరగకపోవడమే ప్రధాన కారణమని, దీన్ని గుర్తించే కాంగ్రెస్ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరంలో రూ.5 వేల కోట్లను ప్రత్యేకంగా ప్రాజెక్టుల భూసేకరణకు కేటాయించామని గుర్తు చేశారు. భూ సేకరణపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి పూర్తి వివరాలు తనకు ఇవ్వాలని నిర్దేశించారు. ఆ సమావేశాలకు ఈఎన్‌సీలనూ పంపిస్తానని చెప్పారు. ప్రాజెక్టుల భూసేకరణను తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకుందని, భూ సేకరణకు నిధుల విడుదలలో ఎటువంటి జాప్యమూ ఉండబోదని, పెండింగ్ బిల్లుల చెల్లింపులను కూడా పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. కాంట్రాక్టులపై కాకుండా తొలుత రిజర్వాయర్లు, పంటలకు నీరందించే ప్రధాన కాల్వల భూ సేకరణపై దృష్టి పెట్టి పూర్తి చేస్తే ఆటంకాలు లేకుండా వేగంగా ప్రాజెక్టును పూర్తి చేయవచ్చని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. అలాగే, ఈ ప్రాజెక్టుకు 90 టీఎంసీల నికర జలాల కేటాయింపునకు కేంద్రాన్ని ఒప్పించే ప్రక్రియ కూడా కొనసాగుతుందని చెప్పినట్లు సమాచారం. ఇప్పటికే రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకంలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేశామని, కల్వకుర్తి పథకంలోనూ భూసేకరణకు నిధులు ఇచ్చామని తెలిపారు. మక్తల్- కొడంగల్ పథకంలో తొలుత భూములన్నీ సేకరించాకే టెండర్లు పిలిచి... పనులు చేపట్టాలని నిర్ణయించామని చెప్పారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్ష చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, రాజేశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. కాగా.. సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు మంగళవారం మంత్రి ఉత్తమ్‌తోనూ ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు.

**భూసేకరణపై 25, 26న సమావేశాలు**
సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గాల వారీగా భూసేకరణ సమస్యలపై ఈనెల 25, 26 తేదీల్లో స్థానికంగా సమావేశాలు నిర్వహించాలని ఆ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్ణయించారు. లోక్‌సభ నియోజక వర్గాల వారీగా వీటిని నిర్వహించనున్నారు. 25న మహబూబ్‌నగర్, 26న నాగర్ కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గాల వారీగా జరగనున్నాయి. సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇరిగేషన్ శాఖ ఈఎన్‌సీ పాల్గొంటారు. జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలు సమావేశాలను నిర్వహించనున్నారు. భూ సేకరణ ప్రక్రియకు సంబంధించి ఈ సమావేశాల్లో పేపర్ వర్క్ పూర్తి చేసుకుని మరోమారు సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ కానున్నారు.

## కేజ్రీవాల్‌కు కోర్టు ధిక్కార నోటీసులు

**జస్టిస్ మనోజ్ జైన్‌కు ఢిల్లీ మద్యం కేసు విచారణ బాధ్యతలు**



**న్యూఢిల్లీ, మే 19: మీడియా టుడే**
ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ సహా మద్యం పాలసీ కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న పలువురు ఆప్ నేతలకు ఢిల్లీ హైకోర్టు మంగళవారం 'నేరపూరిత కోర్టు ధిక్కార' నోటీసులు పంపించింది. ఈ నోటీసులపై 4వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ అంశంపై తదుపరి విచారణను ఆగస్టు 4వ తేదీకి వాయిదా వేసింది. జస్టిస్ నవీన్, జస్టిస్ రవీందర్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ స్వర్ణ కాంతపై ఆప్ నేతలు మాట్లాడిన వీడియోలను భద్రపర్చాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఎదుట విచారణకు హాజరు కాబోమని కేజ్రీవాల్, సిసోదియా, దుర్గేశ్ పాఠక్ తదితర ఆప్ నేతలు బహిరంగంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వారు ఆమెపై పలు ఆరోపణలు చేశారు. విచారణ జడ్జిపై వారు చేసిన ఈ ఆరోపణలు, చేసిన అవమానకర వ్యాఖ్యలు కోర్టు ధిక్కరణ కిందికి వస్తాయంటూ జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఆయా ఆప్ నేతలపై కోర్టు ధిక్కార చర్యలకు ఆదేశించారు. తర్వాత, మద్యం పాలసీ కేసు విచారణ నుంచి తప్పుకున్నారు. కాగా, ఢిల్లీ మద్యం పాలసీ కేసుకు సంబంధించి సీబీఐ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఇక నుంచి జస్టిస్ మనోజ్ జైన్ ధర్మాసనం విచారణ జరపనుంది. ఈ కేసులో విచారణ బెంచ్ మారిన విషయాన్ని కేజ్రీవాల్ సహా ఈ కేసులో నిందితులుగా ఉన్న 23మందికి తెలియజేయాలని జస్టిస్ మనోజ్ జైన్ మంగళవారం సీబీఐని ఆదేశించారు. పిటిషన్‌పై మే 25 విచారణ ప్రారంభిస్తామన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలకు..వయో పరిమితి పెంపు

**జనరల్ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 34 నుంచి 44 ఏళ్లకు పెంచిన సర్కారు**



**హైదరాబాద్, మే 19 మీడియా టుడే**
రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం కాస్త ఊరట కల్పించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాల కోసం ఉన్న గరిష్ఠ వయోపరిమితిని పదేళ్లు పెంచింది. గతంలో పెంచిన వయో పరిమితి గడువు ఈ ఏడాది ఫిబ్రవరిలో ముగిసిన నేపథ్యంలో... తాజాగా మళ్లీ పెంచుతూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏడాది పాటు ప్రభుత్వం చేపట్టే ప్రత్యక్ష నియామకాలకు ఈ పెంపు వర్తిస్తుందని తెలిపింది. దీని ప్రకారం జనరల్ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 34 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెరుగుతుంది. 'తెలంగాణ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్'లోని 12వ నిబంధన ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 5 ఏళ్లు, దివ్యాంగులకు పదేళ్లు వయోపరిమితి సడలింపు ఉంటుంది. ఈ మేరకు ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 49 ఏళ్లు, దివ్యాంగులకు 54 ఏళ్లు గరిష్ఠ వయో పరిమితి వర్తిస్తుంది. పోలీసు, ఎక్సైజ్, అగ్నిమాపక, జైళ్లు, అటవీ శాఖ తదితర యూనిఫాం సర్వీసుల్లోని ఉద్యోగాలకు ఈ వయోపరిమితి పెంపు వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం 2024 ఫిబ్రవరి 8న వయోపరిమితిని పెంచింది. ఆ గడువు ఈ ఏడాది ఫిబ్రవరిలో ముగిసింది.

## మళ్లీ పెరిగిన పెట్రో ధరలు

**ఐదు రోజుల్లోనే రెండోసారి..**
**లీటరు పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్‌పై 91 పైసల పెంపు**



**న్యూఢిల్లీ, మే 19: మీడియా టుడే**
దేశంలో మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. పెట్రోల్‌పై లీటరుకు 87 పైసలు, డీజిల్‌పై 91 పైసలు పెంచుతున్నట్టు పెట్రోలియం సంస్థలు మంగళవారం ప్రకటించాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో పెట్రోల్ రేట్లు పెంచబోమన్న ప్రభుత్వం.. అందుకు విరుద్ధంగా ఐదు రోజుల్లోనే రెండోసారి ధరలను పెంచడం గమనార్హం. ఈ నెల 15వ తేదీన పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచగా, తాజాగా మరో 90పైసల వరకు పెంచారు. దీనితో హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.111.88కి డీజిల్ ధర రూ.99.89కి చేరాయి. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాలు, ప్రాంతాల్లో స్థానిక పన్నుల ఆధారంగా, వేర్వేరు కంపెనీల బంకుల్లో రవాణా వ్యయం ఆధారంగా ఈ పెంపులో కాస్త హెచ్చుతగ్గులు ఉంటాయి. తాజా పెంపుతో ఢిల్లీలో పెట్రోల్ రూ.98.64, డీజిల్ రూ.91.58కి చేరాయి. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదనే సంకేతాలు వెలువడ్డాయి. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో భారీ స్థాయిలో నష్టాలు వస్తున్నాయని పెట్రోలియం కంపెనీలు పేర్కొన్నాయి.

# బోటు మనది వేట మనది!

**- కాదని ఎవరైనా వస్తే ఖబడ్దార్: సీఎం - హద్దుదాటి రావద్దని హెచ్చరిస్తున్నా**
**- 'మత్స్యకారుల సేవలో..' సభలో సీఎం వ్యాఖ్యలు - టీడీపీ డీఎన్‌ఏలోనే బీసీలు..వారికి రుణపడ్డాం**

**నెల్లూరు, మే 19 మీడియా టుడే**
రాష్ట్రంలోని మత్స్యకారుల జీవితాలను ఉన్నతస్థితికి చేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. "ఈ తీరం మనది. బోటు మనది. వేట మనది. కాదని పక్క రాష్ట్రాల బోట్లు మన సముద్ర జలాల్లోకి ప్రవేశిస్తే వదిలే ప్రసక్తే లేదు. వెంటాడుతాం.. వేటాడుతాం.. ఇందులో రాజీ లేదు. ఇది సీబీఎన్ మాట." అని ఆయన వ్యాఖ్యానించారు. గొడ్డలి పార్టీ చేసే తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని కోరారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గ పరిధిలోని తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం జరిగిన 'మత్స్యకార సేవలో' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. వేట విరామ భృతి కింద ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.20 వేలు చొప్పున రాష్ట్రంలోని 1,30,796 కుటుంబాలకు రూ.261.50 కోట్ల ఆర్థిక సాయాన్ని పంపిణీ చేశారు. అనంతరం చంద్రబాబు ప్రసంగించారు. "రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మత్స్యకార కుటుంబాలున్నాయి. తరతరాలుగా బతుకు తెరువు కోసం ప్రాణాలకు తెగించి సముద్ర వేటతో జీవనం సాగిస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ వర్గాలను, వారి కష్టాలను తొలిసారిగా గుర్తించిన నాయకుడు ఎన్టీఆర్. ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 15వరకు వేట విరామ సమయంలో మత్స్యకారుల జీవనోపాధి కోసం సాయాన్ని ప్రవేశపెట్టిన తొలి ప్రభుత్వం తెలుగుదేశం. తొలుత 31 కిలోల బియ్యం ఇచ్చాం. తుఫాను సమయాల్లో 50 కేజీల చొప్పున బియ్యం అందజేశాం. వేట విరామ సమయంలో జీవన భృతి కోసం 2014-15లో తొలిసారి రూ.2వేలు ఇచ్చాం. ఆ తరువాత దానిని పది వేలకు పెంచాను. ఇప్పుడు రూ.20వేలకు పెంచాను. మోటారు బోట్లకు సబ్సిడీ ధరకు డీజిల్ ఇస్తున్నాం. ఈ బడ్జెట్‌లో డీజిల్ సబ్సిడీ కింద 50 కోట్లు విడుదల చేశాం.



మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా 3,256కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు, 8 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఏర్పాటు చేశాం" అన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**60 శాతం సబ్సిడీతో 200 మెకనైజ్డ్ బోట్లు**
"మెకనైజ్డ్ బోట్లు ఇస్తే అభివృద్ధి చెందుతామని మత్స్యకారులు అడిగారు. వారి కోరిక మేరకు 200 మెకనైజ్డ్ బోట్లు మంజూరు చేస్తున్నాం. వాటిని 60 శాతం సబ్సిడీతో ఇస్తాం. తక్కిన 40శాతం బ్యాంక్ రుణంగా ఇప్పిస్తాం. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చేపల లభ్యత, రక్షణపరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు చర్యలు తీసుకొంటున్నాం. మత్స్యకారుల రక్షణ కోసం 4,550 ట్రాన్స్‌పాండర్లను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులపై వారికి సమాచారం అందిస్తున్నాం. కావలి ఫిషింగ్ హార్బర్‌లో స్థాపించనున్న సాగర్ డిఫెన్స్ సంస్థ ద్వారా డ్రోన్ల పర్యవేక్షణలో ఎక్కడ చేపలు ఎక్కువగా ఉన్నాయో కూడా సమాచారం తెలుస్తుంది. మత్స్యకార కుటుంబాలకు చెందిన ఆడపడుచుల ద్వారా సముద్ర నాచు పెంపకాన్ని ప్రారంభిస్తాం. త్వరలోనే ఆ ఆర్థిక విప్లవాన్ని చూస్తారు. చేపల ఎగుమతుల్లో దేశం వాటా 28శాతంగా ఉంటే, అందులో ఏపీ వాటా 38 శాతం. రొయ్యల ఎగుమతుల్లో 80శాతం ఉత్పత్తులు రాష్ట్రంనుంచే ఉన్నాయి."

## వీధి కుక్కల దాడులకు జంతు ప్రేమికులు బాధ్యత వహిస్తారా?

**వీధికుక్కలను షెల్టర్లకు తరలించడంపై మేం గతంలో ఇచ్చిన తీర్పును మార్చబోం**
**సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం స్పష్టీకరణ**
**రేబిస్ సోకిన, ప్రమాదకరంగా మారిన శునకాల కారుణ్యమరణానికి అనుమతి**

**న్యూఢిల్లీ, మే 19: మీడియా టుడే**
వీధికుక్కల వల్ల సామాన్య ప్రజలకు గాయాలైనా, హాని లేదా నష్టం జరిగితే.. దానికి సంబంధించిన న్యాయపరమైన బాధ్యతను తీసుకునేందుకు జంతుప్రేమికులు, జంతు సంక్షేమ సంస్థలు, ఎన్జీవోలు



సిద్ధమేనా? అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. బహిరంగ ప్రదేశాల్లో ఉండే వీధి కుక్కలను రక్షించే హక్కు తమకుందని ఎవరైనా వాదిస్తే.. తమ చర్యల వల్ల ఇతరులకు ఎలాంటి హానీ జరగకుండా చూడాల్సిన బాధ్యత నుంచి వారు వేరుపడలేరని స్పష్టం చేసింది. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఉండే వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలంటూ గతంలో ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను తోసిపుచ్చుతూ.. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజారియాలతో కూడిన ధర్మాసనం మంగళవారం 131 పేజీల తీర్పునిచ్చింది. వీధి కుక్కల భయం లేకుండా స్వేచ్ఛగా తిరగగలగడం అనేది ప్రజలు గౌరవంగా జీవించే హక్కు కిందికి వస్తుందని అందులో స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఎంతోమంది పిల్లలు, వృద్ధులు అంతర్జాతీయ పర్యాటకులు కుక్కకాటుకు గురవుతున్నారని.. కఠినమైన ఈ క్షేత్రస్థాయి వాస్తవాలను తాము విస్మరించలేమని పేర్కొంది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు వాటిని జనసమ్మర్థ ప్రదేశాల నుంచి షెల్టర్లకు తరలించాలంటూ సుప్రీంకోర్టు గత ఏడాది నవంబరు 7న తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. వీధికుక్కలను జనసమ్మర్థ ప్రదేశాల నుంచి తరలించి, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ (సంతానోత్పత్తి నియంత్రణ ఆపరేషన్లు) చేసి.. మళ్లీ వాటిని తెచ్చిన చోటే వదిలేయాలంటూ అంతకుముందు ఆగస్టులో ఇచ్చిన తీర్పును కూడా సుప్రీం ధర్మాసనం (తన నవంబరు 7నాటి తీర్పులో) సవరించుకుంది.

# ఏప్రియల్ 24 తర్వాత కథనం కావడంతో ..... అర్వెల్లిలో ఆరబెట్టిన ఇసుక కుప్పలు

**-వేసవికాలం కావడంతో తొందరగా ఇసుక ఎండుతుంది**

**అనుకుంటున్నారేమో అధికారాలు - "మామూలు"గా వదిలేశారా**

**మైనర్ ల చేతిలో ట్రాక్టర్ స్టీరింగ్ - ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్న గ్రామస్తులు..**

**చోద్యం చూస్తున్న అధికారులు.. - దుమ్ము, ధూళి తో శ్వాస కోశ వ్యాధులు వచ్చే అవకాశం..**

**ఇకనైనా అధికారులు కటినంగా గా వ్యవహరించాలి. - అని వేడుకుంటున్న గ్రామ ప్రజలు**







**జగిత్యాల మీడియా టుడే మే 19**

గత నెల 24 వ తేదీన జిల్లావ్యాప్తం గా పెరిగిపోతున్న ఇసుక మాఫియా అనే కథనానికి స్పందించిన ధర్మపురి, రాయికల్ మండల రెవెన్యూ అధికారులు ఎక్కడికాడ ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ల ను సీజ్ చేశారు.. అని తెలిసిన ఆనందం ఒక్క నెల రోజులు కూడా లేకుండా పోయింది.. ఇప్పుడు సారంగాపూర్ అధికారుల వంతు వచ్చినట్లు అనిపిస్తుంది.. ఇసుక మాఫియా సారంగాపూర్ మండలం అర్వల్లి గ్రామంలో ఏవిధంగా గా రెచ్చిపోతుందో అనే విషయాన్ని చూసేసరికి. ఒక్కసారి షాక్ కు గురై నోటి వెంట మాట కూడా రాలేదు..ఇసుక డంపుల తో గ్రామాల్లో దుమ్ము దుమారం..ప్రజలకు శ్వాస కోశ వ్యాధులు సోకే అవకాశం కూడా ఉంది.గ్రామంలో ఇండ్ల మధ్య ఇసుక డంపులు ఉండడం విస్మయని కలిగిస్తుంది..అసలు మైనింగ్, రెవెన్యూ అధికారులు అటువైపు కనీసం కన్నెత్తి అయినా చూసారా అనే అనుమానం రాకపోలేదు.. ఒకవేళ చూసినా "మాములు " గా వదిలేశారా..? అనిపిస్తుంది..

**24లి7 ట్రాక్టర్లు టిప్పర్లు నిరంతరం**

మనదగ్గర ఒళ్ళు వంచి పని చేయరు..యువత అంతాచెడు వ్యసనాలకు బానిస అయింది..అనే మాటలు ఒట్టి పుకార్లు, అబద్ధపు మాటలు అని ఇసుక డంప్ చేసిన ప్రాంతాలను చూస్తే కానీ మనకు తెలిసి రాదు..నిరంతరం ఎలాంటి అలుపు సొలుపు లేకుండా ట్రాక్టర్లు టిప్పర్లు గ్రామాల్లోని ఇండ్ల మధ్య నుండి రాకపోకలు సాగిస్తూ ఇసుక తరలిస్తున్న దృశ్యాలు.. మన కంటికి కనిపిస్తుంటాయి..

**శబ్ద కాలుష్యం**

ట్రాక్టర్లు నిరంతరం నడపడం వలన, రహదార్ల పై వేగం గా వెళ్తూ హార్న్ లు మోగించడం , ఇంజన్ శబ్దాలతో ఆ గ్రామాల లో శబ్ద కాలుష్యం ఉత్పత్తి అవుతుంది..అంతే కాకుండా రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక బండ్లు నడపడం వల్ల నిద్ర కూడా సరిగ్గా పోలేకపోతున్నామని , తీవ్రఇబ్బందులు ,ఎదుర్కొంటున్నామని ,అంతే కాకుండా మైనర్లు ట్రాక్టర్లు నడపడం వలన. గ్రామాలలో చిన్నర్లు, వృద్ధులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ఆ గ్రామ ప్రజలు జీవిస్తున్నారు. .ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఇసుక మాఫియా ను అరికట్టాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు..





# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

**హౌసింగ్ సొసైటీ కి 23 ఎకరాల స్థలాన్ని అప్పగించాలి - జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న, జర్నలిస్టులకు తీరని అన్యాయం**

**రాష్ట్ర క్యాబినెట్ లో ఇళ్లస్థలాలపై వెంటనే ఆమోదం తెలపాలి - టి యు డబ్ల్యూ జే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**ఖమ్మంలో జర్నలిస్టుల నిరసన ప్రదర్శన**





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి జర్నలిస్టు వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం క్యాబినెట్ లో 23.2 ఎకరాల భూమిని ఖమ్మం జర్నలిస్టులకు కేటాయిస్తూ జీవో జారీ చేశారని ,కానీ వాటిని అమలు చేయడంలో నేటి పాలక పక్షాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని,అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా అమరవీరుల స్తూపం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులు నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలు పరిశీలిస్తామని అనేక వాగ్దానాలు చేసిన నేటి పాలకులు అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ద్వంద వైఖరి అవలంబించడం బాధాకరం అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జర్నలిస్టులకు కేటాయించిన 23.2 ఎకరాల భూమిని హౌసింగ్ సొసైటీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కాలయాపన చేయడం మంచిది కాదన్నారు. ఈనెల 21న జరిగే క్యాబినెట్ సమావేశంలో సరైన నిర్ణయం తీసుకొని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చే విధంగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనేక చీకటి జీవోలు జారీ చేస్తూ కోత విధించే విధంగా వ్యవహరించడం సరైంది కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, జిల్లా ఉపాధ్యక్షులు మంజుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు నాగరాజు,ఎలక్ట్రానిక్ మీడియా నగర కార్యదర్శి కె .అశోక్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పానకాలరావు, ముత్యాల కోటేశ్వరరావు,రేపాక యాదగిరి, పులి శ్రీను ,మూల జీవన్ రెడ్డి,నాయకులు మురళి,నరేష్,నల్లమోతు శ్రీను,ఉల్లోజు రమేష్, జక్కుల వెంకటరమణ,హుస్సేన్,ఈసంపల్లి వెంకటేశ్వర్లు,బొల్లేపోగు అప్పారావు, శ్రీధర్,ఎన్ రమేష్, సాయి,రామకృష్ణ,తోట గణేష్, పెంటి వెంకటేశ్వర్లు,ఉత్కంఠం శ్రీనివాస్, మహిళ జర్నలిస్ట్ రోజా, రవీందర్ ,నాయుడు, వేణుగోపాల్, శేఖర్, మధు, సుధాకర్, బాబు, లింగయ్య, సతీష్ ,మహేష్,నరసింహారావు,నాగేశ్వరరావు,గుండు శ్రీను,వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల సాధన కై 'టీజెఫ్' "కవాతు"

**-హౌసింగ్ సొసైటీ కి 23 ఎకరాల స్థలాన్ని అప్పగించాలి. - -జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న జర్నలిస్టులకు తీరని అన్యాయం**

**-రాష్ట్ర క్యాబినెట్ లో ఇళ్లస్థలాలపై వెంటనే ఆమోదం తెలపాలి.- -టి యు డబ్ల్యూ జే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి జర్నలిస్టు వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం క్యాబినెట్ లో 23.2 ఎకరాల భూమిని ఖమ్మం జర్నలిస్టులకు కేటాయిస్తూ జీవో జారీ చేశారని , కానీ వాటిని అమలు చేయడంలో నేటి పాలక పక్షాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా అమరవీరుల స్తూపం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులు నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలు పరిశీలిస్తామని అనేక వాగ్దానాలు చేసిన నేటి పాలకులు అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ద్వంద వైఖరి అవలంబించడం బాధాకరం అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జర్నలిస్టులకు కేటాయించిన 23.2 ఎకరాల భూమిని హౌసింగ్ సొసైటీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కాలయాపన చేయడం మంచిది కాదన్నారు. ఈనెల 21న జరిగే క్యాబినెట్ సమావేశంలో సరైన నిర్ణయం తీసుకొని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చే విధంగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనేక చీకటి జీవోలు జారీ చేస్తూ కోత విధించే విధంగా వ్యవహరించడం సరైంది కాదు అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు నాగరాజు,ఎలక్ట్రానిక్ మీడియా నగర కార్యదర్శి కె .అశోక్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పానకాలరావు, ముత్యాల కోటేశ్వరరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను ,మూల జీవన్ రెడ్డి, నాయకులు మురళి, నరేష్, నల్లమోతు శ్రీను, ఉల్లోజు రమేష్, జక్కుల వెంకటరమణ, హుస్సేన్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, శ్రీధర్, ఎన్ రమేష్, సాయి, రామకృష్ణ, తోట గణేష్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్, మహిళ జర్నలిస్ట్ రోజా, రవీందర్ ,వి ఎన్ బి నాయుడు, వేణుగోపాల్, శేఖర్, మధు, సుధాకర్, బాబు, లింగయ్య, సతీష్ ,మహేష్, నరసింహారావు, నాగేశ్వరరావు, గుండు శ్రీను, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎంసెట్--2026 రాష్ట్ర టాపర్ మల్లాడి రుషికి కెటిఆర్ ఘన సన్మానం

**- లక్ష రూపాయల ప్రోత్సాహకం అందజేత - ఉప్పల్ విద్యార్థిని ప్రతిభకు అభినందనలు తెలిపిన నేతలు**

**ఉప్పల్, మే 19 (మీడియా టుడే ప్రతినిధి):**

ఎంసెట్--2026 పరీక్షల్లో 156.63 మార్కులతో రాష్ట్ర స్థాయి తొలి ర్యాంక్ సాధించిన చిలుకనగర్ డివిజన్‌కు చెందిన మల్లాడి రుషిని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అభినందించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రుషిని ఆయన నివాసం నానక్‌రామ్‌గూడకు తీసుకెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల తారక రామారావు రుషికి లక్ష రూపాయల ప్రోత్సాహక చెక్కును అందజేశారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి కష్టపడి చదివి రాష్ట్ర స్థాయి తొలి ర్యాంక్ సాధించడం గొప్ప విజయమని ఆయన పేర్కొన్నారు. ఈ విజయం ఉప్పల్ నియోజకవర్గానికి గర్వకారణమని తెలిపారు.యువత లక్ష్యసాధనలో పట్టుదల,



క్రమశిక్షణతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆయన అన్నారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థులు దేశస్థాయిలో ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, నిరంతర శ్రమతో చదివితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం విజయానికి పునాది అవుతుందని పేర్కొన్నారు.రుషి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మీర్‌పేట హౌసింగ్ బోర్డు మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొడ్రాయి ఉత్సవ కమిటీ ఏర్పాటు



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ మే 19**

కీసర సర్కిల్ పరిధిలోని చీర్యాల గ్రామంలో బొడ్రాయి పండుగ నిర్వహించి 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, గ్రామంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, గ్రామంలో మరణాల సంఖ్య మళ్ళీ పెరగడంతో, ఊర్లో ఉన్న అందరు దేవత మూర్తులను శాంతింప చేయడానికి మరో మారు బొడ్రాయి పండుగ నిర్వహించాలని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంసంబంధించి అన్ని కుల సంఘాల పెద్దలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, గ్రామ యువకులు సమక్షంలో రాముల వారి గుడిలో మంగళవారం చీర్యాల బొడ్రాయి ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీలో దాసాంజనేయ కమిటీ సభ్యులు, వివిధ కుల సంఘాల పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువకులను కలుపుకునీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. చర్చలో భాగంగా దసరా ముందు బొడ్రాయి పండుగ చేయాలని అందరి అభిప్రాయం తెలుపగా, మరో మారు సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు గ్రామస్తులకు తెలియజేయడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసుల అవగాహన కార్యక్రమం

**ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం -- ప్రాణాలను కాపాడుదాం**

**సంగారెడ్డి రూరల్ మీడియా టుడే మే 19:-**



సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ఎస్.ఐ శ్రీ ఎస్. మధుసూదన్ రెడ్డి ప్రజలకు ముఖ్యమైన సూచనలు విడుదల చేశారు. ఇటీవలి కాలంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రజల నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన తెలిపారు.వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, కార్లలో సీట్ బెల్ట్ వినియోగించడం వంటి ప్రాథమిక భద్రతా నియమాలను పాటించాలి. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ లేదా మెసేజ్ చేస్తూ డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని, ఇది ప్రాణాలకు ముప్పు తెస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నేరమని, ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని, రోడ్డు పరిస్థితులకు అనుగుణంగా వేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. వర్షకాలంలో మరియు రాత్రి సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనాల హెడ్‌లైట్లు సరిగా వినియోగించాలని తెలిపారు. పాదచారులు జెబ్రా క్రాసింగ్ ద్వారా మాత్రమే రోడ్డు దాటాలని, చిన్నపిల్లలు, మహిళలు మరియు వృద్ధులు రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీస్ సహాయం కోసం 112, 100 నంబర్లకు, అంబులెన్స్ సేవల కోసం 108 కు, అగ్నిమాపక సేవల కోసం 101 కు ఫోన్ చేయాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, "మీ జాగ్రత్త -- మీ కుటుంబానికి రక్షణ" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసు శాఖ పిలుపునిచ్చింది. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, నియమాలు పాటించడం ద్వారా సురక్షిత సమాజాన్ని నిర్మించవచ్చని ఎస్.ఐ తెలిపారు.

# హోటళ్లు,లాడ్జీల యాజమాన్యాలు అలర్ట్‌గా ఉండాలి

**-సిపి గౌష్ ఆలం**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , మే 19 :**



నకిలీ గుర్తింపు కార్డులతో తిరుగుతున్న అంతర్రాష్ట్ర దోపిడీ దొంగల ముఠాల కు రూమ్ ఇచ్చే ముందు హోటల్,లాడ్జీల నిర్వాహకులు క్షుణ్ణంగా తనిఖీ చేయకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు. కరీంనగర్‌లో విస్తృతంగా కొనసాగుతున్న నాకా బందీ 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్లు.ఏసీపీ స్థాయి అధికారితో పోలీసు ప్రత్యేక టీము ఏర్పాటు. లాడ్జి మరియు హోటల్స్ భద్రత ప్రమాణాలపై తనిఖీల చేసి పలు సూచనలు చేయనున్న పోలీసులు.కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం. కరీంనగర్ నగరంలో ఇటీవల పీఎంజే జ్యువెలరీలో జరిగిన భారీ దోపిడీ ఉదంతాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోటళ్లు,లాడ్జీల యజమానులు, నిర్వాహకులతో కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలునందు పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. ఆయుధాలతో కూడిన ఓ అంతర్రాష్ట్ర దొంగల ముఠా నకిలీ ఆధార్ కార్డులు, తప్పుడు ఫోన్ నంబర్లు, తప్పుడు చిరునామాలు ఇచ్చి నగరంలోని పలు హోటళ్లలో దాదాపు రెండు నెలల పాటు బస చేసి, నిఘా రెక్కి నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా కఠినమైన మార్గదర్శకాలను జారీ చేస్తున్నామని తెలిపారు.హోటళ్లు, లాడ్జీలకు ముఖ్య సూచనలు:ఖచ్చితమైన గుర్తింపు నిరూపణ హోటల్ లేదా లాడ్జీలలో రూములు కేటాయించే ముందు ప్రభుత్వ గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలి. కేవలం ఆధార్ కార్డులను గుడ్డిగా నమ్మకుండా,అందులోని ఫోటో,వయస్సు, చిరునామా అసలైనవా కాదా అని సరిచూసుకోవాలి. అవసరమైతే అదనపు గుర్తింపు కార్డులను అడగాలన్నారు.యాక్టివ్ మొబైల్ నంబర్ వెరిఫికేషన్: కస్టమర్లు ఇచ్చే మొబైల్ నంబర్ పనిచేస్తుందో లేదో క్రాస్-చెక్ చేసుకోవాలి. అది సదరు వ్యక్తి పేరు మీద ఉందో లేదో నిర్ధారించుకోవాలి. విదేశీయులు వస్తే నిబంధనల ప్రకారం తక్షణమే సమాచారం అందించాలి.సీసీటీవీ నిఘా రికార్డుల నిర్వహణ. ప్రతి హోటల్‌లో హై-రెజల్యూషన్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. కనీసం 90 రోజుల ఫుటేజీని భద్రపరచాలి.గెస్ట్ రిజిస్టర్, ఐడీ ప్రూఫ్స్, వాహనాల వివరాలు, చెక్-ఇన్ చెక్-అవుట్ సమయాలను డిజిటల్ రూపంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి.అనుమానాస్పద కదలికలపై నిఘా,లగేజీ లేకుండా రూమ్ తీసుకునేవారు, ఆయుధాలు లేదా అనుమానాస్పద బ్యాగులతో వచ్చేవారు, సీసీ కెమెరాల ముందుకు రాకుండా తప్పించుకునే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి. భారీ నగదు లావాదేవీలు చేసే వారి వివరాలను వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరవేయాలి.

# ఖమ్మం జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ మండల కమిటీల అధ్యక్షుల ఎంపిక

**పరిశీలకులు పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ పర్యటన**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి గౌడ్**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ జిల్లాలో సత్తుపల్లి, వైరా నియోజకవర్గాలలో మండల కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు ఎంపిక నిమిత్తం మే 21 న (గురువారం) ఉదయం 11.00 గంటలకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి తో జిల్లా లోని మండల అధ్యక్షుల ఎంపిక పరిశీలకులు పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి దైదా రవీందర్ భేటీ అవుతారు ,అనంతరం వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తో మే 21 (గురువారం) న సాయంత్రం 03.00 గంటలకు భేటీ అవుతారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# ములుగు జిల్లా నూతన కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల ఘన స్వాగతం

**ములుగు జిల్లా బ్యూరో మే19( మీడియా టుడే)**



ములుగు జిల్లాకు బదిలీపై వచ్చిన నూతన కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహాదేవరావును కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ–శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదేశాలు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు కలెక్టరేట్‌లో నూతన కలెక్టర్‌ను కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ కో–ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాదారపు రాజు తదితరులు పాల్గొన్నారు



# రిటైర్డ్ అటెండర్ మృతి

**నడిగూడెం ,మే 19( మీడియా టుడే)–:**
తెల్లబెల్లి పిఎసిఎస్ లో పనిచేసే రిటైర్డ్ అయిన అటెండర్గా బుచ్చలు చేకూరి వయసు 90 సంవత్సరాలు ఈరోజు ఉదయం 6 గంటలకు ఆకస్మిక మరణం చెందారు వారికి ఒక కుమారుడు ఆ కూతురు మాజీ సొసైటీ చైర్మన్ వెంపటి వెంకటేశ్వరరావు , బడేటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కొల్లి వీరయ్య, దేవిపత్య నరసయ్య తదితరులు పుష్పమాల లు వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారికి శాంతి కలిగించాలని కోరుకున్నారు.

# ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య41 వర్ధంతి



**నడిగూడెం, మే 19 (మీడియా టుడే)–;**
దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిలి కార్యక్రమం సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు శాఖ కార్యదర్శి కన్నెబోయిన సైదయ్య గ్రామీణ అమాలీలు , ట్రాక్టర్ డ్రైవర్ మరియుగ్రామపంచాయతీ వర్కర్స్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్స్ కూరాకుల వెంకటేశ్వర్లు, దున్నమిన్నయ్య , కనకం శ్రీను, పప్పుల తిరపయ్య, మొలుగురు నాగరాజు, మొలుగురు ఉపేందర్, చల్ల వెంకన్న, కలకొండ సాల్మన్, రాజుల వెంకటరాములు, బత్తుల సత్యనారాయణ, చిమట సతీష్ , ఉపేందర్, యోహాన్, ఉపేందర్, వెంకన్న , కుంచం ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ భూపాలపల్లి ఆధ్వర్యంలో దాన సంస్కారాలకు20వేలు చాగర్తి లత కుటుంబసభ్యులకు అందజేత



**భూపాలపల్లి /గణపురం మీడియా టుడే మే19:** జిల్లాలోని గణపురం మండలంలోని బుద్ధారం గ్రామం బిసి కాలనీలో వడదెబ్బతో అంగన్వాడీ టీచర్ చాగర్తి లత మృతి చెందగా ధాన సంస్కరా లకు హైదరాబాదు నుండి భూపాలపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ మల్లేశ్వరి ఆధ్వర్యంలో గణపురం సూపర్వైజర్ అప్సర సుల్తాన్ బేగం చేతుల మీదుగా మృతి చెందినఅంగన్వాడి టీచర్ కుటుంబ సభ్యులకు 20000 రూపాయలు అందజేశారు. మృతురాలి ఆత్మశాంతి కోసం కుటుంబ సభ్యులతో కలిసి రెండు నిమిషాల పాటు మౌనం పాటిస్తూ నీవాళ్లు అర్పించారు.శ్రీ ఈ కార్యక్రమంలో బుద్ధారం సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్, మాజీ ఎంపీవిపి విడిదినేని అశోక్ అంగన్వాడి టీచర్లుపద్మ, సుజాత,కోమల ఆయా విజయ తదితరులు పాల్గొన్నారు.

# అలెక్స్ జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్ ప్రారంభం

**యువత ఐటీఐ విద్యను సద్వినియోగం చేసుకోవాలి**

**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**



**మణుగూరు,మే19( మీడియా టుడే):**
మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మయ్య శ్రీనివాస్ (ఐటీఐ లెక్చరర్) కుమారుడు అలెక్స్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మంచినీటి వాటర్ ట్యాంక్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభిం చారు. విద్యార్థులకు శాశ్వతంగా ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసిన ఈ సదుపాయం ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ ఐటీఐ మణుగూరు ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభానికి కూడా ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. యువత ఐటీఐ విద్య ద్వారా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,అలెక్స్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మంచినీటి సదుపాయం విద్యార్థులకు ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. గ్రామీణ యువత సాంకేతిక విద్య వైపు అడుగులు వేయాలని, ఐటీఐలు భవిష్యత్తుకు బలమైన వేదికగా మారుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఐటీఐ విద్యకు ప్రాధాన్యత ఇస్తోందని, నైపుణ్యాభివృద్ధి ద్వారా యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగవచ్చని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. రవి, సూపరింటెండెంట్ జ్యోతి, రాణి, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సర్పంచ్ కలబోయిన మాధవరావు, మడకం కృష్ణ, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దొబ్బల వెంకటప్పయ్య, ఎస్. గణేష్ రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల రిజర్వేషన్‌కు అడ్డుపడడం సరికాదు

**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్**



**ములుగు జిల్లా బ్యూరో మే19( మీడియా టుడే)**
ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏ జాబితాలోకి మార్చే ప్రక్రియను కొన్ని ఇతర బీసీ–ఏ కుల సంఘాలు అడ్డుకోవడం సరైనది కాదని మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మెపా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. గతంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌తో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏకు మార్చడానికి అనుకూలంగా ఉందని ఆయన గుర్తుచేశారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ముదిరాజ్ ఐక్య సంఘాల నాయకులు కలిసి విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రభుత్వం ముదిరాజ్‌లకు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్న ఇలాంటి తరుణంలో, బీసీ–ఏ లో ఉన్న కొన్ని కుల సంఘాలు అడ్డుకట్ట వేయడానికి సమావేశాలు నిర్వహించడం తగదన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి దక్కాల్సిన న్యాయమైన రిజర్వేషన్ హక్కులను ఎవరూ అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు భూమ నరేష్ ముదిరాజ్, వెంకటాపూర్ మండల మెపా నాయకులు మేకల రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం మండల యువజన కాంగ్రెస్ పూర్తి కమిటీ ప్రకటన





**ములుగు జిల్లా (ఏటూరునాగారం మండలం) మే19(మీడియా న్యూస్)**
ములుగు జిల్లా ఏటూరునాగారం మండల యువజన కాంగ్రెస్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ ఈ పూర్తి స్థాయి కమిటీని అధికారికంగా ప్రకటించారు. రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగాయి. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, సెక్రటరీ కుంజా సూర్య , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న సూచనలతో స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ క్రింది కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యుల వివరాలు:మండల అధ్యక్షులు: గంట క్రిష్ణా రెడ్డి ఠాగూర్వర్కింగ్ ప్రెసిడెంట్: సర్వ సాయిఉపాధ్యక్షులు: జిమిడ కళ్యాణ్, పెద్ది రాజాబాబుప్రధాన కార్యదర్శి: పోలం వెంకటేష్కార్యదర్శులు: తిప్పనపల్లి రవిందర్, మండపు లక్ష్మీనారయణప్రచార కార్యదర్శి: మాదరి రమేష్సహాయ కార్యదర్శి: గికూరు అనిల్‌కోశాధికారులు: దనసరి చందు, ఆఫ్రిద్అధికార ప్రతినిధులు: మడప ప్రవీణ్, బొచ్చు ప్రకాష్సహాయ కార్యదర్శులు: కొండగోర్ల శ్రీకాంత్, చెరుకుల మల్లికార్జున్‌సోషల్ మీడియా ఇంచార్జిలు: తాటి నాగేష్, దుర్గం అర్జున్, బత్తుల సంపత్, అరుణ్ రెడ్డికార్యవర్గ సభ్యులు: సునార్కని శ్రీను, బట్టు పవన్, దుగ్గి నవీన్, కొడప అరుణ్, మొహన్ లాల్‌చీఖ× మండల అధ్యక్షులు: గార వంశీచీఖ× ఉపాధ్యక్షులు: సద్దాం హుస్సేన్‌మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, యువతను ప్రజా సమస్యలపై పోరాడేలా సిద్ధం చేయడానికి ఈ కమిటీ శ్రమిస్తుందని ఇస్సార్ ఖాన్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి



**నడిగూడెం, మే 19 ( మీడియా టుడే)–:**
మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు తమకున్న వ్యవసాయ భూమిలో తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని తహసీల్దార్ సోంపంగు సూరయ్య కోరారు. మంగళవారం వల్లాపురంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే ఖరీఫ్ సీజన్ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. గత 65 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో భూసారం దెబ్బతిన్నదన్నారు. కాబట్టి భూసారం పెరగాలంటే ఇప్పటి నుండే ప్రతి రైతు నేలకు పశువుల పెంట, చెరువు మట్టి తోలుకోవాలన్నారు. తొలకరి వర్షాలు కురవగానే జీలుగ, పిల్లి పెసర, జనుము లాంటి పచ్చి రొట్ట పంటలను సాగుచేసుకోవాలన్నారు. అనంతరం ఎస్ ఐ గంధమళ్ళ అజయ్ కుమార్ మాట్లాడుతూ వరి కొయ్యకాలకు కొందరు రైతులు తెలియక నిప్పంటిస్తున్నారన్నారు. దీంతో నేలలో పంటకు, నేలకు మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోతాయాన్నారు. నేల ఆరోగ్యమే పంట అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమన్నారు. అనంతరం పల్లెదవాఖానా వైద్యాదిధికారి డాక్టర్ గార్లపాటి హరినాథ్ మాట్లాడుతూ మనిషి జీవితం ప్రకృతితో ముడిపడి ఉందన్నారు. కాబట్టి ప్రతి రైతు సహజ సిద్ధ వ్యవసాయం పై మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేసగాని సరిత, పంచాయతీ కార్యదర్శి రనబోతు మల్లారెడ్డి, ఉప సర్పంచ్ కోట శేఖర్ రెడ్డి, డాక్టర్ కేసగాని లక్ష్మణ్, ఆదర్శ రైతులు బజ్జూరి వీరా రెడ్డి, బజ్జూరి అచ్చి రెడ్డి, పల్లా యూగేందర్ రెడ్డి, పల్లా వెంకటరెడ్డి,అప్పి రెడ్డి, నిందుచర్ల వెంకటేశ్వర్లు,దుస్సా వెంకటేశ్వర్లు, నారాయణ రెడ్డి, నూకపంగు వెంకన్న, నూకపంగు ఈదయ్య, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత లేని నకిలీ మెడికల్ మాఫియా బంద్‌ను బహిష్కరిస్తున్నాం

**ములుగు జిల్లా ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం**

**సర్టిఫికెట్లు అద్దెకు తెచ్చుకుని షాపులు నడిపేవారే ఈ బంద్ చేస్తున్నారు.**


**అర్హత కలిగిన నిజమైన ఫార్మసిస్ట్‌లు ఉన్న మెడికల్ షాపులేవీ మూతపడవు.**

**ఆన్‌లైన్ మందుల అమ్మకాల నెపంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గం.**

**ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**ములుగు జిల్లా ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ వైనాల సంపత్ తీవ్ర ఆగ్రహం.**





**ములుగు జిల్లా బ్యూరో మే19( మీడియా టుడే)**
ఆన్‌లైన్ మందుల అమ్మకాలకు వ్యతిరేకంగా మే 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ పిలుపునిచ్చినట్లు చెబుతున్న మెడికల్ షాపుల బంద్‌పై ములుగు జిల్లా ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం తీవ్రంగా స్పందించింది. ఈ బంద్ పూర్తిగా అర్హత లేని, నకిలీ మెడికల్ షాపుల నిర్వాహకులు చేస్తున్న డ్రామా అని సంఘం నేతలు కొట్టిపారేశారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటూ, అక్రమంగా వ్యాపారాలు చేస్తున్న వారికి గట్టి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వైనాల సంపత్, కార్యదర్శి ఉదయ్ కిరణ్, మరియు తెలంగాణ రాష్ట్ర ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తిని సత్యనారాయణ ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

### ప్రజలను మోసం చేస్తున్న నకిలీ మాఫియా

ఆన్‌లైన్ మందుల అమ్మకాల వల్ల, డిస్కౌంట్ల వల్ల వ్యాపారాలు దెబ్బతింటున్నాయని కొందరు బంద్‌కు పిలుపునివ్వడం హాస్యాస్పదమని వారు పేర్కొన్నారు. అసలు సమస్య ఆన్‌లైన్ అమ్మకాలు కాదని, మెడికల్ షాపుల్లో అర్హత కలిగిన ఫార్మసిస్ట్‌లు లేకపోవడమే అతిపెద్ద సమస్య అని స్పష్టం చేశారు. చాలామంది ఫార్మసిస్ట్ సర్టిఫికెట్లను అద్దెకు తెచ్చుకుని, ఎలాంటి అర్హత లేకుండా అక్రమంగా మెడికల్ షాపులు నడుపుతున్నారని, వారంతా ఒక నకిలీ మాఫియాగా ఏర్పడ్డారని మండిపడ్డారు. రోగుల ప్రాణాలకు ముప్పు.. యాంటీబయాటిక్స్ దుర్వినియోగంఅనర్హులు మెడికల్ షాపులు నడపడం వల్లే సమాజంలో యాంటీబయాటిక్స్ మరియు ఇతర డ్రగ్స్ విచ్చలవిడిగా దుర్వినియోగం అవుతున్నాయని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వడం, తప్పుడు మందులు సిఫార్సు చేయడం వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని, ఇదంతా అనాధికారిక మెడికల్ షాపుల వల్లే జరుగుతోందని వివరించారు.

### మీ మెడికల్ షాపులో ఫార్మసిస్ట్ ఉన్నారా? ప్రజలు ప్రశ్నించాలి


ఈ బంద్ వెనుక ఉన్న అసలు రంగును ప్రజలు గుర్తించాలని ఫార్మసిస్ట్ సంఘం పిలుపునిచ్చింది. ప్రజలు తమ ప్రాణాల రక్షణ కోసం, తమ ప్రాంతంలోని మెడికల్ షాపుల దగ్గరకు వెళ్లి మీ షాపులో క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్ ఉన్నాడా? ఉంటే చూపించండి” అని ధైర్యంగా ప్రశ్నించాలని కోరారు. బంద్‌కు పిలుపునిచ్చిన వారి దగ్గర కేవలం అద్దె సర్టిఫికెట్లు మాత్రమే ఉంటాయని, స్వయంగా మందులు ఇచ్చే ఫార్మసిస్ట్‌లు ఉండరని లీకులు ఇచ్చారు.

### ఏ ఒక్క నిజమైన షాపు బంద్ కాదు

అర్హత కలిగిన ఫార్మసిస్ట్‌లు ఉండి, నిజాయితీగా నడుస్తున్న ఏ ఒక్క మెడికల్ షాపు కూడా మే 20న బంద్ కాదని వైనాల సంపత్ స్పష్టం చేశారు. అత్యవసర మెడికల్ షాపుల బంద్ అంటూ ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టే ప్రయత్నాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కాబట్టి మే 20న మందుల కొరత ఉంటుందని ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, అత్యవసర మందుల సేవలన్నీ యథావిధిగా అందుబాటులో ఉంటాయని వారు భరోసా ఇచ్చారుఈ బందు పై కలెక్టర్ గారు స్పందించి ప్రజలకి ఎటువంటి ఇబ్బంది జరగకుండా డ్రగ్ ఇన్స్పెక్టర్ గారిని విచారించాలి అని ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం కోరుతుంది తెలియజేశారు

# సరస్వతి అంత్య పుష్కరాలకు విద్యుత్ ఏర్పాట్లు పూర్తి

**లక్షలాది భక్తులకు నిరంతరాయ విద్యుత్ సరపరాయే లక్ష్యం -టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే19:**
జిల్లాలోని మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా అన్ని విద్యుత్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 330 ఎనిమిది మీటర్ల స్తంభాలు,152 తొమ్మిది మీటర్ల స్తంభాలు,8 పదకొండు మీటర్ల స్తంభాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సుమారు5 కి.మీ. 11 కేవీలైన్,12 కి.మీ.ఎల్‌టీ లైన్ వేయడం పూర్తయినట్లు వెల్లడించారు. మొత్తం18 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా నిర్వహణ కోసం16 కీలక ప్రాంతాలలో 12 రోజుల పాటు రౌండ్ ది క్లాక్ పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. విధుల్లో4గురు డివిజనల్ ఇంజినీర్లు, 6గురుఅసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు,13 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు,12 మంది సబ్ ఇంజినీర్లు,13మంది లైన్ ఇన్స్పెక్టర్లు,9 మందిలైన్మెన్లు,45 మంది అసిస్టెంట్ లైన్మెన్లు తదితర సిబ్బంది కలిపి మొత్తం150 మంది విధులునిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు విఫలమైనసందర్భంలోవెంటనే మార్పిడి చేయడానికి అదనపు స్పేర్ ట్రాన్స్‌ఫార్మర్లను కూడా సిద్ధంగాఉంచినట్లుతెలిపారు. దేవాలయం, టెంట్ సిటీ, వీఐపీ ఘాట్,మెయిన్ ఘాట్,హరిత హోటల్ తదితరకీలక ప్రాంతాలకుడబుల్ ఫీడింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఒక ఫీడర్‌లో అంతరాయం ఏర్పడినప్పటికీ మరో ఫీడర్ ద్వారా వెంటనే విద్యుత్ సరఫరా అందించే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అలాగే బ్రేక్‌డౌన్ పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం కాళేశ్వరం,మహాదేవపూర్,132 కేవీ కాటారం సబ్‌స్టేషన్ వద్ద ప్రత్యేక బ్రేక్‌డౌన్ బృందాలను సిద్ధంగాఉంచినట్లుతెలిపారు. “పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు విద్యుత్ విషయంలో ఎలాంటిఇబ్బందులు కలగకుండాలినిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడం మా ప్రధాన లక్ష్యం” అని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. లిభక్తులకు విద్యుత్ భద్రతా సూచనలు:పుష్కర ఘాట్లు, రహదారులు, పూజా మండపాల సమీపంలో ఎర్ర–తెలుపు రంగుల హెచ్చరిక టేపులు మరియు సైన్‌బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ తీగలకు దగ్గరగా వెళ్లకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్ 1912 ను సంప్రదించాలని సీఎండీ విజ్ఞప్తి చేశారు.

# గీతం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి 'ఫ్యూచర్ ఎక్స్5'



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 19 :**
పరిశ్రమకు సంబంధించిన జ్ఞానాన్ని, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యాలను విద్యార్థులకు అందించడానికి 'ఫ్యూచర్ ఎక్స్5' పేరిట ఒక చైతన్యవంతమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల శ్రేణికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శ్రీకారం చుట్టింది. గీతంలోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి మార్గదర్శకత్వ డైరెక్టరేట్ (టీఎంసీజీ)లోని శిక్షణ, సామర్థ్య వికాస (టీసీడీ) విభాగం దీనిని ఏర్పాటు చేస్తున్నటు డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. కృత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీ, ప్రాజెక్టు మేనేజ్ మెంట్, క్వాంటం కంప్యూటింగ్, కార్పొరేట్ రెడీనెస్, ఎథికల్ హ్యాకింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల నుంచి అనుభవజ్ఞులైన నిపుణులను తీసుకురావడం ద్వారా విద్య, పరిశ్రమ అంచనాల మధ్య అంతరాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమ లక్ష్యంగా డాక్టర్ రోజీనా వివరించారు. మే 23 నుంచి జూన్ 6 వరకు నిర్వహించనున్న ఈ సెషన్లు, ప్రతివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై ఆచరణాత్మక అవగాహన పొందడం, ప్రముఖ సంస్థల నిపుణులతో సంభాషించడం, ప్రస్తుత మార్కెట్ పోకడలను అర్థం చేసుకోవడం, వారి వృత్తిపరమైన, కెరీర్ సంసిద్ధతను మెరుగుపరచుకోవడం వంటివి చేస్తారని డాక్టర్ రోజీనా తెలిపారు. మే 23న వినియోగదారు సంబంధాల నిర్వహణ (సీఆర్ఎం), ప్రాజెక్టు నిర్వహణలను విల్ కామ్ డెలివరీ మేనేజర్ శశిధర్ కొండూరి పరిచయం చేస్తారన్నారు. మే 30న క్వాంటం కంప్యూటింగ్, భద్రతను ఈవై డైరెక్టర్ మూర్తి పరవశివం వివరిస్తారని తెలిపారు. మే 31న కార్పొరేట్ సంస్కృతిని అర్థం చేసుకోవడం, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ఉత్పాదకత, స్వీయ బ్రాండింగ్ లపై ఎంఎక్స్4 భాగస్వామి, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గురుసిద్ధయ్య శిక్షణ ఇస్తారన్నారు. జూన్ 6న నైతిక హ్యాకింగ్ ను లిబరల్ సెక్యూరిటీ వ్యవస్థాపకులు సుజయ్ గంకిడి పరిచయం చేస్తారని డైరెక్టర్ వివరించారు. పరిశ్రమ భవిష్యత్తు పోకడలను అన్వేషించడానికి, వృత్తిపరమైన సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి, అభివృద్ధి చెందుతున్న కెరీర్ రంగాలకు తమను తాము సిద్ధం చేసుకోవడానికి ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఆయా సెషన్లలో చురుకుగా పాల్గొనాలని డాక్టర్ రోజీనా మాథ్యూ సూచించారు.

# జిల్లాలో 2026 -27 ఆర్థిక సంవత్సరానికి వార్షిక క్రెడిట్ ప్రణాళిక 3210.51 కోట్లు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే19:**
జిల్లాలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక క్రెడిట్ ప్రణాళిక 3210.51 కోట్లుగా నిర్దేశించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డిసిసి, డీఎల్ఆర్సీ,2026-27వార్షిక రుణ ప్రణాళిక కార్యక్రమాలపై బ్యాంక్ కంట్రోలర్లు,డిఆర్డీఓ, ఎస్సి,ఎస్టీ, బిసి,మెప్మా తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం,అనుబంధ రంగాల అభివృద్ధికి బ్యాంకుల ద్వారా విస్తృత స్థాయిలో రుణాలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.ఫార్మ్ క్రెడిట్ కింద పంట ఉత్పత్తి,నిర్వహణ, మార్కెటింగ్ కోసం రూ.1273.51 కోట్లు,వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకుటర్మ్ లోన్ల రూపంలో రూ.762.61 కోట్లు కేటాయించగా,మొత్తంవ్యవసాయరుణసామర్థ్యంరూ. 341.31 కోట్లుగా నిర్ణయించబడినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు రూ. 112.89 కోట్లు,విద్యకు రూ. 19.77 కోట్లు,గృహ నిర్మాణానికి రూ. 82.00కోట్లు, పునరుత్పాదక శక్తి రంగానికి రూ.1.44 కోట్లు, ఇతరరంగాలకు రూ.19.80 కోట్లు,సామాజిక మౌలిక వసతులకురూ.22.28 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.మొత్తం ప్రాధాన్య రంగాలకు రూ. 2599.49 కోట్లు,ప్రాధాన్యేతర రంగాలకు రూ. 611.02 కోట్లు కేటాయించబడగా,మొత్తం వార్షిక క్రెడిట్ ప్రణాళిక పరిమాణం రూ. 3210.51కోట్లుగానిర్ణయించబడినట్లు కలెక్టర్ వివరించారు.జిల్లా అభివృద్ధికిబ్యాంకులు, అధికారులుసమన్వయంతో పని చేసి ఈ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. లిశాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు" మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా, రైతు భీమా, ఉపాధి హామీ పథకం తదితర నిధులు నిలుపుదల చేస్తున్నారని ప్రభుత్వం ఇచ్చే చేయొద్దని సూచించారు. స్వయం ఉపాధికి అందించే యూనిట్లులో పాడి పరిశ్రమకు సంబంధించి స్థానికంగా కినుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుండి తీస్తున్న యూనిట్లు ఇక్కడి వాతావరణాన్ని తట్టుకోలేక తక్కువ పాలు ఇస్తున్నాయని, కొన్ని చనిపోతున్నాయని మార్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పంట రుణాలు బాకి ఉన్న రైతుల జాభితా ఇస్తే అవగహన కల్పించి రికవరీ అయ్యేలాచర్యలు తీసుకుంటామనిసూచించారు.విద్యా,వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని బ్యాంకర్లు, విద్యా, వైద్య రంగాలకు సహకరించాలని తెలిపారు. అజాంనగర్,చల్లగరిగే, కొడవటంచ, గణపురంలలో బ్యాంక్ బ్రాంచ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం 2026-27 వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి,ఆర్బిఐఎల్డిఓ యశ్వంత్ సాయి,నాబార్డ్ డీడిఎం టిసి రవి, మున్సిపల్ చైర్ పర్సన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, డిఆర్డిఓ బాలకృష్ణ, బీసీసంక్షేమ అధికారి ఇందిర, డిటిడబ్ల్యూఓ నాగసాగర్,మెప్మా పిడి రాజేశ్వరి, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్--బిఆర్ఎస్‌లది తెర వెనుక గుట్టుచప్పుడు కాని ఒప్పంద రాజకీయాలు

**ఇక ప్రజలను మోసం చేస్తే రాజకీయ సమాధి ఖాయం- మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ సంచలన హెచ్చరిక**

**బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఇరు పార్టీలపై తీవ్రస్థాయి విరుచుకుపడ్డ ప్రభాకర్**

**ఉప్పల్, మే 19 (మీడియా టుడే ప్రతినిధి):**
తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మభ్యపెడుతూ తెర వెనుక గుట్టుచప్పుడు కాని ఒప్పంద రాజకీయాలు కొనసాగిస్తున్నాయని బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇరు పార్టీలు ప్రజల ముందుకు పోరాటం చేస్తున్నట్లు నటిస్తూ లోపల మాత్రం పరస్పర సహకారంతో రాజకీయాలను నడిపిస్తున్నాయని తీవ్రంగా దుయ్యబట్టారు.గతంలో ఫిరాయింపుల రాజకీయాలు మొదలుకొని అనేక కీలక వ్యవహారాల్లో కాంగ్రెస్--బిఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టి అధికారాన్ని కాపాడుకునే ప్రయత్నమే ఈ రెండు పార్టీల అసలు స్వభావమని మండిపడ్డారు.బిఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు కుటుంబంపై అవినీతి ఆరోపణలు, విచారణలు ఉన్నప్పటికీ చట్టపరమైన వ్యవస్థలను ఉపయోగించి తప్పించుకునే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు.




కేటీఆర్, కవిత, హరీశ్ రావు తదితరులపై ఉన్న వివిధ కేసులు, ఆరోపణలు ప్రజలకు తెలిసిన వాస్తవాలేనని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కామ్ వంటి అంశాల్లో రాజ్యాంగ సంస్థలు తప్పులు ఎత్తిచూపినా పాలకులు పట్టించుకోకపోవడం అత్యంత దారుణమని అన్నారు.రాష్ట్ర ఆస్తులను దోచేసి వ్యక్తిగత సంపదను పెంచుకున్నారని తీవ్ర ఆరోపణలు చేసిన ఆయన, తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత ఈ పాలక పార్టీలదేనని వ్యాఖ్యానించారు.ఇకపై కాంగ్రెస్--బిఆర్ఎస్ ఇలాంటి మోసపూరిత రాజకీయాలు కొనసాగిస్తే కఠిన పరిణామాలు తప్పవని, ప్రజలే వారికి రాజకీయ సమాధి కట్టే రోజు దగ్గరలోనే ఉందని ప్రభాకర్ తీవ్ర హెచ్చరిక చేశారు.

# జూన్ 2 నుంచి అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు మంజూరు

**కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ వివేక్ వెంకటస్వామి - రూ.83 కోట్లతో పటాన్ చెరు నియోజకవర్గం అభివృద్ధి**

**మంత్రి వివేక్ వెంకటస్వామిని ఘనంగా సన్మానించిన పటాన్ చెరు నియోజకవర్గం ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 19 :**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జూన్ 2 నుంచి అర్హులైన వారికి ఇందిరమ్మఇండ్లు పింఛన్లు మంజూరు చేస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంగళవారం పటాన్చెరు నియోజకవర్గంలో 83 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి వెంట ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ జైన్, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ లు ఉన్నారు. అనంతరం మంత్రి వివేకానంద స్వామి మాట్లాడుతూ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఎవరైనా ఉంటే జూన్ రెండు నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కార్యక్రమం జరుగుతుందని అర్హులు దరఖాసి చేసుకోవాలని సూచించారు. అలాగే పింఛన్లు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు మంజూరు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డు రానివారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందన్నారు. సంక్షేమ పథకం ప్రతి ఇంటికి చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

### రూ 83 కోట్లతో పటాన్ చెరు నియోజకవర్గం అభివృద్ధి

తెల్లాపూర్ డివిజన్ ఉస్మానగర్ పరిధిలోని కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో రూ. 60 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. బానూరు గ్రామంలో రూ.8.30 కోట్లతో సి ఆర్ ఆర్ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఇంద్రేశం మున్సిపాలిటీలో 15 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో 15 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. జిన్నారం మున్సిపాలిటీలో రూ 15 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం. గుమ్మడిదల మున్సిపాలిటీలో రూ 15 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. గడ్డపోతారు మున్సిపాలిటీలో 15 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించారు.

### మంత్రి వివేక్ వెంకటస్వామి సన్మానించిన కోట శ్రీనివాస్ గౌడ్

పటాన్సర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి వివేక వెంకట్ స్వామిని పటాన్సర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా మంత్రులు దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామిల సహకారంతో పటాన్ చెరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న కాలంలో నియోజకవర్గానికి మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు. నిధులు కేటాయించిన మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారం...

**పీఓ రాహుల్ - ఐటిడీఏ ఆవరణలో మొక్కలు నాటిన పిఓ.**




**భద్రాచలం,మే19( మీడియా టుడే):**
"పచ్చని చెట్లు -- ప్రగతికి మెట్లు" అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని, పర్యావరణ పరిరక్షణకు విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.మంగళవారం ఐటిడీఏ ఆవరణలో జన్ జాతీయ గరిమ ఉత్సవ్--2026, జన్ భాగీదారి సబ్సే దూర్ సబ్సే పహలే కార్యక్రమంలో భాగంగా యూనిట్ అధికారులతో కలిసి వివిధ రకాల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ పరిధిలోని 130 గిరిజన గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడీలు, పాఠశాలలు, గ్రామపంచాయతీ భవనాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత అధికారులు చేపడతారని తెలిపారు.జన్ జాతీయ గరిమ ఉత్సవాల సందర్భంగా ఈనెల 19 నుంచి 25 వరకు అధికారులు గ్రామాలకు వెళ్లి గిరిజనుల సమస్యలు, మౌలిక వసతుల అవసరాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తారని పేర్కొన్నారు.పర్యావరణాన్ని కాపాడేందుకు చెట్ల పెంపకం అత్యంత అవసరమని, చెట్లు పెరగడం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈఈ మధుకర్, పీవీటీజీ అధికారి గన్యా, ఎస్డీసీ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

**అర్హత లేని 'నకిలీ మెడికల్ మాఫియా' బంద్‌ను బహిష్కరిస్తున్నాం**

**ములుగు జిల్లా ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం**

**సర్టిఫికెట్లు అద్దెకు తెచ్చుకుని షాపులు నడిపేవారే ఈ బంద్ చేస్తున్నారు.**

**అర్హత కలిగిన నిజమైన ఫార్మసిస్ట్‌లు ఉన్న మెడికల్ షాపులేవీ మూతపడవు.**

**ఆన్‌లైన్ మందుల అమ్మకాల నెపంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గం**

**ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**వైనాల సంపత్ తీవ్ర ఆగ్రహం.**



**ములుగు ప్రతినిధి మే19(పి సి డబ్ల్యూ న్యూస్)**
ఆన్‌లైన్ మందుల అమ్మకాలకు వ్యతిరేకంగా మే 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ పిలుపునిచ్చినట్లు చెబుతున్న మెడికల్ షాపుల బంద్‌పై ములుగు జిల్లా ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం తీవ్రంగా స్పందించింది. ఈ బంద్ పూర్తిగా అర్హత లేని, నకిలీ మెడికల్ షాపుల నిర్వాహకులు చేస్తున్న డ్రామా అని సంఘం నేతలు కొట్టిపారేశారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటూ, అక్రమంగా వ్యాపారాలు చేస్తున్న వారికి గట్టి కౌంటర్ ఇచ్చారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వైనాల సంపత్, కార్యదర్శి ఉదయ్ కిరణ్, మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ఫార్మసిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తిని సత్యనారాయణ గారు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

**ప్రజలను మోసం చేస్తున్న నకిలీ మాఫియా**

ఆన్‌లైన్ మందుల అమ్మకాల వల్ల, డిస్కౌంట్ల వల్ల వ్యాపారాలు దెబ్బతింటున్నాయని కొందరు బంద్‌కు పిలుపునివ్వడం హాస్యాస్పదమని వారు పేర్కొన్నారు. అసలు సమస్య ఆన్‌లైన్ అమ్మకాలు కాదని, మెడికల్ షాపుల్లో అర్హత కలిగిన ఫార్మసిస్ట్‌లు లేకపోవడమే అతిపెద్ద సమస్య అని స్పష్టం చేశారు. చాలామంది ఫార్మసిస్ట్ సర్టిఫికెట్లను అద్దెకు తెచ్చుకుని, ఎలాంటి అర్హత లేకుండా అక్రమంగా మెడికల్ షాపులు నడుపుతున్నారని, వారంతా ఒక నకిలీ మాఫియాగా ఏర్పడ్డారని మండిపడ్డారు.

**రోగుల ప్రాణాలకు ముప్పు.. యాంటీబయాటిక్స్ దుర్వినియోగం!**

అనర్హులు మెడికల్ షాపులు నడపడం వల్లే సమాజంలో యాంటీబయాటిక్స్ మరియు ఇతర డ్రగ్స్ విచ్చలవిడిగా దుర్వినియోగం అవుతున్నాయని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వడం, తప్పుడు మందులు సిఫార్సు చేయడం వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని, ఇదంతా అనాధికారిక మెడికల్ షాపుల వల్లే జరుగుతోందని వివరించారు.

**మీ మెడికల్ షాపులో ఫార్మసిస్ట్ ఉన్నారా? ప్రజలు ప్రశ్నించాలి!**

ఈ బంద్ వెనుక ఉన్న అసలు రంగును ప్రజలు గుర్తించాలని ఫార్మసిస్ట్ సంఘం పిలుపునిచ్చింది. ప్రజలు తమ ప్రాణాల రక్షణ కోసం, తమ ప్రాంతంలోని మెడికల్ షాపుల దగ్గరకు వెళ్లి మీ షాపులో క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్ ఉన్నాడా? ఉంటే చూపించండి అని ధైర్యంగా ప్రశ్నించాలని కోరారు. బంద్‌కు పిలుపునిచ్చిన వారి దగ్గర కేవలం అద్దె సర్టిఫికెట్లు మాత్రమే ఉంటాయని, స్వయంగా మందులు ఇచ్చే ఫార్మసిస్ట్‌లు ఉండరని తెలియజేస్తున్నాము .

**ఏ ఒక్క నిజమైన షాపు బంద్ కాదు**

అర్హత కలిగిన ఫార్మసిస్ట్‌లు ఉండి, నిజాయితీగా నడుస్తున్న ఏ ఒక్క మెడికల్ షాపు కూడా మే 20న బంద్ కాదని వైనాల సంపత్ స్పష్టం చేశారు. అత్యవసర మెడికల్ షాపుల బంద్ అంటూ ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టే ప్రయత్నాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కాబట్టి మే 20న మందుల కొరత ఉంటుందని ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, అత్యవసర మందుల సేవలన్నీ యథావిధిగా అందుబాటులో ఉంటాయని వారు భరోసా ఇచ్చారు.

# నియోజకవర్గ మండలాలలో కాంగ్రెస్ అధ్యక్షులను నియమించిన టిపిపిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 19**
మెదక్ నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించారు. మెదక్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు.ఎం. నాగరాజు.హవేలీ ఘన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు. జి. కిరణ్ గౌడ్.పాపన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు.నరంధర్ గౌడ్.శంకరంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోహన్ నాయక్.రామాయంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు. బండారి మహేందర్ రెడ్డి .రామాయంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాల చింతల స్వప్న.నిజాంపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యెల్దుర్తి వెంకటేష్ నియమించారు. ఈ నియమకంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని, ఈ నియామకాలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపనున్నాయని నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# నూతన తహసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పాలవరం సర్పంచ్ మట్టపల్లి నరేష్



**అనంతగిరి ఏప్రిల్ 19 మీడియా టుడే-:**
మండల నూతన తహసీల్దార్ గా భాద్యతలు చేపట్టిన పి కమలాకర్ ను మండల పరిధిలోని పాలవరం గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ను శాలువతో సత్కరించారు.గ్రామంలోని తాగునీరు,డ్రైనేజీ లేదా రోడ్ల వంటి మౌలిక వసతుల కల్పనలో రెవెన్యూ శాఖ సహాయం అందించాలని కోరారు.అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు,ఇతర సంక్షేమ పథకాలు సజావుగా అందే విధంగా సహకరించాలన్నారు.ధరణి పోర్టల్,భూ రికార్డుల ప్రక్షాళన,పట్టాదారు పాసు పుస్తకాలకు సంబంధించిన అంశాలపై గ్రామంలో వివాదాలు చోటుచేసుకోకుండా భూ సమస్యల పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాసాని వెంకయ్య, పరుశురాములు,మట్టపల్లి ఉపేందర్ పాల్గొన్నారు.

# వేగంగా ధాన్యం కొనుగోలు

**26,191 మంది రైతులకు 260.03 కోట్ల రూపాయలు**

**రైతుల అకౌంట్లో జమ - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 19**
మెదక్ జిల్లాలో గతం కంటే అత్యంత వేగంగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని , ఎలాంటి అక్రమాలు లేకుండా పారదర్శకంగా రైతుల నుంచి ఈరోజు వరకు 1,85,688.480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 37,072 రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసి 26,191 మంది రైతులకు 260.03 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత స్పీడ్ అప్ చేసి, అకాల వర్షాల నుండి కాపాడడానికి టర్పాలీను కవర్లను అందుబాటులో ఉంచాలని, మిల్లర్లు అన్లోడింగ్ ప్రక్రియను సైతం త్వరిత గతిన చేపట్టాలన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మంగళవాం ఒక ప్రకటనలో తెలిపారు.

## భూసార ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పచ్చిరొట్ట

# విత్తనాలు, జిప్సం వాడకంపై రైతులకు దిశానిర్దేశం



**మెదక్ జిల్లా( మీడియాటుడే) మే 19**

రాష్ట్రవ్యాప్తంగా రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు పంట దిగుబడుల్లో కీలకపాత్ర పోషించే భూసార ఆరోగ్య పరిరక్షణ, రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు, 90 శాతం సబ్సిడీపై జిప్సం ఎరువులను అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో నిర్వహించిన "రైతు నేస్తం" 92వ ఎపిసోడ్ కార్యక్రమంలో రాష్ట్రంలోని సుమారు 1,600 వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యంతో రైతులు, వ్యవసాయ అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి, ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ భాష, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం ఎరువులు పంపిణీ చేయబడింది. అనంతరం పచ్చిరొట్ట పంటల సాగు, జిప్సం వాడకం ద్వారా భూసార ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి రైతులకు సాంకేతిక వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయినప్పటికీ వ్యవసాయంపై ఆసక్తితో ఆయిల్‌పామ్ సాగు చేస్తూ మంచి లాభాలు పొందుతున్న రైతు మహేష్ రఘునాథపల్లి ఖమ్మం జిల్లా, తన అనుభవాలను వివరించారు. జిప్సం వాడకం ద్వారా క్షార ప్రభావిత భూముల్లో సాధించిన ఫలితాలను, ఉద్యాన పంటల్లో వచ్చిన లాభాలను సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి వివరించారు. అలాగే పచ్చిరొట్ట పంటలైన జీలుగ, జనుము సాగు ద్వారా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించిన అనుభవాలను సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన మహేందర్, నిజామాబాద్ జిల్లా ఆలూరు గ్రామానికి చెందిన సూర్యరెడ్డి రైతులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భూసార ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పంట దిగుబడుల్లో నేల ఆరోగ్యం కీలకపాత్ర పోషిస్తుందని, రైతులు భూసార పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భూమిలో సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడంతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంలో పచ్చిరొట్ట పంటలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు చెప్పారు. గత వానాకాలం--2025లో 0.87 లక్షల క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను రూ.61.27 కోట్ల సబ్సిడీతో 1,89,395 మంది రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. దీని ద్వారా సుమారు 7.05 లక్షల ఎకరాల్లో పచ్చిరొట్ట పంటల సాగు జరిగినట్లు పేర్కొన్నారు. వానాకాలం--2026లో 1.39 లక్షల క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ లక్ష్యంగా రూ.113.27 కోట్ల సబ్సిడీతో సుమారు 11.22 లక్షల ఎకరాల్లో సాగు జరిగేలా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. అలాగే రాష్ట్రంలోని క్షార ప్రభావిత భూముల పునరుద్ధరణ కోసం "సాయిల్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ" పథకం ద్వారా 90 శాతం సబ్సిడీపై జిప్సం ఎరువులు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 11,456 మెట్రిక్ టన్నుల జిప్సం పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసినట్లు, ఇప్పటికే 10 జిల్లాల్లో 3,523 మెట్రిక్ టన్నుల జిప్సం అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. సబ్సిడీపై అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం ఎరువులపై క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమం చివరలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన రైతులు అడిగిన సాగు సంబంధిత సందేహాలకు వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సమాధానాలు ఇచ్చారు.

# ధాన్యం కొనుగోలులోఅక్రమాలకు పాల్పడి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**రైస్ మిల్లులను సీజ్ చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తాం"**

**గణపురం జానకిరామ్ రైస్ మిల్ చిట్యాల మండలంలోని కైలాపూర్ లోని లక్ష్మీనరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ"**

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే19:**

జిల్లాలోని ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రైస్ మిల్లులను సీజ్ చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌లతో కలిసి గణపురంలోని జానకిరామ్ రైస్ మిల్, చిట్యాల మండలం కైలాపూర్‌లోని లక్ష్మీనరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం దిగుమతి జరుగుతున్నప్పటికీ రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంటా పూర్తయ్యిన వెంటనే రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వాలని, ఆలస్యం ఎందుకు జరుగుతోందని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ట్రక్ షీట్‌లు ఇవ్వకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ముంచరాదని, ఇటువంటి చర్యల వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టమని, మిల్లులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పనిచేస్తే పూర్తి సహకారం ఉంటుందని, కానీ అక్రమాలను సహించబోమని తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా జరుగుతున్న దోపిడీ పద్ధతులు ఇకపై కొనసాగకుండా తక్షణమే సరిచేసుకోవాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వడం తప్పనిసరి చేయాలని, దీనిపై జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. జిల్లాలో 90 శాతం మక్కలు కొనుగోలు పూర్తి అయ్యిందని తెలిపారు. చిట్యాల మండలం తిరుమలాపూర్ లో మక్కలు రవాణా చేసేందుకు వెంటనే వాహనాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాలు వస్తే రైతులు ఇబ్బందులు పడతారని కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ క్షేత్రస్థాయి తనిఖీల్లో కాంటా పూర్తికాగానే రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినప్పటికీ అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ ఇలాంటి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రైస్ మిల్లుల్లో ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు

**విద్యార్థులు, యువత వివిధ శిక్షణ సంస్థల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి**

**ఉద్యోగాలతోపాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలి- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**యువజన క్రీడా వారోత్సవాల కింద నైపుణ్యాభివృద్ధిపై ఐడీఓసీలో అవగాహన సదస్సు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే19**

నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. ఈ సందర్భంగా వివిధ శిక్షణ సంస్థలు ఐటీఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్, ఇతర సంస్థల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు? అర్హత ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో నేటి యువత, విద్యార్థులు చాలా కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటీవల విద్యా శాఖ వారోత్సవాల కింద సమ్మర్ క్యాంపులు నిర్వహించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఎన్నో అంశాల్లో ప్రతిభ చూపారని గుర్తు చేశారు. విద్యతోపాటు ఆటలు ఆడాలని, దీంతో శారీరక, మానసిక సమతుల్యత ఉంటుందని, క్రమ శిక్షణ అలవడుతుందని వివరించారు. ఉన్నత చదువుతోపాటు టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటి పరిశ్రమలకు ఎలాంటి స్కిల్స్ అవసరమో తెలుసుకొని ఆ దిశలో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఐటీఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్ తదితర సంస్థల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాలకు ఆయా సంస్థల్లో సంప్రదించాలని సూచించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో శిక్షణ పొందిన వారికి పలు సంస్థలు ఉపాధి కల్పిస్తాయని తెలిపారు. పరిశ్రమల శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల ఆద్వర్యంలో అందిస్తున్న స్వయం ఉపాధి స్కీములు, సబ్సిడీ సద్వినియోగం చేసుకొని.. స్వయం యువత ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. జిల్లాలోని వివిధ శిక్షణ సంస్థలు ఏడాది అంతా యువతకు శిక్షణ అందించేలా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు. నర్సింగ్ పూర్తి చేసి.. విదేశాల భాష, నైపుణ్యాల్లో పట్టు ఉన్న వారికి టామ్ కామ్ ఆద్వర్యంలో వివిధ దేశాల్లో ఉపాధి కల్పన అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. జిల్లా నుంచి ఇప్పటిదాకా 45 మందికి విదేశాల్లో కొలువులు వచ్చాయని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉపాధిని పొంది తమ తల్లితండ్రుల సంరక్షణ బాధ్యతను చూసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు

# ఘనమైన చరిత్ర కల్గిన మెదక్ జిల్లాను టూరిస్ట్ హబ్ గా తీర్చిదిద్దాలి

**జిల్లా అదనపు కలెక్టర్**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 19**

చారిత్రక -- సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగామెదక్ జిల్లాకు వేల ఏళ్ల చరిత్ర, అపారమైన సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆచారాలు గొప్ప గుర్తింపు ఉందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను, వారసత్వ సంపదను కాపాడుకోవాలనీ సి ఎస్ ఐ పాఠశాలలోని ఆడిటోరియంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ...పూర్వీకులు నిర్మించిన దేవాలయాలు, కోటలు,మసీదులు, పురాతన కట్టడాలు, జానపద కళలు, భాషలు, సాహిత్యం, సంప్రదాయ పండుగలు మన చారిత్రక మరియు సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయన్నారు. వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చరిత్ర అనేది కేవలం గతాన్ని గుర్తుచేసేది మాత్రమే కాదు, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకం కూడా. మన పూర్వీకుల త్యాగాలు, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, కళా వైభవం సమాజ అభివృద్ధికి పునాది వంటివని తెలిపారు. మన సంస్కృతికి ప్రత్యేక గుర్తింపు ఉండటానికి మన పురాతన సంపద, వైవిధ్యభరితమైన సంప్రదాయాలే కారణమని వివరించారు. మునిపల్ ఛైర్పర్సన్ కనుగుల రాధిక భూపతి రాజ్ మాట్లాడుతూ..యువత తమ సంస్కృతి, చరిత్ర పట్ల అవగాహన పెంచుకొని వాటి పరిరక్షణలో ముందుండాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో చారిత్రక వారసత్వంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మాట్లాడుతూ...పురాతన దేవాలయాలు, శిల్పాలు, చారిత్రక కట్టడాలను రక్షించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. పర్యాటక అభివృద్ధితో పాటు చారిత్రక ప్రాంతాల పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. చారిత్రక సంపదను కాపాడితేనే భవిష్యత్ తరాలకు మన గొప్ప సంస్కృతి అందుతుందని తెలిపారు. మన సంస్కృతి మన ఆత్మగౌరవానికి ప్రతీక అని, భాష, సాహిత్యం, కళలు, సంప్రదాయాలు నిలిచి ఉంటేనే సమాజం బలంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో స్థానిక చరిత్ర, పురాతన సంపద, కళలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు,కవులు,రచయితలు, ఉపాధ్యాయులు,పౌరులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు డ్రగ్గిస్ట్స్ బంద్

**మందుల కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు: డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చంద్రకళ**

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 19**



అఖిల భారత ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ పిలుపు మేరకు 20-05-2026 తేదీన నిర్వహించనున్న బంద్ కారణంగా మెదక్ జిల్లాలోని మెడికల్ షాపులు ఎక్కువగా మూసివేయబడే అవకాశం ఉంది. ప్రజలకు అవసరమైన అత్యవసర మరియు ప్రాణరక్షక మందుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తరపున ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడింది. అత్యవసర మందులు అవసరమైతే ప్రజలు క్రింది నంబర్లను సంప్రదించవచ్చు: హెల్ప్‌డెస్క్ నంబర్లు: 9440155858 944002557299854 66335 డీసీఏ హెల్ప్‌లైన్ నంబర్: 1800-599-6968 డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, మెదక్ జిల్లా: 8333818140 ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లాలోని ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న అన్ని ఫార్మసీలు మందుల సరఫరాకు అందుబాటులో ఉంటాయి. ప్రజలు ఆందోళన చెందకుండా అవసరమైన సేవలను వినియోగించుకోవాలని మెదక్ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చంద్రకళ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు: డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చంద్రకళ. అఖిల భారత ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ పిలుపు మేరకు 20-05-2026 తేదీన నిర్వహించనున్న బంద్ కారణంగా మెదక్ జిల్లాలోని మెడికల్ షాపులు ఎక్కువగా మూసివేయబడే అవకాశం ఉంది. ప్రజలకు అవసరమైన అత్యవసర మరియు ప్రాణరక్షక మందుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తరపున ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడింది. అత్యవసర మందులు అవసరమైతే ప్రజలు క్రింది నంబర్లను సంప్రదించవచ్చు: హెల్ప్ డెస్క్ నంబర్లు: 9440155858 944002557299854 66335డీసీఏ హెల్ప్‌లైన్ నంబర్: 1800-599-6968డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, మెదక్ జిల్లా: 8333818140ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లాలోని ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న అన్ని ఫార్మసీలు మందుల సరఫరాకు అందుబాటులో ఉంటాయి. ప్రజలు ఆందోళన చెందకుండా అవసరమైన సేవలను వినియోగించుకోవాలని మెదక్ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చంద్రకళ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ధాన్యం తరలింపు అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలి

**ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలను సరిపడా సమకూర్చాలి**

**ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయాలి- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 19**



: దాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు.. రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం తరలింపు, అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులు, హమాలీలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై మంగళవారం ఉదయం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలను ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు సమాకూర్చాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో రైతులు, హమాలీలు అలాగే అన్ లోడింగ్ చేసే మిల్లులు, గోదాముల్లో హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, తాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని సూచించారు. ఇంకా జిల్లాలో ఉన్న గోదాములను ధాన్యం అన్ లోడింగ్ చేసేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని డీఆర్డీఓ, డీసీఓ, ఏవో మెప్మా, ఇతర అధికారులను ఆదేశించారు. ఆయా మండలాలకు చెందిన సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ సూచనలు చేయాలని సూచించారు.

# ఎక్కువ తూకం వేస్తే చర్యలు

**- లోడింగ్, ఆన్ లోడింగ్ త్వరగా కావాలి**

**సరిపడా ట్రక్ లు ఉన్నాయి - మిల్ ల దగ్గర ఆలస్యం కావద్దు**

**ప్రతీ కేందాన్ని పర్యవేక్షించండి - జిల్లా కలెక్టర్**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 19**

సివిల్ సప్లై,రవాణా, డిఆర్డీ ఓ, సహకార తదితర శాఖల అధికారులు అలాగే కేంద్ర నిర్వాహకులు సమన్వయముగా పని చేయడం తో పాటు...అధికారులు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ లు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి అయ్యేలా బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా అన్నారు. మంగళవారం రేగోడు మండలంలో ఏర్పాటు చేసిన ౹ూజూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని... కలెక్టర్ అసస్మికం గా సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్,ట్యాబ్ ఎంట్రీ ని పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూఅన్నీ కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వ నిబంధన లకు అనుగుణంగా కొనుగోలు కావాలని... 41 కేజీ కంటే ఒక్క గింజ ఎక్కువ తూకం వేసిన చర్యలు తప్పవని హెచ్చరించారుసరిపడా హమాలీ లని పెట్టుకొని కాంట ప్రక్రియ త్వరగా కావాలని...ప్రతీ కేంద్రానికి సరిపడా ట్రక్ లను ఏర్పాటు చేశామని... ఆలస్యం చేయకూడదని.... వెంట వెంటనే కాంట అయిన ధాన్యం ట్రక్ లోకి లోడింగ్ చేపించాలన్నారు. అలాగే ట్యాబ్ ఎంట్రీ కూడా ఎప్పటికప్పుడు కావాలని... పెండింగ్ లో పెట్టకూడదన్నారు. మిల్లర్లు కూడా సరిపడా గోదాం లను ఏర్పాటు చేసుకొని....ట్రక్ లు రాగానే..ఆన్ లోడింగ్ త్వరగా చేసుకోవాలని... కొనుగోలు కేంద్రాలలో ఉండే ధాన్యం త్వరగా మిల్ లకు చేరేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల గణన ప్రక్రియ పారదర్శకంగా, కచ్చితంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 19**

జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. రేగోడ్ మండలకేంద్రం లోనీ కొత్వాన్ పల్లి లో జరుగుతున్న ఇండ్ల గణన ప్రక్రియ ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్యూమారేటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ..ఇంటింటి సర్వే సక్రమంగా, పారదర్శకంగా జరిగేలా చూడటం ఎన్యుమరేటర్ల ప్రధాన బాధ్యత అని తెలిపారు. నిర్దేశిత నిబంధనల ప్రకారం.. మొబైల్ యాప్ ద్వారా స్పష్టమైన, కచ్చితమైన వివరాలను సేకరించాలాన్నారు. మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇళ్ల గణన నిర్వహిస్తారని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి, నమోదు చేయాలని ఆదేశించారు. అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఎండాకాలం నేపథ్యంలో ఓ ఆర్ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ప్రజలు కూడా ఎన్యూమరేటర్లు అడిగే ప్రశ్నలకు ఎలాంటి దాపరికం లేకుండా ఖచ్చితమైన సమాధానాలు చెప్పాలని దీనివల్ల ప్రభుత్వానికి సరైన లెక్కలు అందుతాయన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, బబుల్స్ పంపిణీ

**సర్పంచ్ సుజాతమ్మ ప్రతాపరెడ్డి**

**ఉపాధి హామీ పనులు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు పూర్తి చేయాలి.**





**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 19**

చిన్నంబావి మండలం వెల్లటూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మంగళవారం గ్రామ సర్పంచ్ సుజాతమ్మ ప్రతాప్‌రెడ్డి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, చల్లటి నీటి కొరకు బబుల్ పంపిణీ చేశారు. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో నర్సరీలో ఈత బిక్కలను బ్యాగుల్లో నాటిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో గ్రామ పరిసరాల్లో ఈత వనాన్ని అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఉపాధి హామీ పనులను ఉదయం 6 గంటల నుంచి 10 గంటల లోపే పూర్తి చేసుకోవాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్, సీనియర్ మేటి శేఖర్‌తో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పుల్లమ్మ మృతికి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సంతాపం



**చిన్నంబావి: మీడియా టుడే న్యూస్ మే 19**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు కేసిరెడ్డి చిన్నారెడ్డి మాతృమూర్తి కేశిరెడ్డి పుల్లమ్మ మృతిచెందిన విషయం తెలుసుకున్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మంగళవారం గ్రామానికి చేరుకుని ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం చిన్నారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, పుల్లమ్మ మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చిన్నారెడ్డిని ఓదార్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పుల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండలం మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ గోవిందు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రంజీత్ కుమార్, నరేందర్ రెడ్డి, జయగౌడ్, ఈదన్న యాదవ్, వడ్డేమాన్ రామకృష్ణ, తగరం కురుమయ్య, బాబు యాదవ్, నవభూమి పత్రిక రిపోర్టర్ డేగ శేఖర్ యాదవ్, హిట్లర్ నరసింహ, గూడెం కృష్ణ, సీ బాబు, తగరం ఉగ్ర నరసింహతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు రామోజీ ఫిలిం సిటీ విహారయాత్ర.



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 19**

మెదక్ జిల్లాలో మార్చి 2026 పదవ తరగతి ఫలితాలలో 560 మరియు ఆపై మార్కులు వచ్చిన 70 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ రామోజీ ఫిలిం సిటీ సందర్శనకు 19-05-2026 రోజు మంగళ వారం రోజు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి బయలుదేరారు. ఈ విద్యార్థులందరూ ఉదయం ఏడు గంటలకు మెదక్ కలెక్టరేట్ నుండి బయలుదేరి రామోజీ ఫిల్మ్ సిటీ సందర్శనకు బయలుదేరి వెళ్లారు, ఈ వివార యాత్ర కార్యక్రమంలోజిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సాధు సుదర్శన్ మూర్తి, ఇూూ రమేష్, కేజీబీవి ూూ బాలలక్ష్మి , శ్రీకాంత్ వీరితో పాటు వెళ్లారు. విద్యాశాఖ సిబ్బంది ఎస్కార్ట్ గా వెళ్లడం జరిగింది. ఇటువంటి నిర్ణయం తీసుకుని విద్యార్థులను ప్రోత్సహించినందుకు జిల్లా కలెక్టర్ కి విద్యార్థుల తల్లిదండ్రులు , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ధన్యవాదాలు తెలిపారు.

# బొగ్గు రవాణాలో కేసిహెచ్‌పి కీలక పాత్ర

**- జీఎం దుర్గం రామచందర్- నాణ్యమైన బొగ్గు సరఫరా, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.**



**మణుగూరు,మే19( మీడియా టుడే):** మణుగూరు ఏరియాలో "మన సంస్థ మన గని మన బాధ్యత" అనే నినాదంతో నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్‌మెంట్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మల్టీ డిపార్ట్‌మెంట్ బృందం మణుగూరు ఏరియాలోని కేసిహెచ్‌పి ని సందర్శించింది. ఈ సందర్భంగా ఉద్యోగులు, అధికారులు పాల్గొన్న ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మల్టీ డిపార్ట్‌మెంట్ బృందం కన్వీనర్, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ బొగ్గు రవాణాలో కేసిహెచ్‌పి కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. బొగ్గు సరఫరా, రవాణాలో ఆటంకాలు రాకుండా యంత్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు .బ్రేక్‌డౌన్ పరిస్థితులను ముందుగానే గుర్తించి, తక్షణ మరమ్మతుల కోసం అవసరమైన అదనపు పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించేందుకు సెల్ పికింగ్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బొగ్గు లోడింగ్ ప్రక్రియలో పాల్గొనే కార్మికులు, సూపర్వైజర్లు పూర్తి స్థాయిలో రక్షణ పరికరాలు ధరించి విధులు నిర్వహించాలని తెలిపారు. దుమ్ము, ధూళి, వాయు కాలుష్య ప్రభావం తగ్గించేందుకు కేసిహెచ్‌పి ప్రాంగణంలో నిరంతరం వాటర్ స్ప్రేయింగ్ చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కేసిహెచ్‌పి పరిసర ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జీఎం పేర్కొన్నారు. కేసిహెచ్‌పి పరిసరాలను పరిశుభ్రంగా, పర్యావరణ అనుకూలంగా ఉంచుతున్న అధికారులను, ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భంగా మణుగూరు ఏరియా కేసిహెచ్‌పి వార్షిక బొగ్గు రవాణా లక్ష్యాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. అనంతరం రెండో షిఫ్ట్‌లో పీకేఓసీ-ఎ ఉద్యోగులతో సమావేశమైన జీఎం, 2026--27 సంవత్సరానికి మణుగూరు ఏరియా ఉత్పత్తి లక్ష్యం 96.26 లక్షల టన్నులు, సింగరేణి వార్షిక లక్ష్యం 65 మిలియన్ టన్నులు సమిష్టి కృషితో సాధించాలని పిలుపునిచ్చారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచిస్తూ, ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, ఓబీ వెలికితీత తదితర అంశాలపై వివరించారు.

# ఆయుధాల వినియోగంలో నైపుణ్యానికి ఫైరింగ్ శిక్షణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే19(మీడియా టుడే):**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని హేమచంద్రపురం పోలీస్ ఫైరింగ్ రేంజ్‌లో వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఆర్మ్డ్ రిజర్వ్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమం వారం రోజుల పాటు కొనసాగనుంది. పోలీస్ శాఖలో వినియోగించే వివిధ రకాల ఆయుధాలతో అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించనున్నారు. జిల్లాలోని మొత్తం 1469 మంది పోలీసు అధికారులు, సిబ్బంది విడతల వారీగా ఈ శిక్షణలో పాల్గొననున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు సేవలందించే పోలీసు సిబ్బంది ఆయుధాల వినియోగంలో నైపుణ్యం పెంపొందించుకోవడం, అత్యవసర పరిస్థితుల్లో సమర్థంగా స్పందించేందుకు ప్రతి ఏడాది ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఫైరింగ్ శిక్షణ ద్వారా ఆయుధాల వినియో గంలో ఖచ్చితత్వం, అప్రమత్తత, సమయస్ఫూర్తి పెంపొందిం చడంతో పాటు విధుల నిర్వహణలో మరింత సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వ్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**ఎమ్ఎస్ ఎస్ ఓ ద్వారా టాయిలెట్స్ కిచెన్ షెడ్ల కు భూమి పూజ.**

**నిజాంపేట మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తాబి ఎమ్మెల్యే రోహిత్ రావు**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 19**

మండల పరిధిలోని రాంపూర్, నస్కల్, నందగోకుల్, నిజాంపేట్, గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఆయనకు మండల కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపించేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాంపేట మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. నస్కల్ , నంద గోకుల్ , గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా బోరు మోటర్ రాను ఫిట్ చేయడం జరిగింది అన్నారు. ఎండాకాలంలో నీటి ఎద్దడి రాకుండా మా సంస్థ ద్వారా బోర్లు వేయించి మోటార్లను ఫిట్ చేయడం జరుగుతుందన్నారు. పాఠశాలలో టాయిలెట్స్ లేక కిచెన్ షెడ్లు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపాధ్యాయులు తెలపడంతో వెంటనే ఎం ఎస్ ఎస్ ద్వారా రాంపూర్ పాఠశాలకు సొంత నిధులతో 35 లక్షల రూపాయలతో టాయిలెట్స్ కు కిచెన్ షెడ్డు కు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 40 లక్షల రూపాయలతో టాయిలెట్స్ కిచెన్ షెడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. మండలంలో ఎక్కడైనా పాఠశాలల్లో ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కట్టించడానికి సిద్ధంగా ఉన్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు భాను ప్రకాశ్ రెడ్డి, రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అమర సేనా రెడ్డి, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ రాజు సెట్, దేమే యాదగిరి, రమేష్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామచంద్రనాయక్, మాజీ ఎంపీపీ సిద్ధిరాములు, మాజీ పట్టణ అధ్యక్షులు నజీరుద్దీన్, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జల సంచయ్ జన భాగీదారీ కళాజాత బృంద అవగాహన కార్యక్రమం

**మిర్యాలగూడ, మే 19 (మీడియా టుడే)**

మిర్యాలగూడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో జల సంచయ్-జన భాగీదారీ కళాజాత బృంద అవగాహన కార్యక్రమం సుందర్ నగర్, ఆర్‌డబి గెస్ట్ హౌస్, బంగారుగడ్డ, ప్రకాష్ నగర్ ప్రాంతాలలో మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణ, జల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం యొక్క ఆవశ్యకతను తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కళాజాత బృందం సాంస్కృతిక ప్రదర్శనలు, నినాదాలు, చైతన్యవంతమైన కార్యక్రమాల ద్వారా ప్రజలకు జల సంరక్షణ సందేశాన్ని చేరవేసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, కమిషనర్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు, ఏపీడి, సిఓలు, ఆర్పీలు, ఏఎల్ఎఫ్, ఎస్ఎల్ఎఫ్ స్వయం సహాయక






బృందాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుండి, ముఖ్యంగా మహిళా సంఘాల నుండి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నీటిని పొదుపు చేద్దాం భవిష్యత్తును కాపాడుకుందాం అనే నినాదంతో ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు, వర్షపు నీటి నిల్వ పద్ధతులపై అవగాహన కల్పించారు. జల సంచయ్ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు.

# సురక్షిత బాల్యం- సురక్షిత భవిష్యత్ పై కొండపల్లి గ్రామస్థులకు చట్టంపై అవగాహన



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 19)**

జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవాధి. కార సంస్థ ఆధ్వర్యంలో జాగృతి పథకం 2025 కింద సురక్షిత బాల్యం -- సురక్షిత భవిష్యత్ అనే అంశంపై పోక్సో చట్టం (ూూజూూ-ూష్) పై న్యాయ అవగాహన కార్యక్రమం గద్వాల మండలంలోని కొండపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించరు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం చిన్నారుల రక్షణ వారి హక్కులు పోక్సో చట్టంలోని నిబంధనలు పిల్లలపై జరిగే లైంగిక వేధింపుల నివారణపై గ్రామ ప్రజలు విద్యార్థులు తల్లిదండ్రుల్లో చట్టపరమైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై పోక్సో చట్టంలోని ముఖ్యాంశాలను వివరించారు. చిన్నారుల భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టపరమైన రక్షణలు పిల్లలపై జరిగే వేధింపులను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరాన్ని వివరించారు విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా అధికారులతో పంచుకోవాలని సూచించారు ఈ కార్య క్రమంలో లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ బి. శ్రీనివాసులు డి. లక్ష్మణ స్వామి ప్యానెల్ అడ్వకేట్ వేంకటేశ్వర రెడ్డి గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి పంచాయతీ కార్యదర్శి దర్శల్లి, ఏ.ఈ.ఓ అనూష గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు చట్ట అవగాహనపై ఆసక్తి కనబరిచి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా వైద్య సేవల ఏర్పాట్ల పర్యవేక్షణ

**రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే19**

జిల్లాలోనిమహాదేవపూర్ మండలంలోగల కాళేశ్వరంలోఈ నెల 21నుండి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి మాత అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు అందించనున్న వైద్య సేవల ఏర్పాట్లను పర్యవేక్షించడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ మంగళవారంకాళేశ్వరం ప్రాంతాన్ని సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన10 వైద్య శిబిరాలు,20 పడకల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన రెండు ఆసుపత్రులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్



మధుసూదన్,ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, హనుమకొండ జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ప్రోగ్రాం అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ, సరస్వతి అంత్య పుష్కరాలకు భారీగా వచ్చే భక్తులకు వైద్య ఆరోగ్యశాఖ తరఫున ఎలాంటి లోటు పాట్లు లేకుండా సమగ్ర వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య శిబిరాలలో అవసరమైన మందులు, సిబ్బంది, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన తెలిపారు.

# సిరిసిల్ల జిల్లాలో డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు

**ఎల్లారెడ్డిపేట మండలంలో కిరాణా, పాన్ షాప్స్**

**బస్టాండ్ ప్రాంతాలలో నార్కోటిక్ జాగిలంతో తనిఖీలు**

**మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు తప్పవు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 19**

ఎల్లారెడ్డిపేట మండలంలోని కిరాణా, పాన్ షాప్స్ ,బస్టాండ్ పరిసర ప్రాంతా లలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం రోజు పోలీసు అధికారులు నార్కోటిక్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.

# ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

**- ఫ్లైఓవర్ పనుల వేగవంతంపై కమిషనర్ ఆదేశాలు**

**వాహనదారులకు స్పష్టమైన డైవర్షన్ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సూచన**



**ఉప్పల్, మే 19 (మీడియా టుడే ప్రతినిధి):**

:ఉప్పల్ ఎక్స్‌రోడ్ వద్ద జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం ఫ్లైఓవర్ నిర్మాణ పనులను అధికారులు కలిసి పరిశీలించిన ఆయన, పనుల పురోగతిని సమీక్షించారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు వాహనదారులకు స్పష్టమైన మార్గదర్శకత్వం అందేలా డైవర్షన్ సైన్‌బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నిర్వహణలో సంబంధిత విభాగాల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని ఆయన ఆదేశించారు.ఫ్లైఓవర్ పిల్లర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. నగరంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, ట్రాఫిక్ సమస్యలను తగ్గించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఉప్పల్ జోనల్ కమిషనర్, మెయింటెనెన్స్ చీఫ్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఉప్పల్ మరియు ఎల్బీ నగర్ ట్రాఫిక్ డీసీపీలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిసి ఎస్సి ఎస్టీ మైనారిటీ కాంట్రాక్టర్స్ జెఏసి ఖమ్మం జిల్లా కన్వీనర్ గా నారపోగు ఉదయ్



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి** ప్రభుత్వ గురుకుల, వసతి గృహాల్లో కాంట్రాక్ట్ వ్యవస్థలో జి ఓ నెంబర్ 17 రద్దు చేసి బిసి ఎస్సి ఎస్టీ మైనారిటీ కాంట్రాక్టర్స్ హక్కుల పరిరక్షణనే ప్రధాన లక్ష్యాలు గా తెలంగాణ బిసి, యస్సి యస్టి మైనారిటీ కాంట్రాక్టర్స్ హక్కుల పరిరక్షణ కొరకై రాష్ట్ర స్థాయిలో ఈ సంఘం ఏర్పాటు చెయ్యడం జరిగినది.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కాంట్రాక్టర్లు జేఏసీ చైర్మన్ మంద శ్యామ్ సుందర్ అ సంఘం ఖమ్మం జిల్లా కన్వినర్ గా వైరా మండాలనికి చెందిన యన్.ఉదయ్ ని నియామించడం జరిగింది.ఉదయ్ మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల వసతి గృహాల్లో కాంట్రాక్ట్ వ్యవస్థలో జరుగుతున్న అన్యాయాలపై మరి ముఖ్యంగా జీవో నెంబర్ 17 ద్వారా ఈ వర్గాలకు చెందిన ఔత్సాహిక కాంట్రాక్టర్లను అవకాశాలు తగ్గుతున్నా నేపద్యంలో వారి పక్షాన సంఘటితం చేసేందుకు ప్రభుత్వం పరిష్కరించే విధంగా ఈ సంఘం అన్ని జిల్లాలలో పనిచేయడం జరుగుతున్నది ఈ జిల్లాలో ఉన్నటువంటి అన్ని శాఖల యొక్క గురుకులాలు, వసతి గృహాలను కాంట్రాక్టు వ్యవస్థను ఈ వర్గాలకు అన్యాయం జరగకుండా చూడడమే లక్ష్యంగా ఈ సంఘం పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా గతంలో తెలంగాణ బిసి ఎస్సి, ఎస్టీ మైనార్టీ కాంటాక్ట్ లో దాదాపు 20 వేల కుటుంబాలకు పైచిలుకు చిన్న చిన్న కాంట్రాక్టులు చేస్తూ ఆధారపడే ఉన్నారు కానీ జీవో నెంబర్ 17 ను తీసుకు రావడం వలన ఈ కుటుంబాలన్నీ రోడ్డున పడాల్సిన పరిస్థితి అవుతుంది. కావున జీవో నెంబర్ 17 రద్దుచేసి ఈ 1. జీవో నెంబర్ 17 వెంటనే రద్దు చేయాలి ,2. ప్రభుత్వ కాంట్రాక్టర్లు బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ వర్గాలకు న్యాయమైన వాటా కల్పించాలి ,3. చేవెళ్ల మరియు కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి ,4. జనాభా ప్రాతిపదికన కాంట్రాక్టర్లు రిజర్వేషన్లు అమలు చేయాలి,5. తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టర్లను తెలంగాణ చెందిన కాంట్రాక్టర్లకే ఇవ్వాలి,6. సూక్ష్మ చిన్న మధ్య తరహా (మస్మామ్ ) మరియు కుటీర పరిశ్రమలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి,7. బిసి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ కాంట్రాక్టర్లకు ఈ ఎం డి మరియు సెక్యూరిటీ డిపాజిట్ (ఎస్ డి ) నుండి మినహాయింపు ఇవ్వాలి ,8. టెండర్ నిబంధనలు సులభతరం చేసి చిన్న కాంట్రాక్టర్లు కూడా పాల్గోనేలా చేయాలి, 9. ప్రి-బిడ్డింగ్ మీటింగ్ ఎంట్రీ ఫీజులను రద్దు చేయాలి,10. స్థానిక కాంట్రాక్టర్లకు ప్రాధాన్యం ఇచ్చే నిబంధనలు రూపొందించాలి.11. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో పారదర్శకత మరియు సమాన అవకాశాలు కల్పించాలి ,12. బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ కొఆపరేటివ్ సంస్థల ద్వారా కాంట్రాక్టులు ఇవ్వాలి అనే ప్రధాన లక్ష్యాలు స్థానికంగా ఈ వర్గాల కాంట్రాక్టర్లు హక్కులకై ఈ సంఘం పనిచేస్తుందని మీడియా ద్వారా తెలియజేశారు.

# కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి దేవస్థానం నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, మే 19 (మీడియా టుడే):**



దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలోని ప్రసిద్ధి చెందిన కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి దేవస్థానం నిర్మాణ పనులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులు, కాంట్రాక్టర్ తో కలిసి గుడి నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ దీరావత్ హుస్సేన్ నాయక్ ని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకోసం పనిచేస్తున్న స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నాయత్వంలో పనిచేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలతో ఏ రంగంలోనైనా రాణించవచ్చు

**ఉపాధి శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలి**

**యూత్ వీక్ సెలబ్రేషన్స్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే19)**

యువత నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని ప్రభుత్వం నిర్వహించే ఉపాధి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న యూత్ వీక్ సెలబ్రేషన్స్ మంగళవారం గద్వాల ఏటిసి లో విద్యార్థులకు కెరీర్ స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటిసి కేంద్రంలో అత్యాధునిక పరికరాలతో వివిధ కోర్సుల్లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు యువత సృజనాత్మకతో ఇన్నోవేటివ్ గా ఆలోచించేందుకు సహకరిస్తా యన్నారు. పరిశ్రమలు ఎస్సీ సంక్షేమ మత్స్య శాఖలు బ్యాంకింగ్ తదితర రంగాలు సొంతంగా వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడతాయన్నారు. పీఎం ఈజిపి, ముద్ర, విశ్వకర్మ వంటి అనేక పథకాలను వినియో గించుకొని బ్యాంకుల ద్వారా రుణాలను పొందవచ్చన్నారు. యువత కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకుంటే స్టేజ్ ఫియర్ ఉండదని, ఇంటర్వ్యూలలోను ధైర్యంగా మాట్లాడవచ్చన్నారు. హిందీ, ఆంగ్ల భాషలు నేర్చుకుంటే ఇతర రాష్ట్రాలు, విదేశాల్లోనూ ఉద్యోగాలు పొందవచ్చన్నారు. జపనీస్, జర్మన్ వంటి భాషలు నేర్చుకునేందుకు ఆన్ లైన్ లొ అవకాశాలు ఉన్నాయని తద్వారా ఓవర్సీస్ లోనూ ఉద్యోగాలు పొందవచ్చన్నారు సొంత ప్రాంతాల్లోనే ఉద్యోగాలు రావాలని ఖాళీగా ఉండకుండా యువత ఎక్కడికెళ్లినా తమ రంగాల్లో రాణించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. తమ తల్లిదండ్రులు చేసే వృత్తి కంటే యువత ఇంకా ఉత్తమంగా రాణించేందుకు క్రమశిక్షణ, నైపుణ్య అభివృద్ధితో తమ కెరీర్ ను గొప్పగా మలుచు కోవాలన్నారు. అనంతరం అలంపూర్ లోని పర్యాటక శాఖ దర్శనీయ స్థలాలపై ఆర్కియాలజీ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన బ్రోచర్స్ ను జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి విడుదల చేశారు.అలాగే ఏటీసీలో విద్యార్థులకు వివిధ కోర్సులు నేర్పించడానికి వినియోగించే యంత్ర పరికరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, పర్యాటకశాఖ ఏడి నాగలక్ష్మి, జిల్లా ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత, మత్స్యశాఖ అధికారి షకీలా భాను, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఎండకాలంలో ఇంటి బయట పడుకునే వారిని టార్గెట్ చేస్తున్న గొలుసు దొంగలు

**నేరాల అదుపునకు సిద్దిపేట పోలీసుల డీకాయ్ ఆపరేషన్**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 19**

తీవ్రమైన ఎండ వేడి కారణంగా రాత్రి వేళల్లో ఇళ్ల ముందు, బయట, మరియు బాల్కనీల్లో పడుకునే ప్రజలను ఆసరాగా చేసుకుని గొలుసు దొంగతనాలకు పాల్పడే నేరస్థులను పట్టుకోవడానికి సిద్దిపేట పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటం, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే ప్రధాన లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేపట్టారు. దొంగల కదలికలపై నిశిత నిఘా ఉంచుతూ, వారిని పట్టుకోవడానికి పోలీసులు ఈ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. సిద్దిపేట పోలీస్ సిబ్బంది సామాన్య పౌరులలా, గ్రామాల్లో ఇళ్ల ముందు బయట పడుకుంటూ రాత్రంతా నిరంతరం నిఘా ఉంచుతున్నారు. ప్రజల భద్రత పట్ల అసాధారణమైన నిబద్ధతను ప్రదర్శిస్తూ, దౌల్తాబాద్ ఎస్సై అరుణ్ కుమార్ స్వయంగా స్థానిక గ్రామాలను సందర్శించి, రాత్రి వేళ ఒక గ్రామస్థుడి ఇంట్లో పడుకున్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా ఆయన అక్కడి పరిస్థితులను నిశితంగా గమనించడమే కాకుండా, గ్రామం యొక్క భద్రతను స్వయంగా అంచనా వేసి, గ్రామీణ ప్రజలలో బలమైన నమ్మకాన్ని, ధైర్యాన్ని నింపారు.గొలుసు దొంగల ముఠా అరెస్ట్, సొత్తు రికవరీ:సిద్దిపేట పోలీసులు ఇటీవల నమోదైన గొలుసు దొంగతనం కేసులను విజయవంతంగా ఛేదించి, ఒక వ్యవస్థీకృత ముఠాను అరెస్ట్ చేశారు.ఈ ముఠా పొలాలు, వ్యవసాయ క్షేత్రాలు, మరియు బైపాస్ రోడ్ల ద్వారా గ్రామాల్లోకి ప్రవేశిస్తూ, ముఖ్యంగా ఒంటరిగా ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తున్నట్లు విచారణలో తేలింది. అత్యాధునిక సాంకేతిక ఆధారాలు మరియు స్థానిక సీసీటీవీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా విశ్లేషించి నిందితులను పట్టుకున్నారు. నిందితుల నుంచి దొంగిలించబడిన బంగారు ఆభరణాలను పోలీసులు విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు.

# బక్రీద్ నేపథ్యంలో నర్సాపూర్ చెక్‌పోస్టు తనిఖీ

**వెటర్నరీ డాక్టర్ నిరంతరం అందుబాటులో ఉండాలి**

**రాత్రి సమయంలో సిబ్బంది రిఫ్లెక్టివ్ జాకెట్లు, ట్రాఫిక్ బ్యాటన్స్ వినియోగించాలి**

**పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు : ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**




**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 19**

బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం నర్సాపూర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ విధానం, రికార్డుల నిర్వహణను ఎస్పీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అక్రమ పశువుల రవాణాకు పాల్పడే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పశువులను తరలించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సంబంధిత అనుమతి పత్రాలు, రవాణా ధృవపత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. తనిఖీ చేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రి సమయంలో విధులు నిర్వహించే సిబ్బంది ట్రాఫిక్ బ్యాటన్స్, రిఫ్లెక్టివ్ జాకెట్లు వినియోగించాలని సూచించారు. అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలా పాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను ఎస్పీ కోరారు. జిల్లాలో అక్రమ కార్యకలాపాల నియంత్రణకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ లు జాన్ రెడ్డి, సందీప్ రెడ్డి, రంజిత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు జప్యంపై రైతుల ఆగ్రహం

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 19**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని మనేవారి జలాల్‌పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్ల కొనుగోళ్లలో తీవ్ర జాప్యంచోటుచేసుకోవడంతో రైతులు మంగళవారం ఆందోళనకు దిగారు. వారం రోజులుగా లారీలు అందుబాటులో లేకపోవడంతో ధాన్యం రాశులు కేంద్రంలో గుట్టలుగా పేరుకుపోయాయి. అకాల వర్షాల భయంతో ఆందోళన చెందిన అన్నదాతలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఈ నిరసనతో వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. “అన్నదాతను ఆదుకోవాలి.. జై జవాన్ జై కిసాన్”, “వడ్లను వెంటనే కొనాలి.. అధికారుల నిర్లక్ష్యం నశించాలి” అంటూ రైతులు, మహిళలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.“కల్లంలో కాపలా కాసి కాసి కళ్లు కాయలు కాశాయి. లారీలు రావు.. తూకాలు వేయరు.. మేము ఎప్పుడు ధాన్యం అమ్ముకోవాలి?” అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడితే ధాన్యం తడిసి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు.విషయం తెలుసుకున్న ఎస్సై రాజు, ఇన్‌చార్జి తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నర్సింగ్ ఘటనాస్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. “ఈరోజు సాయంత్రం నుంచే లారీలు పంపిస్తాం. ప్రతిరోజూ ధాన్యం తరలింపును వేగవంతం చేస్తాం” అని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.అయితే ఇచ్చిన హామీ అమలు కాకపోతే ధాన్యం బస్తాలతో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని రైతు సంఘం నాయకులు హెచ్చరించారు. అధికారుల హామీతో పరిస్థితి తాత్కాలికంగా సద్దుమణిగినప్పటికీ, అకాల వర్షాల భయంతో రైతుల్లో ఆందోళన మాత్రం కొనసాగుతోంది.

# పుచ్చలపల్లిసుందరయ్య జీవితం స్ఫూర్తిదాయకం

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**

**మోతే మే 19 (మీడియా టుడే)-:**

ఆదర్శనేత, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జీవితాంతం పీడిత ప్రజల కోసం పోరాడిన ఆదర్శ నేత సమాజ గమనాన్ని నిరంతరం అధ్యయనం చేసి ప్రజలలో పోరాట పటిమను పెంచిన అధ్యయన శీలీ కామ్రేడ్ సుందరయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు అన్నారు. మంగళవారం పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మోతే మండల కమిటీ ఆధ్వర్యంలో మోతే మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేసిన యోధుడు సుందరయ్య అని కొనియాడారు. పీడిత ప్రజల కోసం తన ఆస్తులు భూములను దానం చేసి సమాజం కోసం పిల్లల్ని కూడా వద్దనుకున్న ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు.చట్టబద్ధ పదవులను అనుభవించినప్పటికీ ఆడంబరాలకు పోకుండా సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి పేద ప్రజల సమస్యలను చట్ట సభలలో చర్చించిన మహోన్నత నేత సుందరయ్య అని అన్నారు. చట్ట సభలలో వ్యక్తులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాల ప్రాతిపదికగా అర్థవంతమైన రీతిలో ప్రజా సమస్యలను చర్చించి పార్లమెంటును ప్రజా సమస్యల చర్చా వేదికగా నిలిపారన్నారు. అగ్రకులంలో పుట్టినప్పటికీ వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి దళిత చేత ఆలయ ప్రవేశాలు చేయించి, సహపంక్తి భోజనాలు నిర్వహించిన ఆదర్శ నేత సుందరయ్య అని కొనియాడారు. సమాజంలో వస్తున్న మార్పులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలను అధ్యయనం చేసి ప్రజలను పోరాటాల్లోకి తీసుకువచ్చి వారిని చైతన్యం చేశారని అన్నారు. నీటి వనరులను వినియోగం, భూమిపై ఉన్న సహజ వనరులు ప్రజలందరివని సంపద వికేంద్రీకరణ జరగాలని దున్నేవాడికే భూమి ఇవ్వాలని ప్రజల కోసం భూ పోరాటాలు చేసిన మహోన్నత నేత సుందరయ్య స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక,రాజకీయ అసమానతలు లేని సమాజం కోసం చేసే పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య,దోసపాటి శ్రీనివాస్, జంపాల స్వరాజ్యం, సోమ గాని మల్లయ్య, ఎర్ర బోయినమాల్సుర్,చర్లపల్లి మల్లయ్య,గుంట గాని యేసు, మేకల ఉపేందర్, ఎడమ పద్మ, , అండం వెంకటమ్మ, మేకల పుష్ప, రమేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో ఉచిత హోమియో-మెగా మెడికల్ క్యాంప్




జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 19)

గద్వాల పట్టణంలోని శ్రీ వాసవి కనకా పరమేశ్వరి దేవాలయంలో ఇటువంటి సైడ్ ఎఫెక్ట్ లేని హోమియోపతి చికిత్సతో పాటు కైరో ప్రాక్టీక్ చికిత్స ద్వారా సర్జరీలు లేకుండానే వైద్యం నిర్వహించవచ్చునని ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఉచితం వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు దేవాలయ కమిటీ చైర్మన్ ఆలూరు బిలకంటి రాము ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభించే ఈ ఉచిత వైద్య శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు ఉచిత హోమియో హెల్త్ క్యాంప్ డాక్టర్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో 5 రోజులపాటు నిర్వహిస్తున్నందున ఈ ఉచిత హోమియో క్యాంపు మెడికల్ క్యాంపులో 5 రోజులు ఉచితంగా నిర్వహిస్తున్నందున పట్టణ ఆర్యవైశ్యులు మిత్రులు మొదలగువారు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు హోమియో క్యాంపును సద్వినియోగం చేసుకోవలని కోరారు

# త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తిచేయాలి

## జడ్పీ సీఈఓ శిరీష



నడిగూడెం, మే19(మీడియా టుడే)–: నడిగూడెం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి శిరీష తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మంజూరైన 40 లక్షల రూపాయలతో నడిగూడెం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్డు నిర్మాణ పనులను నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తో కలిసి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లా డుతూ షెడ్డు నిర్మాణ పనులలో నాణ్యతలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఆమె వెంట జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి మహాలక్ష్మి,ఎంపీడీవో మాల్సూర్ నాయక్,ఎంపీఓ విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఇ లావణ్య,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,గుండు మహేందర్ ప్రసాద్ ఉన్నారు.

# యువత కోసం ప్రత్యేక ఆన్‌లైన్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ

## -జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, ఖమ్మం



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : "ప్రజా పాలన – 99 రోజుల ప్రగతి ప్రణాళిక" మరియు యువజన క్రీడా వారోత్సవాలలో భాగంగా యువత కోసం నిర్వహించిన ప్రత్యేక ఆన్‌లైన్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా పూర్తైనట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై అవగాహన పొందారు. కార్యక్రమంలో 1) వివిధ రకాల నైపుణ్య శిక్షణ కోర్సులు, 2)క్రీడావిశ్వవిద్యాలయం (స్పోర్ట్స్ యూనివర్సిటీ ), 3)నైపుణ్య విశ్వవిద్యాల యం (స్కిల్ యూనివర్సిటీ ) మరియు 4)భారత ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియపై నిపుణులు సమగ్రంగా వివరించారు.యువత తమ భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వక్తలు సూచించారు.కార్యక్రమాన్ని యూట్యూబ్ లైవ్ ద్వారా జిల్లా యువత ఆసక్తిగా వీక్షించారు

# శాంతిభద్రతల పరిరక్షణలో పీస్ కమిటీ సేవలు ప్రశంసనీయం

## చిక్కడపల్లి ఏసీపీ జి.రణవీర్ రెడ్డి



హైదరాబాద్, మే 19(మీడియా టుడే): శాంతి భద్రతల పరిరక్షణలో సెంట్రల్ పీస్ కమిటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని చిక్కడపల్లి ఏసీపీ జి.రణవీర్ రెడ్డి అన్నారు. ఏసీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బర్కత్ పుర ప్రాంతానికి చెందిన సెంట్రల్ పీస్ కమిటీ సికింద్రాబాద్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతినిధిబృందం మంగళవారం రణవీర్ రెడ్డిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. వచ్చే బక్రీద్ పండుగ శాంతియుత వాతావరణంలో జరుపుకునే విధంగా పీస్ కమిటీ ప్రతినిధులు ప్రజలకు పోలీసులకు మధ్య వారధిగా ఉండాలని సూచించారు. చిక్కడపల్లి (కాచిగూడ, చిక్కడపల్లి, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్లు) ఏసీపీ పరిధిలో బక్రీద్ పండుగ ఏర్పాట్లపై పీస్ కమిటీ సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో సెంట్రల్ పీస్ కమిటీ సికింద్రాబాద్ జోన్ అధ్యక్షుడు ఎస్.నారాయణరెడ్డి, ఎన్. శరత్ శ్యామ్, సయ్యద్ ఫరీదుద్దీన్ యూనస్, ఎం.చంద్రశేఖర్, అబ్దుల్ ఖదీర్, సయ్యద్ ఖలీద్ , యు.రమణారావు, సయ్యద్ అరఫాతుల్లా, మల్లం రమేష్, మహ్మద్ ఆలీ, శ్రీమతి శ్రీలత, మున్నా నాయక్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలపై ఉక్కుపాదం

## ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ సంయుక్త తనిఖీలు



భూపాలపల్లి / గణపురం మీడియా టుడే మే 19

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో రైతులకు అన్యాయం జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ సంయుక్తంగా రైస్ మిల్లులపై క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. గణపురం బుర్యాయలగూడెంలోని ఓ రైస్ మిల్లును వారు స్వయంగా సందర్శించి, ధాన్యం కొనుగోలు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే సత్యనారాయణ రావు బాయిల్డ్ రైస్ మిల్లులు రైతుల నుంచి బస్తాకు 41 కేజీల చొప్పున మాత్రమే ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టి, తక్కువ బరువు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అదేవిధంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను వెంటనే సీజ్ చేసి, సంబంధిత యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రైతుల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయమని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఈ తనిఖీలలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# యవ్వన బాలిక సంరక్షణ అందరి భాధ్యత

## -కౌమార బాలికల్లో రక్తహీనత లేకుండా చూడాలి

## - డి ఎం హెచ్ ఓ రామారావు.



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : యవ్వనదశ లో ఉన్న ఆడపిల్లలను సంరక్షించుకోవాల్సిన భాద్యత సమాజంపైన ఎంతైనా ఉందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ డి రామారావు పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర ఐ ఏ ఎస్ ఆదేశాలమేరకు మంగళవారం స్థానిక వెంకటేశ్వరానగర్ అర్బన్ హెల్త్ సెంటర్లో మెప్మా పరిధిలో పనిచేస్తున్న సెల్ఫ్ స్వయం సహాయక సంఘాల బాధ్యుల యవ్వన బాలికలు, తల్లిదండ్రులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బాల్యదశ నుండి కౌమరదశ కు మధ్యలో ఆడపిల్లల్లో అనేక మార్పులు జరుగుతాయని వాటిని గుర్తించి తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుతం బాలికలు డైటింగ్ పేరుతో సమతుల్య ఆహారం తీసుకోవడం లేదని దీనివల్ల అనేక రకమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. దశకు చేరిన పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి కదలికల్లో అవయవాల్లో జరిగే మార్పులను గుర్తించి తగిన రీతిగా వారికి అవసరమైన సూచనలు సలహాలు ఇస్తూ ఏపీ 26 ఎదుగుదలకు కృషి చేయాలని కోరారు స్నాక్స్ పేరుతో తినేది మొత్తం విశాహారమని ఇంట్లో దొరికే ప్రకృతి సిద్ధంగా దొరికే వాటిలోనే బెల్లం పల్లీలు ఆకుకూరలు సరసమైన ధరలకు దొరికే పళ్ళు వంటివి తీసుకొని సంపూర్ణ ఆరోగ్య పంతులుగా తయారు కావాలని సూచించారు. డాక్టర్ ఐ దేవిశ్రీ మాట్లాడుతూ యుక్తవయస్సు వచ్చిన ఆడపిల్లల ఆరోగ్యశీ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని కోరారు. ముఖ్యంగా బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత ప్రధానమన్నారు. మెప్మా టి ఎం సి వి సుజాత మాట్లాడుతూ మెప్మా లో పనిచేస్తున్న సిబ్బంది పిల్లలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమం ఏర్పాటుచేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్ దివాకర ఐఏఎస్ కు జిల్లా వైదధికారి డాక్టర్ డి రామారవు కు కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ దేవిశ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ జడ్ ఎస్ జయపాల్, సి ఓ జి ఉపేంద్ర, ఫార్మాసిస్ట్ ముదసర్, స్టాఫ్ నర్సులు హసీనా, షమీమ్ ఏ ఎం ఎం లు కావ్య, రహీంబీ, సంధ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

**హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించండి**

ప్రస్తుతం 15 ఏళ్ల లోపు పిల్లలకు ప్రభుత్వం ఇస్తున్న టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు మహిళల్లో అధికంగా వచ్చే సర్వికెల్ క్యాన్సర్ వ్యాధిని అరికట్టేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకుందని వివరిస్తూ ప్రతి బాలికకు టీకాను ఇప్పించి నూరుశాతం ఫలితం సాధించేందుకు ప్రతీఒక్కరు కృషిచేయాలనీ కోరారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి: కలెక్టర్ మను చౌదరి

## జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ.. అధికారులకు పలు ఆదేశాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి(మీడియా టుడే)మే, 19: జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ మను చౌదరి మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఘట్‌కేసర్ మండలంలోని మాదారం, ఏదులాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ కేంద్రాలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ పురోగతి, నిల్వ, రవాణా తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎన్ని లారీల ద్వారా ధాన్యాన్ని మిల్లులకు తరలించారనే విషయాన్ని తెలుసుకోవడంతో పాటు, ఇంకా ఎంత మేర ధాన్యం కొనుగోలుకు రావాల్సి ఉందనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యంలో తేమ శాతం, శుభ్రత ప్రమాణాలను పరిశీలించి నాణ్యత అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. కేంద్రాల వద్ద రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టార్పాలిన్ షీట్లు, సుతిళి బ్యాగులు తగినంతగా అందుబాటులో లేవని, అలాగే ధాన్యం రవాణాలో ఆలస్యం జరుగుతోందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మను చౌదరి రైతులకు అవసరమైన టార్పాలిన్ షీట్లు, సుతిళి బ్యాగులు వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 15 కొనుగోలు కేంద్రాలకు 15 ప్యాడీ క్లీనర్ యంత్రాలను అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులకు సూచించారు. సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని, రవాణా కోసం అవసరమైన లారీల కొరత లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే ఆన్‌లైన్ డేటా ఎంట్రీ పూర్తి చేసి రైతుల ఖాతాల్లో సకాలంలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల వద్ద ధాన్యం త్వరితగతిన అన్‌లోడింగ్ అయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో సివిల్ సప్లై డీఎం సుగుణబాయి, డీసీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, తహసీల్దార్ చంద్రశేఖర్, సంబంధిత అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

## సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలి

## విధుల్లో క్రమశిక్షణ పాటించాలి -రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 19

మంగళవారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, పలు అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించిన ఎస్పీ, వాటి దర్యాప్తు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసుల విచారణను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాల నివారణలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ, వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించి, ముఖ్య కూడళ్లు మరియు ప్రమాదకర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడిన ఎస్పీ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శుక్రవారం పోలీసు సిబ్బందికి సంబంధించిన సమస్యలను నేరుగా తనను కలిసి వివరించవచ్చని సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో పాటు ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట సీఐ లు జాన్ రెడ్డి, సందీప్ రెడ్డి, ఎస్సై రంజిత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు

# రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నాం

## -జమ్మికుంట మార్కెట్ లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ప్రణవ్



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 19 కాంగ్రెస్ అంటే రైతు ప్రభుత్వమని,రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం రోజున జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. రైతులతో కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,5 మండలాలు కలిపి జమ్మికుంటలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని తెలిపారు.ఇప్పటివరకు మార్క్‌ఫెడ్ ద్వారా సుమారు 72,500ల బస్తాలు,36,250 క్వింటాళ్ల మక్కలు కొనుగోలు చేశామని,సోమవారం ఒక్కరోజే 10 వేల బస్తాల మక్కలు కొనుగోలు చేశామని తెలిపారు.రానున్న రెండు,మూడు రోజుల్లో ఇక్కడున్న మక్కలు పూర్తిగా కొనుగోలు చేసి,గోడౌన్స్ కి తరలించిన తరువాత మరల మార్కెట్ లో కొనుగోలు సజావుగా అయ్యేట్లు చూస్తామని తెలిపారు.రైతులెవరూ ఆందోళన చెందవద్దని మీ వెంట ప్రభుత్వం అధికారులు ఉన్నామని తెలిపారు.అనంతరం మార్క్‌ఫెడ్,జమ్మికుంట వ్యవసాయ పాలకవర్గంతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.మక్కలు త్వరగా కొనుగోలు అయ్యేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు కలెక్టర్‌ను సత్కరించిన ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నేతలు



ములుగు జిల్లా బ్యూరో మే19(మీడియా టుడే)

ములుగు జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బోర్కడే హేమంత్ సహదేవరావు గారిని ఎమ్మార్పీఎస్ మరియు వివిధ దళిత సంఘాల నాయకులు మంగళవారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.అంబేద్కర్ భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలిఈ భేటీలో దళిత సంఘాల నేతలు జిల్లాలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా జిల్లాలో అసంపూర్తిగా నిలిచిపోయిన, అలాగే ఇంకా పనులు ప్రారంభం కానటువంటి అంబేద్కర్ భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించేందుకు జిల్లా స్థాయిలో ఒక అధికారిక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పాల్గొన్న ముఖ్య నాయకులుఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు, భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు జన్ను రవి మాదిగ, దండోరా జాతీయ నాయకులు దళిత రత్న నెమలి నర్సయ్య మాదిగ, మహాజన జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి మంచు రవి మాదిగ పాల్గొన్నారు.వీరితో పాటు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కడపాక శ్యామ్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు వావిలాల సాంబశివరావు మాదిగ, భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ కనకం దాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు జన్ను సుధాకర్ మాదిగ, బోడ నరేష్ మాదిగ, గాజుల అరుణ్ మాదిగ, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ గద్దమీది దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రూ.5కే మధ్యాహ్న భోజనం

**- ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ప్రత్యేక వసతి ప్రారంభించిన**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



మీడియా టుడే జిల్లా ప్రతినిధి
ఆదిలాబాద్ మే 19

ఆదిలాబాద్ రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు రూ.5కే మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని సోమవారం మార్కెట్ యార్డులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ సౌజన్యంతో, ఇస్కాన్ సొసైటీ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా మార్కెట్ యార్డుకు వచ్చే మొక్కజొన్న, జొన్న రైతులకు తక్కువ ధరకే మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మార్కెట్ యార్డులో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కమిటీ కృషి చేస్తోందని పేర్కొన్నారు.రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామని, మార్కెట్ యార్డుకు వచ్చే ప్రతి రైతుకు మౌలిక వసతులు, తాగునీరు, విశ్రాంతి సౌకర్యాలతో పాటు భోజన వసతి కూడా అందుబాటులో ఉంచుతున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి వై. గజానంద్, మార్కెట్ సిబ్బంది, ఇస్కాన్ సొసైటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి దక్కాలి

నడిగూడెం, మే 19(మీడియా టుడే)–:




మండలంలోని తెల్లబల్లి గ్రామం లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ ఛైర్మన్ విశారదన్ మహారాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల రక్షణకై అందరూ ఐక్యంగా పోరాడాలన్నారు.అత్యధిక (90%)జనాభా కలిగిన బీసీ, ఎస్సి, ఎస్టీ లకు దక్కాల్సిన వాటా కేవలం నాలుగు శాతం ఉన్న అగ్రవర్ణాల చేతిలోకి పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు.అగ్రవర్ణాల పై రాబోయే రోజులలో జరిగే పోరాటం లో సబ్బండా వర్గాలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశాడు.అంబేద్కర్ ఓటు అనే ఆయుధం ఇస్తే అగ్రవర్ణాల నాయకులు ఇచ్చే డబ్బు, మద్యాన్నికి ఓటు అమ్ముకొని వారి చేతిలో బానిసలుగా బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు మరియు మాజీ నాయకులు గ్రామ ప్రజలు అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ

**అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు**

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**




**ములుగు జిల్లా బ్యూరో మే19(మీడియా టుడే)**

అక్రెడిటేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అక్రిడికేషన్ దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల జారీతో పాటు పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, మంగళవారం ఈ రోజు అక్రెడిటేషన్ మార్గదర్శకాలకు నూతనంగా విడుదలైన నూతన ప్రభుత్వ ఉత్తర్వుల లోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిలోని అంశాలను పరిగణనలోకి తీసుకుని జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు అందే విధంగా చూడాలని కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకమని, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫీక్, ఐహీూజ కమిటీ సభ్యులు ఎం.డి. షఫీ అహ్మద్, గడ్డం దేవేందర్, బి. పృథ్వీరాజ్, బండారి లక్ష్మణ్, ఎం.డి. అబ్దుల్ గఫార్, చుంచు రవి, కే. రాజేష్, వడ్లకొండ వీరయ్య, బి.అశోక్, జూనియర్ అసిస్టెంట్ కొత్తపల్లి శంకర్ పాల్గొన్నారు.

# మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ కూతురి వివాహ వేడుకలో పాల్గొన్నా బోరంచు శ్రీకాంత్ రెడ్డి

మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్
మే 19



హైదరాబాద్‌లోని మెట్రో క్లాసిక్ గార్డెన్‌లో సోమవారం రాత్రి ఆదిలాబాద్ మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ కూతురి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్‌తో పాటు పెళ్లి కుమారుడు మహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్‌ను కలిసి ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సన్నిహితులు పాల్గొన్నారు.

# బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి కరీంనగర్ బార్ అసోసియేషన్ ఘన సన్మానం

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 19 :





కరీంనగర్ బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆయన్ని మంగళవారం ఘనంగా సన్మానించింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలోని అసోసియేషన్ హాల్లో శ్రీరాం చక్రవర్తికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ శ్రీరామ్ చక్రవర్తి తండ్రిగారైన బొమ్మ వెంకన్న న్యాయవాదిగా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆయన అందించిన సేవల గురించి కొనియాడారు. శ్రీరామ్ కు చిన్న వయసులో కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడం వెనక తన తండ్రి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు కూడా ఒక కారణంగా తెలిపారు. న్యాయవాదుల సంక్షేమ కొరకు తన వంతు సహకారం అందిస్తానని అయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం బార్ అసోసియేషన్ కార్యవర్గం ఆయన్ని శాలువా మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**లీగల్ సెల్ ఆధ్వర్యంలో..**

కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య, మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్, సీనియర్ నేతలు రాచకొండ ప్రభాకర్, ఉప్పుల అంజన్ ప్రసాద్, సి హెచ్ చక్రధర్ లు శ్రీరామ్ చక్రవర్తి ని శాలువా కప్పి బొకే తో సన్మానించారు.

## ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో

# ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలి

**టౌన్ 5 పోలీస్ స్టేషన్ ను తనిఖీలు ( ఇన్స్పెక్షన్ ) చేసిన పోలీస్ కమీషనర్ - ఫిర్యాదు వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించాలి**

**నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి - నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**




నిజామాబాదు మే19 (మీడియా టుడే ప్రతినిధి):

మంగళవారం నాడు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని టౌన్–5 పోలీస్ స్టేషన్‌ను నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ కి పోలీస్ అధికారులు , సిబ్బంది గౌరవ వందనం అందించగా , ఆయన వందనాన్ని స్వీకరించి అనంతరం స్టేషన్‌లోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.మొదటగా స్టేషన్‌లో సిబ్బందికి అందుబాటులో ఉన్న కిట్ ఆర్టికల్స్ , భద్రతా పరికరాలు , ఆయుధాల నిర్వహణ , రికార్డుల సంరక్షణ తదితర అంశాలను పరిశీలించి వాటి నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, ఫిర్యాదుల నమోదు విధానం , ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంతో స్వాగతించి , వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించే విధంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు.తదుపరి పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న అన్ని రకాల రికార్డులను పరిశీలించిన కమిషనర్ , కేసుల నమోదు , పెండింగ్ కేసుల దర్యాప్తు , బీట్ డ్యూటీ వ్యవస్థ , రౌడీషీటర్లు మరియు నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై పర్యవేక్షణ వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే స్టేషన్‌లో అమలవుతున్న “5 ఎస్ విధానం” అమలు తీరును సమీక్షించి , ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు, వృద్ధులు, అత్యవసర సహాయం కోసం వచ్చే ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని స్పందించాలని తెలిపారు.స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల డిజిటల్ నిర్వహణ , సిబ్బంది హాజరు , డ్యూటీ విధానాలు తదితర అంశాలపై కూడా పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరిగేలా క్రమశిక్షణతో , పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రధానంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన , ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు , కళాశాలలో , సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో గల విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై ఆ ప్రాంతాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి , అట్టి ప్రాంతాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు.ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి , చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు మరియు సిబ్బంది 24*7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని , దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని , సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.ఈ తనిఖీలో నిజామాబాదు ఎ.సి.పి ప్రకాష్ యాదవ్ , నార్త్ రూరల్ సి. ఐ శ్రీనివాస్ , సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ అంజయ్య , టౌన్ 5 ఎస్. ఐ ఎమ్. గంగాధర్ , ఎస్. ఐ 2 లక్ష్మయ్య , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య చైతన్య సదస్సు

**-ప్రతిభావంతులకు నగదు బహుమతులు అందజేసిన బండారి భోజన్న**

**-కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి జిల్లా అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్**




మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్
జిల్లా మే 19

:ఆర్మూర్ మున్సిపల్ పట్టణ పరిధిలోని పెర్కిట్ గ్రామ శివారులో గల భీమన్న కళ్యాణ మండపంలో ఆదివాసి నాయకపోడ్ విద్యార్థుల ప్రతిభ పురస్కారాల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఆదివాసి నాయకపోడ్ ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యోగుల సేవా సంఘం అధ్యక్షుడు పుట్ట రాజేశ్వర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ ఉన్నత చదువుల్లో ఎం బి బి ఎస్ ఫిజియోథెరపీ, ఎల్ ఎల్ బి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 100 మంది విద్యార్థి విద్యార్థినులను మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.లక్ష్యాన్ని పెద్దగా ఉంచుకోవాలి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దిలీప్ కుమార్, విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇలాంటి ప్రతిభ పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా శుభ శుభ పరిణామం అని విద్యార్థులు ఇప్పటి నుంచే ఒక స్పష్టమైన ప్రణాళికతో కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి ప్రస్తుత తరం పిల్లలకు ప్రభుత్వాలు, సమాజ పెద్దలు అన్ని విధాలా అండగా ఉంటున్నారు. మనం సివిల్స్ లాంటి పెద్ద లక్ష్యాలను టార్గెట్ చేసుకుంటే, కనీసం గ్రూప్–1 ఆఫీసర్లుగానైనా స్థిరపడవచ్చు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా డి ఆర్ డి ఏ పీడీ శ్రీ గాం సాయన్న, జిల్లా అధ్యక్షులు గాండ్ల రాంచందర్, సీనియర్ హైకోర్టు న్యాయవాది రాచమల్లు ప్రశాంత్, పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.నగదు బహుమతుల ప్రధానం ఆదివాసి నాయకపోడ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, ప్రముఖ విజయలక్ష్మి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బండారి భోజన్న ప్రతిభ కనబరిచిన మొత్తం 10 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో నగదు బహుమతులను ప్రధానం చేశారు.మొదటి బహుమతి 10,000/–వేలు, ద్వితీయ బహుమతి 8,000/–వేలు, తృతీయ బహుమతి 5,000/–వేలు,పురస్కారాలు అందుకున్న విద్యార్థుల వివరాలు సుమారు 100 మంది చదువు చదువుకున్న విద్యార్థుల సంఖ్య 10వ తరగతి 45 విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం 12 విద్యార్థులుఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం 17 విద్యార్థులు ఎం బి బి ఎస్ ముగ్గురు,ఫిజియోథెరపీ ఇద్దరు,ఎల్.ఎల్.బి ఒక్కరు. ఈ ఉత్సవంలో నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల్, జగిత్యాల్, కామారెడ్డి జిల్లాల అధ్యక్షులు, ఉద్యోగుల సేవా సంఘం అధ్యక్షులు, నిజామాబాద్ ఉద్యోగుల సేవా సంఘ కార్యవర్గ సభ్యులు, ఆదివాసి నాయకపోడు జిల్లా సేవా సంఘ కార్యవర్గ సభ్యులు, జిల్లా, మండలాల బాధ్యులు, వివిధ గ్రామాల పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనీస వేతన జీవోలు తక్షణమే విడుదల చేయాలి

**-డాక్టర్ అక్రాయిడ్ నివేదిక ప్రకారం 26,000 కనీస వేతనం అందిచాలి**

**-యం.డి.యూసుఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన సలహా బోర్డు సభ్యులు**

**-ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల సేవలు వెలకట్టలేనివి. డాక్టర్ రంగా అజ్మీర ఆసుపత్రి సూపరిండెంట్.**

**-ఏఐటియుసి ఆధ్వర్యంలో కనీక వేతనాలపై సెమినార్.**




మహబూబ్‌నగర్. మే19(మీడియా టుడే):–

రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా దశాబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న కనీస వేతన జీవోలను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన సలహా మండలి సభ్యులు ఎం.డి. యూసుఫ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమావేశం హాల్ లో “ప్రభుత్వాల ఆర్థిక విధానాలు – కనీస వేతనాలు అనే అంశంపై తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. సెమినార్ కి ముఖ్య అతిథులుగా కనీస వేతన బోర్డు సభ్యులు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ హాజరై మాట్లాడుతూ కనీస వేతనాల అంశాలపై 1957లో డాక్టర్ అక్రాయిడ్ అనే వ్యక్తి కనీస వేతనాలపై చాలా స్పష్టమైన నివేదిక అందజేశారని అన్నారు. కనీస వేతనాల పెంపు నిర్ణయంలో ప్రభుత్వాలు చాలా లోతుగా అధ్యయనం చేసి కార్మికులకు సంక్షేమం పరిఢవిల్లే దిశగా అడుగులు వెయ్యాలని అన్నారు. కనీస వేతనాలు ప్రభుత్వం గణాంకాలు పొందుపరిచే అంశాల్లో 2700 కాలరీస్ గల పౌష్టిక ఆహారం, ఒక్కో కార్మిక కుటుంబానికి 54 గజాల బట్ట, సింగల్ బెడ్ రూమ్ అద్దె చెల్లింపు లాంటి అంశాలను గుణించి వీటికి అదనంగా వారి పిల్లలకు విద్య,వైద్యం, ఆట వస్తువులు ఇతరత్రా కలుపుకొని మరో 25% పెంచుతూ కనీస వేతనాలు నిర్ణయించాలని ప్రభుత్వ చట్టాలలో చాలా స్పష్టంగా ఉన్న అమల్లో మాత్రం వాటిని పరిగణలోకి తీసుకోకుండానే వేతనాలు నిర్ణయించి సంస్కృతి కొనసాగుతుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతన బోర్డు అనేక దఫాలుగా చర్చించి 20వేల 135 రూపాయలు కనీస వేతనం ఉండాలని నిర్ణయించి ముఖ్యమంత్రికి నివేదిక సమర్పించే ఏడాది గడుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కనీస వేతనాలపై డిప్యూటీ ముఖ్య మంత్రి,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కు, ఐటీ శాఖ మంత్రి,దుద్దిల్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి వివేక్ లతో ఉప సంఘం నిర్ణయించింది అని ఆ ఉప సంఘం కేవలం ఒకసారి మాత్రమే సమావేశం జరిగిందని అన్నారు. దాదాపు 2012 నుండి కనీస వేతనాల జీవోలు సవరణకు నోచుకోలేదని దీని ఫలితంగా కార్మికులు తీవ్రమైన ఆర్థిక శ్రమ దోపిడీకి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హాయంలో 21 నుండి 25 వరకు జీవోలు తీసుకువచ్చిన గెజిటు చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వం కాలయాపన లేకుండా తక్షణమే 26 వేలు కనీస వేతన పెంచుతూ జీవోలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిచో కార్మికులు ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, బ్రాంచ్ అధ్యక్షులు రంగన్న ప్రధాన కార్యదర్శి ఎస్.దేవానంద్,నేతలు గోపాల్ నాయక్, సతీష్ రెడ్డి, చెన్నయ్య, మొగులయ్య,బాలకోటి, అంజి,యాదయ్య, మన్యం,రాఘవేందర్, యుగంధర్ రెడ్డి, భీమయ్య,మహేష్, నైసన్,శ్రీను,కృష్ణ,నరేష్,మురళి,శేఖర్,శ్రీశైలం,బాలరాజ్,ొద్మ,వరలక్ష్మి, నాగమణి, వసంత ,అలివేలమ్మ, అంజమ్మ,,జ్యోతి, లక్ష్మి, ప్రసన్న,మంజుల, తిరుపతమ్మ, మంగమ్మ,సుధా,చక్రి బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఘన సన్మానం

**పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు సన్మానం - ప్రతిభకు పట్టాభిషేకం**




మీడియా టుడే ఎర్రుపాలెం:

ప్రభుత్వ పాఠశాలల్లో 2026 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమంలో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ మురళి మోహన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం నగదు బహుమతులు ప్రశంస పత్రాలు (సర్టిఫికెట్లు) అందజేసి వారి ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక మండల విద్యాశాఖ అధికారి మురళీమోహన్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేత విద్యార్థులను స్థానిక మండల వనరుల కేంద్రంలో సత్కరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు 99 రోజుల కార్యక్రమంలో విద్యా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ స్థానము సాధించిన వై కీర్తి రెడ్డి, జెడ్పిటిహెచ్ భీమవరం ద్వితీయ స్థానం సాధించిన వైష్ణవి ,టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఎర్రుపాలెం ద్వితీయ స్థానాలు సాధించిన ఎస్కే రిజ్వేనా పలువురు విద్యార్థులను విద్యాశాఖ తరపున ప్రత్యేక సన్మానాలు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల కృషి పట్టుదల ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యేనని ఆయన పేర్కొన్నారు. వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ చాటగల సామర్థ్యం కలిగి ఉన్నారని ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలను విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి మరింత ఉన్నత లక్షణాలు వైపు నడిపిస్తాయని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు విద్యతోపాటు మంచి విలువలు క్రమశిక్షణ అలవర్చుకొని భవిష్యత్తులో దేశానికి ఆదర్శ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతిమను గుర్తించి గౌరవించడం ద్వారా విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపాలనే లక్ష్యంతో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందని,విద్యార్థులు విజయాలను సమాజం ముందు నిలబెట్టి వారిని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చేలా ప్రోత్సహించడమే సంస్థ ప్రధాన ఉద్దేశం అని నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి నంద్రు అశ్విని, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మొక్కజొన్న దాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఆటంకాలు కలగకూడదు

## నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 19**

జిల్లాలో మొక్కజొన్న దాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంగళవారం సాయంత్రం, బైంసా మండలం మాటేగాం గ్రామంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ, ప్రతి రికార్డును స్పష్టంగా నిర్వహించాలన్నారు. పలు రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఇప్పటివరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం, తూకం వేసి గోదాములకు తరలించిన దాన్యం వివరాలను తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో దాన్యం నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. స్థానిక రైతులతో మాట్లాడుతూ, కొనుగోలుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్న కొనుగోలు పై రైతుల ఎటువంటి ఆందోళన పడవలసిన అవసరం లేదని, సమయానికి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని, రైతులు తగిన చర్యలు తీసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని వివరించారు. స్థానికంగా ఉన్న హమాలీలతో మాట్లాడుతూ, ధాన్యం తరలింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. షిఫ్టులవారీగా పనిచేస్తూ లోడింగ్ ప్రక్రియ చేయాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆ తర్వాత స్థానిక గోదామును పరిశీలించారు.అనంతరం కోతుల్ గావ్ గ్రామంలో గల గోదామును పరిశీలించారు. గోదాము నిల్వ సామర్థ్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న స్థలాలలో ధాన్యపు సంచులు నిల్వ ఉంచుకోవాలని వివరించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మార్క్ ఫెడ్ డీఎం మహేష్, తహసిల్దార్ శశి భూషణ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# లెదర్ పార్క్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 19 :**

ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మంగళవారం నాడు ఆర్మూర్ పట్టణంలోని లెదర్ పార్క్ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. లెదర్ పార్క్ స్థలంలో కొంతమంది నివాసముంటున్నారని వారికి శాశ్వతంగా మరి ఎక్కడైనా ప్రభుత్వ స్థలంలో నివాసం ఉండే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అలాగే మొరం తవ్వకాలు పర్మిషన్ లేకుండా జరుగుతున్నాయని వాటిని ఆపాలని ఏ పార్టీకి చెందిన వారైనా సరే మైనింగ్ రూల్స్ ప్రకారమే మొరం తవ్వాలని సుందరయ్య కాలనీలో నివాసం ఉంటున్న వారికి శాశ్వత పరిష్కారం ఏదో విధంగా చూపాలని వాటికి విధి విధానాలు అధికారులు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని రాజకీయ పార్టీలు అవసరం కోసం మాత్రమే వీరిని ఉపయోగించుకుంటున్నారని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, ఆర్మూర్ తాసిల్దార్ సత్యనారాయణ, కౌన్సిలర్లు శ్రావణ్, పాన్ శీను, బొట్టు రాజు, యామాద్రి భాస్కర్, మామిడిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, కిషన్ మోర్చా ఉపాధ్యక్షుడు నూతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంటల్లో కాలిపోయిన వ్యవసాయ మోటార్లు, వైర్లు



**నడిగూడెం,, మే 19 (మీడియా టుడే)–:**

రామాపురంలోని వ్యవసాయ భూములలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో మందుల అనసూర్యమ్మకు చెందిన రెండు వ్యవసాయ మోటర్లు, పులి పిచ్చమ్మకు చెందిన విద్యుత్ వైర్లు పూర్తిగా కాలిపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వరి కొయ్యలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వల్ల లేదా షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందా అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు.

# లారీల సంఖ్యను మరింత పెంచాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**పెద్దలింగాపూర్ గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రంలో**

**కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పరిశీలన**

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , మే 19**



కొనుగోలు కేంద్రాల నుంచి దాన్యం తరలించేందుకు ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు లారీల సంఖ్యను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. లిఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రంలో కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా అధికారుల తో కలిసి మంగళవారం పరిశీలించారు. ధాన్యం ఎంత వచ్చింది? ఇప్పటిదాకా ఎంత కొనుగోలు చేశారో జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆరా తీశారు. తరలించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం సంచుల కోసం మరిన్ని వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

### రైస్ మిల్లులో తనిఖీ

ఇల్లంతకుంట మండలం చింతలకుంట పల్లె గ్రామంలోని శ్రీ లక్ష్మీసాయి రైస్ ఇండస్ట్రీస్ లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ధాన్యం లక్ష్యం కేటాయింపు ఎంత? ఇప్పటి వరకు ఎంత అన్ లోడ్ చేశారు? ఏ ఏ మండలాల నుంచి ధాన్యం వస్తుందో ఆరా తీశారు. హమాలీల సంఖ్యను పెంచి.. అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పరిశీలనలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీసీఎస్ఓ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, డీసీఓ రామకృష్ణ, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ శశికళ తదితరులు పాల్గొన్నారు

# క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ నంద్రు అశ్విని

**క్షయకు బహుళ ఔషధ చికిత్స ద్వారా ఉచితంగా మందులు పంపిణీ**

**దగ్గు జ్వరం ఆకలి మందగించడం లక్షణాలు ఉంటే టీ బీ పరీక్షలు చేయించుకోవాలి**

**బనిగండ్లపాడు వైద్యాధికారి ప్రశాంత్**



**మీడియా టుడే ఎర్రుపాలెం:**

తరచుగా వస్తున్న దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గటం వంటి లక్షణాలు ఉంటే దానిని క్షయ వ్యాధిగా అనుమానించాలని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రశాంత్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్షయ ( టీ బీ) వ్యాధి నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని మంగళవారం స్థానిక సర్పంచి నంద్రు అశ్విని ప్రారంభించడం జరిగింది. అనంతరం వైద్య అధికారి ప్రశాంత్ మాట్లాడుతూ పదేపదే వారానికి మించి దగ్గు జలుబు,జ్వరం,ఆకలి లేకపోవడం వాటి లక్షణాలు ఎవరికైనా ఉన్నట్లయితే దాన్ని క్షయవ్యాధిగా అనుమానించి బనిగిండ్లపాడు ప్రాథమిక వైద్యశాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పరీక్షల్లో వ్యాధి నిర్ధారణ అయినట్లయితే (మల్టీ డ్రగ్ ట్రీట్మెంట్) బహుళ ఔషధ చికిత్స ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 147 మందికి ఎక్స్ రే ద్వారా పరీక్షలు నిర్వహించారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ తగు జాగ్రత్తలు వహించినచో క్షయ వ్యాధిని నియంత్రించవచ్చని వైద్యులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకట నరసయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.కె ఇస్మాయిల్ వైద్య సిబ్బంది సిహెచ్ఓ కాంతమ్మ, హెచ్ ఇ వో భాస్కరరావు,పీహెచ్ఎన్ పద్మావతి,సూపర్వైజర్లు కె వెంకటేశ్వరరావు, లతాశ్రీ, సీనియర్ సూపర్వైజర్ సందీప్ , శివ,పంచాయతీ సెక్రటరీ ఏలేశ్వరావు,హెల్త్ అసిస్టెంట్లు అశోక్, గాంధీ రెడ్డి, సుధాకర్,వెంకటేశ్వర్ రెడ్డి, ఏఎన్ఎంలు స్నేహ,పార్వతి, ఆశా కార్యకర్తలు రమణ, విజయ,ముత్యాలు, హైమవతి,కోటమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు

# పాత పద్ధతిలోనే అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**జిల్లాకు 4 కార్డులు ఇస్తామంటే తిరస్కరించిన కమిటీ**

**ఎమ్ పానల్ లో ఉన్న పత్రికల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి జర్నలిస్టు కు కార్డులు ఇవ్వాలని కమిటీ తీర్మానం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : మే 19 వినోద్ మీడియా టుడే**

ప్రభుత్వ కొత్త జీవో 252 నిబంధనలు పాత్రికేయులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని భద్రాద్రి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్ ముందు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ సభ్యుల సమావేశం ఏర్పాటు పెద్ద పత్రికల విషయంలో నిబంధన ప్రకారం ఈరోజు అక్రిడేషన్ కమిటీ సభ్యులతో పాటు నాలుగు కార్డులు అందిస్తామని డి పి ఆర్ ఓ ప్రస్తావన తీగ జిల్లా కమిటీ జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తిరస్కరించారు. తమకు కార్డు ప్రస్తుతం అవసరం లేదని జిల్లాలోని మండలాల రిపోర్టర్లకు కార్డు నందించినప్పుడే తాము కూడా తీసుకుంటామని స్పష్టం చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రభుత్వం నిబంధన ప్రకారం పెద్ద పత్రికలు తొలుత నాలుగు కార్డులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. తమ జిల్లా వ్యాప్తంగా మండలాల్లో చిన్నప్పుడే ఆ నాలుగు కార్డులు కూడా తీసుకోవడం జరుగుతుందని కమిటీ సభ్యులు కలెక్టర్ ముందు స్పష్టం చేశారు. ఎం పానల్లో ఉన్న ప్రతి పత్రికకు ఎలక్ట్రానిక్ ఛానల్లకు, కేబుల్ ఛానల్కు సైతం కార్డులు ఇవ్వాలని కమిటీ సభ్యులు పట్టుబట్టారు. దీని పట్ల స్పందించిన కలెక్టర్ జిల్లాలో ఏ రిపోర్టర్కును అన్యాయం జరగకుండా చూస్తామని మీకు సంబంధించిన డిమాండ్లు ఏమైనా ఉంటే దరఖాస్తు సమర్పించాలని సూచించారు. పెద్దపత్రికలకు జిల్లా కేంద్రంలో, కార్పొరేషన్, భద్రాచలం టెంపుల్ ఏరియా, నియోజకవర్గాల తోపాటు ఎలక్ట్రానిక్ మీడియా కు జిల్లాలో 9 కార్డులు, కేబుల్ చానళ్లకు కూడా డిస్ట్రిక్ట్ కార్డులు ఇవ్వాలని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి కలెక్టర్ కు అందించారు. తీర్మాన కాపీని స్వీకరించిన కలెక్టర్ ఐ ఎన్ పి ఆర్ కమిషనర్ తో మాట్లాడి జిల్లాలోని జర్నలిస్టులు అందరికీ న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ అజ్గర్ హుస్సేన్, కమిటీ సభ్యులు కల్లోజీ శ్రీనివాస్, బి వి. రమణారెడ్డి, వట్టి కొండ రవి, ఎం ఏ. వాహెద్, జి. వెంకటేశ్వర్లు, మొబగాపు ఆనంద్, మాటేటి మధు, ఎండి. యాకుబ్ పాషా, నాగ చంద్ర, శంకు వార్ ప్రశాంత్ జిల్లా అధ్యస్కులు, ఆర్టీసీ అధికారి వైఎన్ రావు, పిల్లి రాజేష్, ఫణికుమార్, మోక్షిత్, సిబ్బంది పాల్గొన్నారు.

# పుచ్చలపల్లిసుందరయ్య జీవితం ప్రజలకుస్ఫూర్తిదాయకం

**ఖమ్మం జిల్లాసిపిఎం నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు**



**నేలకొండపల్లి మే19(మీడియా టుడే)**

ఆదర్శనేత,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు. జీవితాంతం పీడిత ప్రజల కోసం పోరాడిన ఆదర్శ నేత సమాజ గమనాన్ని నిరంతరం అధ్యయనం చేసి ప్రజలలో పోరాట పటిమను పెంచిన అధ్యయన శీలీ కామ్రేడ్ సుందరయ్య అని సిపిఎం జిల్లా నాయకుడుగుడవర్తి నాగేశ్వరరావుఅన్నారు. మంగళవారం పుచ్చలపల్లి సుందరయ్య 41వవర్ధంతి సందర్భంగా ఆయన నేలకొండపల్లిలో మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూదేశ స్వాతంత్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేసిన యోధుడు సుందరయ్య అని కొనియాడారు. పీడిత ప్రజల కోసం తన ఆస్తులు భూములను దానం చేసి సమాజం కోసం పిల్లల్ని కూడా వద్దనుకున్న ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు.చట్టబద్ధ పదవులను అనుభవించినప్పటికీ ఆడంబరాలకు పోకుండా సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి పేద ప్రజల సమస్యలను చట్ట సభలలో చర్చించిన మహోన్నత నేత సుందరయ్య అని అన్నారు. చట్ట సభలలో వ్యక్తులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాల ప్రాతిపదికగా అర్థవంతమైన రీతిలో ప్రజా సమస్యలను చర్చించి పార్లమెంటును ప్రజా సమస్యల చర్చా వేదికగా నిలిపారన్నారు. అగ్రకులంలో పుట్టినప్పటికీ వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి దళిత చేత ఆలయ ప్రవేశాలు చేయించి, సహపంక్తి భోజనాలు నిర్వహించిన ఆదర్శ నేత సుందరయ్య అని కొనియాడారు.సమాజంలో వస్తున్న మార్పులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలను అధ్యయనం చేసి ప్రజలను పోరాటాల్లోకి తీసుకువచ్చి వారిని చైతన్యం చేశారని అన్నారు.నీటి వనరులను వినియోగం, భూమిపై ఉన్న సహజ వనరులు ప్రజలందరివని సంపద వికేంద్రీకరణ జరగాలని దున్నేవాడికే భూమి ఇవ్వాలని ప్రజల కోసం భూ పోరాటాలు చేసిన మహోన్నత నేత సుందరయ్య స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక,రాజకీయ అసమానతలు లేని సమాజం కోసం చేసే పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**-వొడితల ప్రణవ్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 19 :**

జర్నలిస్టులు తీసుకున్న నిర్ణయానికి అభినంద ´నీయం అని, ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా జర్నలిస్టులు పని చేయాలని వొడితల ప్రణవ్ పిలుపునిచ్చారు. హుజురాబాద్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ జర్నలిస్ట్ కుటుంబానికి ప్రమాద భీమా పోస్టల్ బాండ్ అందజేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని,ప్రజా క్షేత్రంలో పనిచేసే మీడియా మిత్రులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని హుజురాబాద్ క్లబ్ లో మీడియా సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు.దీనికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చిర్ర సుదర్శన్ కుటుంబానికి ప్రమాద భీమా పోస్టల్ బాండ్ ద్వారా వచ్చిన ఇన్సూరెన్స్ బాండ్ ను బాధిత కుటుంబానికి ప్రణవ్ చేతుల మీదుగా అందజేశారు.రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబానికి పెద్ద దిక్కులా ప్రణవ్ వ్యవహరించడం అడిగిన వెంటనే యూనియన్ లో ఉన్న సభ్యులకు ఇన్సూరెన్స్ డబ్బులు కట్టడం ద్వారా ఒక కుటుంబానికి న్యాయం జరిగిందని భావోద్వేగానికి లోనయ్యారు.అలాగే హుజురాబాద్ పట్టణంలోని వివిధ పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రణవ్ చేతుల మీదుగా సన్మానం చేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇలా అందరినీ ఒకే చోట కలవడం సంతోషంగా ఉందని విద్య,వైద్య విషయంలో ముందు ఉంటామని తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు,ప్రధాన కార్యదర్శి రవీందర్,హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు,మహిళ అధ్యక్షురాల్లు,జర్నలిస్టులు ,సీనియర్ నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వం ఆదివాసీల హక్కులను కాల రాస్తుంది

**ఆదివాసి కాంగ్రెస్ నేషనల్ కో-ఆర్డినేటర్ శ్రీమతి కుసుమ్ ఆలం**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 19**

కేంద్రం ప్రభుత్వం ఆదివాసీల హక్కులను కాల రాస్తుంది అని ఆదివాసి కాంగ్రెస్ నేషనల్ కో–ఆర్డినేటర్ శ్రీమతి కుసుమ్ ఆలం అన్నారు. లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం వైజాపూర్ గ్రామంలో నిర్వహించిన ఆదివాసి గూడాల పర్యటన కార్యక్రమంలో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు.నరేష్ జాదవ్తో కలిసి పర్యాటించారు.. ఈ సందర్భంగా ఆదివాసి కాంగ్రెస్ నేషనల్ కో–ఆర్డినేటర్ శ్రీమతి కుసుమ్ ఆలం గ్రామస్తులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కుసుమ్ ఆలం మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీల హక్కులను కాలరాస్తోందని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆదివాసీల సంక్షేమం కోసం పని చేస్తోందని అన్నారు.అనంతరం బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆదివాసీలు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూనే ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని అభివృద్ధి సాధించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ఆదివాసీ యువత విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు అవసరమన్నారు.కార్యక్రమంలో భాగంగా ఆదివాసి సంప్రదాయం ప్రకారం గ్రామస్తులతో కలిసి కుసుమ్ ఆలం, డా. నరేష్ జాదవ్, బోరంచు శ్రీకాంత్ రెడ్డి తదితరులు సంప్రదాయ నృత్యంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సెడమాకి ఆనందరావు, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, ఇచ్చోడా మార్కెట్ చైర్మన్ కుంర సత్యవతి కోటేష్, వైజాపూర్ గ్రామ సర్పంచ్ సీతాబాయి–వెంకట్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతి వేగంగా చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 19, 2026:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి గోదాములు, రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో ధాన్యం దిగుమతి వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం లో గల సుముఖ గోదాము, జయలక్ష్మి రైస్ మిల్ లను మండల తహసిల్దార్ వనజా రెడ్డి తో కలిసి సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా గోదాములు, రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో లారీల నుండి ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని, రోజుకు 10 నుండి 15 లారీలు దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు సి ఎం ఆర్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని, కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్తెల్లి ప్రవీణ్ జ్యోతి దంపతుల మృతి బాధాకరం

## - చాగండ్ల నరేంద్రనాథ్

**మృతుల కుటుంబానికి 5 లక్షలు అందజేసిన చాగండ్ల నరేంద్రనాథ్**

**శోకసముద్రంగా మారిన షేర్ పల్లి గ్రామం**



**మర్కూక్ మే 19(మీడియా టు డే )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం షేర్ పల్లి గ్రామానికి చెందిన ఆర్యవైశ్య నాయకుడు అత్తెల్లి ప్రవీణ్ జ్యోతి దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చిందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగండ్ల నరేంద్రనాథ్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు, అత్తెల్లి ప్రవీణ్ జ్యోతి మరణం తీరని లోటు అని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, మంచి మనిషి అందరి మన్నన పొందిన అత్తెల్లి ప్రవీణ్ నాకు మించి ఆత్మీయుడు అని, చిన్న వయసులోనే తిరిగిరాని లోకాలకు వెళ్లడం బాధాకరం అని అన్నారు.వారితో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి,మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్,నాయకులు దుర్గాప్రసాద్ తుమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుండ్ల చెరువు కొండ ప్రాంతంలో గుర్తు తెలియని మృతదేహం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 19 :**



మంగళవారం ఉదయం ఆర్మూర్ ప్రాంతంలోని గుండ్ల చెరువు పక్కన కొండ ప్రాంతంలో గల ఓపెన్ ల్యాండ్‌లో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించాగ, ఒక వ్యక్తి చనిపోయివున్నాడు అతని వయస్సు అందాదా 40 సంవత్సరాలు ఉండవచ్చు మృతదేహం కొద్దిగా ఉబ్బి పోయి ఉండడంతో మృతదేహంపై బూడిద కలర్ ఫుల్ చొక్కా ఉన్నది. నీలం రంగు ప్యాంటు, జాజు కలర్ బూట్లు ధరించి ఉన్నాడు. అతని ఎత్తు సుమారుగా 5.5 ఎత్తు ఉంటుందని ఈ సంఘటనపై ఆర్మూర్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి మార్చురి యందు తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు ఆర్మూర్ టౌన్ పోలీస్ ఎస్ హెచ్ ఓ నం. 8712659858, 8712577705, పోలీసు స్టేషన్ నం: 8712659752 ను సంప్రదించాలని పోలీసులు అధికారులు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం



**మర్కూక్ మే 19(మీడియా టు డే )** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం అన్నారు కోడూరు కరుణాకర్ రెడ్డి.మర్కూక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం చేత ఆసుపత్రిలో చికిత్స పొందిన మధుసూదన్ రెడ్డికి చికిత్స ఖర్చుల నిమిత్తం 60వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును కోడూరు కరుణాకర్ రెడ్డి నాయకుల చేతుల మీదుగా మధుసూదన్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి అంజి రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు.ప్రజలు ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి పోచిరెడ్డి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోళ్లను వేగవంతం చేయాలీ

## జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 19** జిల్లాలో జొన్నల కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆదిలాబాదు మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు ప్రక్రియను పరిశీలించి రైతులతో మాట్లాడి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జొన్నల కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన కనీస వసతులు సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేకంగా చర్చించారు. ధాన్యం రవాణాకు సంబంధించిన వాహనాల (ట్రాన్స్‌పోర్ట్) లభ్యత హమాలీల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. జొన్నలు విక్రయించిన రైతులకు నగదు చెల్లింపులు (పేమెంట్స్) సకాలంలో, వేగంగా జరిగేలా చూడాలన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్, మార్కెటింగ్, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐరన్ ధరల పెరుగుదలతో సెంట్రింగ్ కార్మికుల ఆందోళన

**నేటి నుంచి పనులు బంద్‌కు పిలుపు**

**మర్కుక్ మండల కేంద్రంలో ర్యాలీ, దీక్ష, వంటావార్పు**




**మర్కూక్ మే 19(మీడియా టు డే )** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల సెంట్రింగ్ యూనియన్ సభ్యులు మంగళవారం మండల కేంద్రంలో సెంట్రింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల ఐరన్ ధరలు విపరీతంగా పెరగడంతో సెంట్రింగ్ పనులు కొనసాగించడం కార్మికులకు భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సెంట్రింగ్ కార్మికుల రేట్లు కూడా పెంచాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు సెంట్రింగ్ పనులను బంద్ చేస్తామని యూనియన్ నాయకులు ప్రకటించారు.ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు మండల కేంద్రంలో ఒకరోజు దీక్షతో పాటు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. నేటి నుండి సెంట్రింగ్ పనులు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ బంద్‌కు కాంట్రాక్టర్లు, తాపీ కార్మికులు, ఇంటి యజమానులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తాపీ కార్మికుల యూనియన్ కూడా ఈ సమావేశంలో సహాయ సహకారాలు అందించాలని, సహకరించాలని వారు తెలిపారు. బీఎన్ఆర్‌కేఎస్ మర్కుక్ మండల అధ్యక్షులు అంకిరెడ్డిపల్లి నరసింహులు మాట్లాడుతూ కార్మికుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని రేట్లు పెంచడం అత్యవసరమన్నారు. సెంట్రింగ్ యూనియన్ నాయకులు కొంతం కిషన్, ఉపాధ్యక్షులు బాబు, సలహాదారులు నిజాముద్దీన్, ప్రధాన కార్యదర్శి మునిగడప ప్రశాంత్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె మూలన్, ఎస్కే పాషా,బక్కల రాజు,ఆసిఫ్, ప్రమోద్ కుమార్,నాగరాజు, దశరథ, స్వామి, కనకయ్య, చంద్రం తదితర కార్మికులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సుందరయ్య స్ఫూర్తి తో సమసమాజం కోసం ఉద్యమిస్తాం

## -సి పి ఎం హుజురాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 19 :** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తి తో సమసమాజం కోసం ఉద్యమిస్తామని మండల కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ హమాలీ సంఘం కార్యాలయంలో కామ్రేడ్ సుందరయ్య (41)వర్ధంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య భూసామ్య కుటుంబంలో జన్మించి నిరంతరం పేద ప్రజల కోసం పోరాటం చేసిన వ్యక్తి. తన ఆస్తి నంతా పేద ప్రజలకు పంచిపెట్టి ఈ భూస్వామ్య పెట్టుబడి దారి వ్యవస్థను రద్దు చేయాలని పోరాడారు. తన ఇంటి నుండే రెండు కుండల విధానాన్ని, రెండు గ్లాసుల పద్ధతికి వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించి నిత్యం దళితవాడలలో వారి ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడు. సామాజిక అసమానతలు రూపుమాపాలని , అవి వర్గ పోరాటం ద్వారా నే సాధ్యమని నమ్మిన సిద్ధాంతం కోసం నిస్వార్థంగా ఉన్నతమైన విలువలతో జీవించిన వ్యక్తి, మొట్టమొదటిసారి భారతదేశంలో కూలీలకు ఒక సంఘాన్ని స్థాపించి సంఘం ద్వారా కూలిపోరాటాలు, భూ పోరాటాలు, భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాలు నడిపారు. స్వాతంత్ర పోరాటంలో మరియు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం అలుపెరుగని పోరాటాన్ని చేసిన యోధులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య. సుందర్ రామిరెడ్డి గా ఉన్న తన పేరును సుందరయ్యగా మార్చుకొని అగ్రకుల అహంకారాన్ని ఆధిపత్యాన్ని వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి, పార్లమెంటుకు సహితం సైకిల్ పైన పోయి ప్రజా సమస్యలను పార్లమెంటులో చర్చించి నిడారంబర జీవితాన్ని గడిపారు. తన జీవితంలో నా అనే స్వార్థం ఉండకూడదని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకొని తన జీవితాన్ని మొత్తం ప్రజా ఉద్యమాలకు అంకితం చేసిన త్యాగశీలి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, ఆ రోజుల్లోనే భారతదేశ ఆర్థిక వ్యవస్థ మార్పు చెందాలంటే ప్రభుత్వాలు ఏ చర్యలు చేపట్టాలో సుదీర్ఘంగా పార్లమెంటులో చర్చించి ఒక ప్రత్యామ్నాయ డెవలప్మెంట్ ని ప్రభుత్వం ముందించినటువంటి నేత, ఈ దేశంలో పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందకుండా దేశం ముందుకు వెళ్లదని పాలకులు అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేసినప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని, పార్లమెంటరీ పదవులు అంటే నిస్వార్థంగా కడుపేదలకు సేవ చేయడమేనని ఆచరణ ద్వారా రుజువు చేసినటువంటి వ్యక్తి, ఈరోజు భౌతికంగా ఆయన లేనప్పటికీ ఈ సమాజంలో పేదల సంక్షేమం కోసం ఆయన మనకు అందించిన ఆశయాలు మన ముందున్నవి, ఈ దేశంలో పేద ధనిక అనే తారతమ్యం లేకుండా, సామాజిక అసమానతలు లేని ఒక సమసమాజ నిర్మాణం కోసం నిస్వార్థంగా నిరంతరం పేదల పక్షాన పోరాటం చేయడమే మనం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు . ఆయన ఆశయ సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పేదల పక్షాన రాజీలేని పోరాటాలని కొనసాగిస్తుందని తెలియజేశారు. నేటి ప్రభుత్వాలు రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులను కాలరాస్తూ పేదల పైన తమ ఉక్కు పాదాన్ని మోపుతుంది. కూలిపోరాటాలని, భూ పోరాటాలను ప్రజా ఉద్యమాలని అణచివేస్తుంది. పేద ప్రజలను దోసి బడా కార్పొరేట్ సంస్థల బోజ్జలు నింపుతుంది రానున్న కాలంలో కామ్రేడ్ సుందరయ్య స్ఫూర్తితో ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన సమరసిల పోరాటాలను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, నాయకులు, కదిరే రమేష్,ప్రతాప శ్రీనివాస్, ఇమ్మడి దేవయ్య, రాసపల్లి శంకర్, గుర్రం నాగరాజు, అందేసి రవి, మాట్ల చిరంజీవి, మల్ల మరి రవి, ప్రభు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పారదర్శకంగా చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 19, 2026:** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల, షెట్ పల్లి, కుందారం, గంగిపల్లి గ్రామపంచాయతీలను పర్యటించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి హామీ, పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. టేకుమట్లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అవసరమైన లారీలను వెంటనే సమకూర్చాలని సంబంధిత రవాణా కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని, చెత్త సేకరణ సమయానికి నిర్వహించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి నిర్దేశిత విస్తీర్ణంలో ఇంటి నిర్మాణ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని, ఆ దిశగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. షెట్‌పల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, హమాలీలు, లారీల సమన్వయంతో ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు కుందారం గ్రామంలోని ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. పనులు నాణ్యతతో చేపట్టడంతో పాటు కార్మికులకు సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక మహిళ తన భర్త మరణించడంతో ఉపాధి హామీ పథకం కూలి డబ్బులు బ్యాంక్ ఖాతాలో నిలిచిపోయాయని, ఇప్పించాలని కోరగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి బాపు లను ఆదేశించారు. గంగిపల్లి గ్రామపంచాయతీని సందర్శించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల శుభ్రత, చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ధర్మారాణి, ఏపీఎం సంతోష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పుచ్చల పల్లి సుందరయ్య వర్ధంతి



**నిడమనూరు మండలం, నల్లగొండ జిల్లా (మీడియా టుడే)** దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత,ఆదర్శ నాయకులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని నిడమనూరు మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరు కోటేష్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన విలువలతో రాజకీయాలు చేయడం కమ్యూనిస్టులకే సాధ్యమని దీనికి సుందరయ్య గారి జీవితమే ఆదర్శమని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా చిన్ననాటి నుండే పోరాటం చేసిన మహా నాయకుడిని అన్నారు. తెలంగాణలో భూస్వామ్య జమీందారీ రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం సాగించడంలో కీలకపాత్ర వహించారని,వ్యవసాయ కార్మికులకు కూలీ పెరగాలని, భూమి పంచాలని సంఘం సంఘం పెట్టి కూలి భూమి పోరాటాలు చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, నల్లబోతు సోమయ్య,మల్లికంటి చంద్రశేఖర్,ఆకారపు నరేష్, వెంపటి మహేష్,ఇంజమూరి శివ,కొంచెం శేఖర్,ముత్యాల కేశవులు,కోదండ చరణ్ రాజు, గుప్త శ్రీనివాస్ రెడ్డి,నడ్డి నాగరాజు,బొడ్డు లింగయ్య, వెంకటమ్మ సాంబయ్య మేరమ్మ, తదితరులు పాల్గొన్నారు

# శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులకు వెన్నెముకగా సాయుధ సిబ్బంది

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 19** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులకు వెన్నెముకగా ఉంటూ తమ వంతు పాత్ర పోషిస్తూ ప్రజారక్షణలో కీలకంగా వ్యవహరిస్తున్న సాయుధ సిబ్బంది పాత్ర గొప్పదని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అభివర్ణించారు.మంగళ వారం సాయిధ సిబ్బందతో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి వారికి ఉన్నా సమస్యలను అడిగారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న నిర్భయంగా ఉన్నతాధికారులను సంప్రదించి సామరస్యంగా లేదా చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని తెలిపారు. పిల్లలకు మంచి చదువును అందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, భవిష్యత్తుపై ఎలాంటి సమస్యలు ఉన్నా జిల్లాలో ఉన్న ఐపీఎస్ అధికారుల సలహాలను సూచనలను తీసుకోవచ్చని హితవు పలికారు. మంచి ప్రవర్తనతో ప్రజలలో పోలీసుల కీర్తి ప్రతిష్టలు పెరిగిన విధుల నిర్వహణ చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెడు అలవాట్లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. సిబ్బంది అందరూ ఇతరులకు ఇచ్చే ష్యూరిటీల విషయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సిబ్బంది అందరికీ ఒక చక్కటి టర్మ్ పాలసీ, హెల్త్ పాలసీ తీసుకోవడం మంచిదని, కష్టకాలంలో ఎవరి సహాయం అవసరం లేకుండా అవి ఉపయోగపడతాయని సూచించారు. పోలీసు ముఖ్య కార్యాలయం నందు ఎలాంటి సమస్యలున్న నేరుగా సిబ్బందిని సంప్రదించవద్దని, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుని ద్వారా తమ సమస్యలను పూర్తి చేసుకోవాలని తెలిపారు. సిబ్బందికి కుటుంబంలో మరియు సమాజంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కి సిబ్బంది పలువురు తమ వ్యక్తిగత సమస్యలను మరియు శాఖ పరమైన సమస్యలను తెలియజేయడం జరిగింది, వాటిని తక్షణమే పరిష్కరిస్తానని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఏఆర్ డిఎస్పి కమతం ఇంద్ర వర్ధన్, ఆర్ఐలు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఆర్ఎస్ఐలు దేవేందర్, వినోద్, మహేష్, గబ్బర్ సింగ్, ఆశన్న, ఏ ఆర్ ఎస్ ఐ లు హెడ్ కానిస్టేబుళ్లు కానిస్టేబుల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# KBR జాతీయ ఉద్యానవనం ను పరిరక్షించుకుందాం

**అభివృద్ధి పేరుతో చట్టాలను ఉల్లంగించొద్దు-పర్యావరణాన్ని నాశనం చేయొద్దు**

**ఆర్టికల్ 48ఏ మరియు 51ఏ సూత్రాలకు అనుగుణంగా పౌరసమాజం బాధ్యత తీసుకోవాలి**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 19:**
కేబీఆర్ పార్క్ చుట్టూ 25 – 35 మీటర్ల మేర ఉండే ఈ ఎస్ జెడ్ (జుగ్గా) పరిధిలో చెట్లను నరకడం పై సుప్రీంకోర్టు నిన్న (మే 18నాడు)స్టే ఆర్డర్ జారీ చేసింది. హైదరాబాద్ పచ్చదనానికి రక్షణ కవచంగా ఉండే పర్యావరణ సున్నితమైన జోన్ (జుగ్గా) ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తూ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. మధ్యంతర ఉపశమనం కల్పించడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించడాన్ని సవాలు చేస్తూ కాజల్ మహేశ్వరి దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరుపుతూ జస్టిస్ బి.వి నాగారత్న మరియు జస్టిస్ ఉజ్జల్ భూయాన్ లతో తో కూడిన ధర్మాసనం ఈ మధ్యంతర ఆదేశాన్ని జారీ చేసింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కే.వివేక్ రెడ్డి వాదించారు. గతంలో కేబీఆర్ జాతీయ ఉద్యానవనం చుట్టూ ఉన్న పర్యావరణ సున్నిత ప్రాంతం (జుగ్గా) వెడల్పును 3 నుండి 29.8 మీటర్ల పరిధికి తగ్గించడానికి పిటిషనర్ సవాలు చేశారు.ముఖ్యమైన జాతీయ పార్కు చుట్టూ ఇంత తక్కువ నిడివి కల రక్షిత ప్రాంతం సరికాదు అని వాదించారు.పిటిషన్ ప్రకారం,ఈ తగ్గింపు ఏ శాస్త్రీయ పర్యావరణ అంచనా పై ఆధారపడలేదు.కేవలం భూ సేకరణను తగ్గించడంతో సహా మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కొరకు ఈ విధంగా చేశారు.ప్రజాభిప్రాయ సేకరణ చేసి నోటిఫికేషన్ ఇచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పట్లో తప్పుడు సమాచారం ఇచ్చింది.

**ప్రముఖుల అభిప్రాయాలు:**
సుప్రీంకోర్టు ఇదివరకు సూచించిన 10 మీటర్లు లేదా కనీసం ఒక కిలోమీటరు బఫర్ కాదు,మొదట ప్రతిపాదించిన 25 – 35 మీటర్ల పరిమితి పరిధి కూడా కాదు, కొన్నిచోట్ల కాసు బ్రహ్మానందరెడ్డి జాతీయ పార్కు చుట్టూ కేవలం మూడు మీటర్లు బఫర్ జోనును మాత్రమే వదిలి వేస్తున్నారు.పార్కుకు ఊపిరి ఆడకుండా ఒకటి లేదా రెండు..కాకుండా ఏకంగా ఏడు పై ఓవర్లు అండర్ పాసులు కట్టే ప్రణాళికలో ఉన్నారు.ఈ నిర్మాణాల వల్ల పగలు,రాత్రి అని తేడా లేకుండా నిరంతరం కాంక్రీట్ తో ట్రాఫిక్,వేడి శబ్దం కాంతి కాలుష్యం కమ్ముకొని క్రమంగా పార్కులో ఉండే సున్నితమైన పర్యావరణ వ్యవస్థను నాశనం చేస్తుంది.అని కేబీఆర్ పార్కును పరిరక్షించేందుకు జరుగుతున్న న్యాయపోరాటంలో పిటిషనర్ "సేవ్ కేబీఆర్ ఉద్యమ ప్రధాన కార్యకర్త అయిన కాజల్ మహేశ్వరి" అన్నారు.?? సుస్థిరత పరిశోధకుడు,పర్యావరణ వేత్త అయిన మాజీ సైనికుడు మేజర్ సందీప్ ఖురానా ఇలా పేర్కొన్నారు.ప్రజా విచారణ అనేది కేవలం ఒక విధానపరమైన లాంచనం లేదా తూతూ మంత్రపు ప్రక్రియ కాదు.ఇది ఒక చట్టబద్ధమైన అవసరం.పెద్ద ఎత్తున ప్రజా అభ్యంతరాలు స్వీకరించడానికి ఇదొక ప్రజాస్వామ్య ప్రక్రియ.ఆయన ఇలా మాట్లాడుతూ ఒకవేళ అలాంటి విచారణ జరపకుండా ఆ ప్రక్రియ చేసినట్లు కోర్టును తప్పుదోవ పట్టిస్తే, అది జుగ్గా నోటిఫికేషన్ చట్టబద్ధతను డోలాయమానంలో పెట్టడమే అని అన్నారు.?? నేను ఈ ఉద్యమం మొదలైనప్పటి నుంచి దీనితో అనుబంధంగా కలిగి ఉన్నాను. 2016లో హైకోర్టులో ఎస్ఆర్డిపి (ా=ఖ్రా)ప్రాజెక్టును సవాలు కూడా చేశాను.అని టైమ్స్ ఆఫ్ ఇండియా మాజీ ప్రెసిడెంట్ ఎడిటర్ మరియు పర్యావరణ మద్దతుదారు కింగ్షుక్ నాగ్ అన్నారు.ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చట్టపరమైన సవాళ్ల గురించిన పూర్తిగా అవగాహన ఉన్నది. (ఎ–జ×x) అనేక ఫ్లైఓవర్లు మరియు అండర్ పాస్లతో కూడిన ఒక సమీకృత ప్రాజెక్టు. దీనికి ఒక కాంటాక్టర్ ద్వారా అమలు చేసేందుకు వీలుగా వేరువేరు భాగాలుగా విభజించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.సమగ్ర పర్యావరణ ప్రభావ అంచనా పరిశీలనను తప్పించుకోవడానికి ఈ చర్య ఉద్దేశించబడిందనే ఆరోపణ తీవ్ర ఆందోళనలు రికెత్తిస్తుంది .?? స్పష్టమైన న్యాయపరమైన ఆదేశాలు ఉన్నప్పటికీ,తెలంగాణ ప్రభుత్వం జిహెచ్ఎంసి 11.08.2021 నాటి స్టే ఆర్డర్ ను ఉల్లంఘించి చెట్ల నరికివేత,తవ్వకాల పనులను కొనసాగించాలని ఆరోపణలు ఉన్నాయి.అని ప్రముఖ పర్యావరణ విధాన విశ్లేషకులు డాక్టర్ నరసింహారెడ్డి దొంతి అన్నారు.కాసు బ్రహ్మానందరెడ్డి జాతీయ పార్కు చుట్టూ ఉన్న పర్యావరణ సున్నిత మండలం ప్రక్రియ అసంపూర్తిగా మిగిలిపోయింది.అయినప్పటికీ ఎటువంటి ముందస్తు చర్యలు లేకుండా కోలుకోలేని పర్యావరణ నష్టాన్ని కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. తాత్కాలిక ఉపశమనం కోరుతూ హైకోర్టుకు వెళితే మే 5వ తేదీకి వాయిదా వేసింది.ఆ తర్వాత కోర్టు సెలవుల్లోకి వెళ్లేంతవరకు కేసును మరింత వాయిదా వేసింది.?? అధికారులు వాదిస్తున్నట్టుగా హెచసి టి ఐ(ఎ–జ×x) ప్రాజెక్టు కార్బన్ ఉద్గారాలను తగ్గించదు.పైగా వాటిని తీవ్రతరం చేసే ప్రమాదం ఉంది. ఎక్కువ వాహన ట్రాఫిక్ వల్ల ఉష్ణోగ్రతను గాలి నాణ్యతను నియంత్రించే కీలకమైన పట్టణ పచ్చదనం మనం కోల్పోతాము అని పర్యావరణ ఇంజనీర్ ఐఐటీ బొంబాయి మాజీ ప్రొఫెసర్ సాగర్ ధార అన్నారు. కాసు బ్రహ్మానంద రెడ్డి జాతీయ పార్కు కేవలం జీవవైవిధ్య హాట్ స్పాట్ ప్రాంతమే కాదు పెరుగుతున్న వేడి,కాలుష్యం నుండి హైదరాబాదును కాపాడే ఒక కీలకమైన ప్రజా ఉమ్మడి ఆస్తి.పర్యావరణ పరిరక్షణకు అవసరమైన ప్రాంతాలను కాపాడటం పర్యావరణ న్యాయ సూత్రాలను నిలబెట్టడం ఎంత అత్యవసరమో సుప్రీంకోర్టు జోక్యం స్పష్టం చేస్తుంది.మేము బాధ్యత గల పౌరులుగా పౌర సమాజం మరియు మీడియాను అప్రమత్తంగా ఉండమని కోరుతున్నాము.స్వల్పకాలిక పట్టణ ప్రాజెక్టుల కోసం హైదరాబాదులో అరకొరగా మిగిలి ఉన్న పర్యావరణ వారసత్వాన్ని బలిపెట్టకూడదు. సేవ్ కేబీఆర్ ఉద్యమం హైదరాబాద్

# అమ్మాయిలు ఆన్‌లైన్ పరిచయాల వల్ల జీవితం నాశనం

**- అసభ్యకరంగా వ్యవహరిస్తే ప్రోక్రో కేసు నమోదు.**

**-ఎస్ఐ శేఖర్ రెడ్డి.**



**మహబూబ్‌నగర్. మే19(మీడియా టుడే):–**
మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మంగళవారం ఆయా గ్రామంలో గల కిషోర బాలికల సంఘం సభ్యుల సమావేశంలో ఎస్ఐ శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రోజురోజు పెరుగుతున్న ఆన్ లైన్ పరిచయాల వల్ల అమ్మాయిల జీవితాలు నాశనం అవుతున్నాయి. వారి జీవితం వారి చేతిలో ఉంటుంది. ఆన్ లైన్ పరిచయాలకు మోసపోకూడదు అన్నారు.సురక్షితమైన గ్రామాన్ని మెరుగుపరచడంలో ముందుండాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అమ్మాయిలకు మాత్రమే పెళ్లి చేయాలి, మైనర్ బాలికల పెళ్లిళ్లు అవుతున్నట్లయితే సమాచారం ఇవ్వాలని తెలిపారు. అమ్మాయిలను గ్రామాల్లో అసభ్యకరంగా వ్యవహరించే వ్యక్తులపైన సమాచారం ఇచ్చినట్లయితే ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిలపై ప్రోక్రో కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మల్లికార్జున్. గ్రామ సర్పంచ్ రేవంత్ రెడ్డి ఏపీఎం రజిత, సిసిలు, ఆశ వర్కర్లు, వివో, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన బెల్లంకొండ రవి

**నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం: బెల్లంకొండ రవి**



**అనంతగిరి ఏప్రిల్ 19 మీడియా టుడే –:**
కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఎన్నారై రవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెల్లంకొండ రవి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలవరం గ్రామంలోని స్థానిక సంస్థల అభివృద్ధితో పాటు కోదాడ నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు.

**విద్య, వైద్యం రంగాలకు సహకారం**
నియోజకవర్గ అభివృద్ధిలో ఎన్నారైగా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని బెల్లంకొండ రవి ఎమ్మెల్యేకు స్పష్టం చేశారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన సేవా కార్యక్రమాల్లో ముందుండి సహకరిస్తానని తెలిపారు.

# ప్రజా దర్బార్ దరఖాస్తుల పరిష్కారాన్ని సత్వరమే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర**



**నేలకొండపల్లి మే19 మీడియా టుడే**
నేలకొండపల్లి మండలంలో ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారాన్ని సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రజా దర్బార్ దరఖాస్తుల పరిష్కారంపై రెవెన్యూ శాఖతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను అస్తమానం ఆఫీసుల చుట్టూ తిప్పించుకోకుండా సత్వర పరిష్కారానికి అవకాశం ఉన్న ప్రతి దరఖాస్తును తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. అవకాశం లేనిపక్షంలో అందుకు అవసరమైన కారణాన్ని అర్జీదారునికి వివరించి ప్రభుత్వం అధికారుల పట్ల నమ్మకం కలిగించేలా, విశ్వాసం పెంచేలా వారికి అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులలో రెవెన్యూ సంబంధిత వినతులపై గ్రామ పరిపాలన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మండల వ్యాప్తంగా వచ్చిన మొత్తం దరఖాస్తులలో పరిష్కార యోగ్యమైన ప్రతి అర్జీ పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో పాజిటివ్ దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. సాదా బైనామ భూభారతి తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సమస్యలపై తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారులతో ఆయన స్వయంగా మాట్లాడి సమస్యల పరిష్కారం పట్ల అవగాహన కల్పించారు. మండలంలోని కోరట్లగూడెం గ్రామంలోని చేపల చెరువులో సంబంధిత నిర్వాహకులు కోళ్ల వ్యర్థాలు, కలుపుతున్నారని చెప్పిన పట్టించుకోవట్లేదని ఇచ్చిన ఫిర్యాదుపై పబ్లిక్ న్యూసెన్స్ యాక్ట్ ద్వారా కేసు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాంప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలలో బలవంతంగ పనిచేయిస్తున్నారని ఫిర్యాదు

**-తక్షణమే స్పందించి అధికారుల అకాస్మిత తనిఖీలు**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 19 :**
ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో లీగల్ అధికారుల ఆదేశాల మేరకు ఆర్మూర్, ఆలూర్ మండలాలలోని దేగం, మగ్గిడి గ్రామాలలోని ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులను బలవంతంగా పనులు చేయిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి, ఆర్మూర్ సీనియర్ న్యాయమూర్తి శ్రీదేవి లేబర్, రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం ఆకస్మిక తనిఖీలు చేసి ఇటుక బట్టి కార్మికులకు విముక్తి కల్పించారు. గ్రామాలలో పనిచేస్తున్న ఇటుక బట్టి కార్మికుల దినస్థితిని చూసి జిల్లా న్యాయమూర్తి చలించి కన్నీరు పెట్టుకున్నారు. కార్మికులను ఒక్కొక్కరిగా పిలిచించి వారి బాధలను అడిగి తెలుసుకున్నారు.రోజువారీగా పనిచేయని కార్మికులను రూమ్ లో బంధించి మహిళలను చితక భాదారని న్యాయమూర్తి దృష్టికి కార్మికులు తీసుకోవచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి మాట్లాడుతూతెల్లవారుజామున ఉదయం 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు కార్మికులకు పనిచేయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో ఉందని చెప్పారు. ఇటుక బట్టే కార్మికులకు కనీస వసతులు కల్పించకపోవడం, కనీస వేతనాలు చెల్లించకపోవడం, కార్మికులను శారీరకంగా ఇబ్బందులకు గురి చేయడం, లేబర్ చట్టాలను పాటించకపోవడం కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇటుక బట్టి క్యాంపు నుండి పారిపోయిన వ్యక్తి హైదరాబాద్ లీగల్ సర్వీస్ అథారిటీలో సంప్రదించారన్నారు. లేబర్ రికార్డ్స్ మైంటైన్ చేయకపోవడం, కనీస వసతులు కల్పించకపోవడం పని చేయించడం స్పష్టంగా కనబడిందని చెప్పారు.1000 మంది పైగా ఇటుక బట్టి కార్మికులను రిస్క్యూ చేసి షెల్టర్ కల్పించి రెవెన్యూ డిపార్ట్మెంట్ తో మాట్లాడి, సదుపాయలతో పాటు వారికి రావాల్సిన నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటుకబట్టి కార్మికులను వారి సొంత గ్రామాలకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. లేబర్ చట్టాలకు విరుద్ధంగా నడుపుతున్న ఇటుక బట్టి యజమానులపై చట్టరిత్య చర్యలు తీసుకొని సీజ్ చేయవలసిందిగా ఎమ్మార్వో, సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# జూన్2నుంచిఅర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు,పింఛన్లు మంజూరు

**నేలకొండపల్లి మండలకాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడుకొడాలిగోవిందరావు**



**నేలకొండపల్లిమే19(మీడియాటుడే,)**
తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం జూన్2నుంచి అర్హులైన వారికి ఇందిరమ్మెండ్లు పింఛన్లు మంజూరు చేస్తుందని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు చెప్పారు. నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత తొలిసారిగా నేలకొండపల్లిలో ఆయన మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ.మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఎవరైనా ఉంటే జూన్ రెండు నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కార్యక్రమం జరుగుతుందని ఆయన చెప్పారు. ఇప్పటికే మంత్రి పొంగుడేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గమైన పాలేరు నియోజకవర్గంలోలో ప్రతి మండలంలోప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల దగ్గర నుంచి వారికి సంబంధించిన సమస్యలపై దరఖాస్తుల స్వీకరించారని అందులో ఇండ్లు కావాలని దరఖాస్తు చేసిన అర్హులకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని గోవిందరావు చెప్పారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని. అర్హులైన వారికి పింఛన్లు కూడా ప్రభుత్వంమంజూరు చేస్తుందని గోవిందరావు చెప్పారు.గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదన్నారు. రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డులు మంజూరు చేసిందని చెప్పారు. రేషన్ కార్డు రానివారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి పదవి చేపట్టిన తర్వాత నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని గోవింద రావు చెప్పారు.

# కార్పొరేట్ ఇంటర్ కళాశాలలో ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఇందిరా**



**భూపాలపల్లి మీడియా టుడే మే 19:**
ప్రభుత్వ పాఠశాలలో చదివి మార్చి2026 లో జరిగిన10 తరగతి పరీక్షల్లో 7.0 జిపిఏ ఆపై సాధించినఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈబీసీ, మైనార్టీ, వికలాంగ విద్యార్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు లు కొరబడుచున్నవి అని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఇందిరా తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు వెబ్ ™dÕ{Ùwww .telanganaepass .cgg.gov.iఅదరఖాస్తుచేసుకోవడానికి ప్రారంభతేదీ20-05-2026 నుండి05-06-2026 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కావలసిన ధృవపత్రాలు1. కులము, నివాసము, మీసేవ ద్వారా తీసుకొనబడినవి.2. ఆదాయ ధ్రువీకరణ పత్రం ఈ సంవత్సరం మీ సేవ నుండి తీసుకొనబడినది మాత్రమే,3 ఎస్ ఎస్ సి మార్కుల మెమో హెడ్మాస్టర్ సంతకంతో,4. ఆధార్ కార్డు,5. రేషన్ కార్డ్,6.బ్యాంక్ పాస్ బుక్,7.వికలాంగుల ధ్రువీకరణ పత్రము వికలాంగులకు మాత్రమే,8.స్టడీ సర్టిఫికెట్లు (4వ తరగతి నుండి10 తరగతి వరకు తెలంగాణ రాష్ట్రంలో చదివి ఉండాలి)9. హాస్టల్ బోన ఫైడ్ సర్టిఫికెట్ (ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, హాస్టల్/ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు / బెస్ట్ అవలబుల్ స్కూల్ విద్యార్థులకు మాత్రమే)10.పాస్ ఫోటో సైజ్ ఫోటోలు (2) తేదీ20-05-2026 నుండి05-06-2026 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్రీమతి ఈ ఇందిరా తెలియజేశారు.

# మెదక్ మండల అధ్యక్షులుగా మార్గం.నాగరాజు నియామకం



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 19**
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా రాజిపల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, మార్గం నాగరాజు నియామకం అయ్యారు.మంగళవారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు మెదక్ జిల్లాలోని మండలాల అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అందులో భాగంగానే మెదక్ మండలానికి నాగరాజు ను నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మెదక్ కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు కార్యకర్తలకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మండలం లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

# సన్మానం







**రాయికల్–మీడియా టుడే–మే 19:**
రాయికల్ పట్టణానికి చెందిన ఆడేపు రాజమౌళి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా నియామకం అయిన సందర్భంగా ఎస్సై సుధీర్ రావు....ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ భూమేష్ లు మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ చాలా బాధ్యతతో కూడిన పదవి అని, ప్రజలకు అన్ని విధాల మేలు, న్యాయం జరిగేటట్లు చూడాలని.. సూచించారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ సుందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# అక్రిడేషన్ దరఖాస్తుల్లో అక్రమాలకు చెక్

**తప్పుడు వివరాలు ఇస్తే చీటింగ్ కేసులు**

**. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: డీపీఆర్వో స్వర్ణలత**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (మే, 19):**

2026-28 సంవత్సరానికి గాను అక్రిడేషన్ కార్డుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరు మండల రిపోర్టర్లు ఇతర సంస్థలు, ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు చేస్తూ కూడా రిపోర్టర్లుగా దరఖాస్తు చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు మంగళవారం జిల్లా పౌర సంబంధాల అధికారి స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర సంస్థలు, ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు చేస్తూ లేదా ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతూ రిపోర్టర్‌గా దరఖాస్తు చేసిన వారిపై ప్రభుత్వం చీటింగ్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు చేపడుతుందని ఆమె హెచ్చరించారు. అంతేకాకుండా వారు పనిచేస్తున్న సంస్థలు లేదా సంబంధిత శాఖల్లో సస్పెన్షన్ చర్యలు ఎదుర్కొనే అవకాశం కూడా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఇటువంటి పరిస్థితుల్లో దరఖాస్తు చేసుకున్న వారు ఎవరైనా ఉంటే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో తమ దరఖాస్తులను తొలగించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, చీటింగ్ కేసుల కింద చర్యలు చేపట్టడం జరుగుతుందని డీపీఆర్వో స్వర్ణలత స్పష్టం చేశారు.

# 20న మెడికల్ షాపుల బంద్

**బంద్‌ను బహిష్కరిస్తున్న ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం**



**సంగారెడ్డి జిల్లా బ్యూరో మే 29.**

జిన్నారం మండలం, ఐడియా బొల్లారం లో ఆన్‌లైన్ ఫార్మసీల విక్రయాలను నిరసిస్తూ ఆల్ ఇండియా డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 20న నిర్వహించనున్న దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్‌ను బహిష్కరిస్తున్నట్లు ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘాలు ప్రకటించాయి. ఆదివారం ఐడీఏ బొల్లారం, జిన్నారం మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి బంద్‌కు సంబంధించి పోస్టర్లు విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా మెడికల్ షాప్స్ అసోసియేషన్ సభ్యుడు సర్దార్ బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ లోటపు మురళీ రాజు మాట్లాడుతూ.. అక్రమ ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆన్‌లైన్ విక్రయాల వల్ల మార్కెట్‌లో నకిలీ మందులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రభుత్వ ప్రమాణాలను పాటించకుండా జరుగుతున్న ఆన్‌లైన్ విక్రయాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫార్మసిస్ట్‌ల అర్హతలను తుంగలో తొక్కుతూ ఆన్‌లైన్ గోడీలకు విపరీత ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నిశాంత్ రెడ్డి,గోవర్ధన్, దేవేందర్, రమామౌళి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం డిపో తెలంగాణ మజ్దూర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**ఇబ్రహీంపట్నం, మే 19(మీడియా టుడ**

ఇబ్రహీంపట్నం డిపోలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి ఆర్ చందర్ ఆద్వర్యంలో ఎన్నిక నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఇబ్రహీంపట్నం డిపో టీ ఎం యు అధ్యక్షునిగా టి.ఎస్. రెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఎం సీ జంగయ్య, ఉపాధ్యక్షుడిగా బుగ్గ రాములు ,యాదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రవీణ్ కుమార్ , కోశాధికారి గా జి ఎస్ రెడ్డి ,ప్రచార కార్యదర్శి గా గంధం యాదగిరి లను ఎన్నిక చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం నూతన కమిటీ అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మార్చిస్టు మహానీయుడు పుచ్చలపల్లి ఆశయ సాధనకు ఉద్యమించాలి

**సిపిఐ(ఎం) జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, పిలుపు**



**నేలకొండపల్లి మే19 మీడియా టుడే**

మార్చుస్టు పార్టీ మహానీయుడు అమరజీవి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలని పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరావు, మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ దిమ్మెను వారు ఆవిష్కరించి సుందరయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య 41 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచారని, వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించారన్నారు. ఆనాడే వ్యవసాయ కూలీల కోసం సంఘం పెట్టి కూలీల తరఫున పోరాడిన మహానేతని కొనియాడారు. సుందరయ్య భూస్వామ్య, ఉన్నత కుటుంబంలో జన్మించిన నిత్యం పేదల కోసం పోరాడుతూ నిరాడంబర జీవితాన్ని గడుపుతూ అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. తెలంగాణలో భూస్వాములు జాగిరిదారుల పెత్తనాల వ్యతిరేకంగా ఉధృతమైన పోరాటాలు నిర్వహించారని చెప్పారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల పైన పన్నుల భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచారన్నారు. ఒకపక్క పొదుపు పథకాలు చెప్తూనే వారే విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. పేదలపై భారాలు మోపకుండా వారు తీసుకుంటున్న జీతాలు వారి కాన్వాయుల ఖర్చులను ముందుగా తగ్గించుకోవాలని సూచించారు. వ్యవసాయ కూలీలకు ఆసరాగా ఉన్న మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, రావెళ్ల సుదర్శన్ రావు, మండల నాయకులు మందడపు మురళీకృష్ణ, మహిళా సంఘం నాయకురాలు శ్రీదేవి, మున్నంగి లక్ష్మి, వెంకన్న, గురజాల ఉపేందర్, దేగల హరి ప్రసాద్, నాగమణి, గురవయ్య, కె.వి చారి, పార్టీ టౌన్ అధ్యక్షులు కొత్తూరు వెంకటాచారి, వల్లంచెట్ల భాస్కరరావు, మల్లికార్జున్, బొడ్డు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులేకుండా తెలంగాణ సీఎం ఎవరు కాలేరు ఐపి గుప్తా

**నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ**

**పదవులు కాదు ముదిరాజులకు, ఏకం కావడం ముఖ్యం ఐ ఐ పి పార్టీ జాతీయ అధ్యక్షుడు ఇంద్రజిత్తు ప్రసాద్ గుప్తా**






**హైదరాబాద్ మే 19 (మీడియా టుడే):**

హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించినటువంటి కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథి ఇంద్రజిత్తు ప్రసాద్ గుప్తా సభ అధ్యక్షతన డీ,కే మౌరి తెలంగాణ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నటువంటి ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ గా మర్రి , ప్రభాకర్ ముదిరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల నీలకంఠం ముదిరాజ్‌హనుమంతరావు వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్షపతి ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ ,అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినటువంటి ప్రతినిధి కోటేశ్వరరావును ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్ ముదిరాజ్ , పిట్టల మోహన రాజ్ ముదిరాజ్ బాలస్వామి ముదిరాజ్ కామరపు రాజేందర్ సతీష్ ముదిరాజ్ శ్రీనివాస్ ముదిరాజ్ కర్ణాటక ఐఐపి పార్టీ ఇంచార్జ్ అంబరీష్ ఉప్పల్ శ్రీనివాస్ ముదిరాజ్ జర్నలిస్టు వీరితోపాటు, ఐ ఐ పి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కిడ్నీలు పాడైపోయినాయి అని జక్కు వినయ్ అనే యువకుడు మనస్తావంతో ఆత్మహత్య

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే మే 19:**



జిల్లాలోని గణపురం మండల కేంద్రానికి చెందిన జక్కు వినయ్(22) అనే యువకుడు కిడ్నీల వ్యాధి సమస్యతో బాధపడుతూ ఎన్నో హాస్పటల్ తిరిగి వైద్యము చేయించుకున్న నయం కాకపోవడంతో మనస్థాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబ సభ్యులు ప్రైవేట్ హాస్పటల్ కు తరలించి వైద్యము చేయుచుండగా మంగళవారం ఉదయం 10 గంటలకు చనిపోయినట్లు ప్రైవేట్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు.మృతుడి తండ్రి జక్కు రవీందర్ తన కొడుకు కిడ్నీ వ్యాధి సమస్యతో పురుగుల మందు తాగి వైద్యం పొందుతూ చనిపోయినట్లు గణపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని శవా పంచనామా నిర్వహించినట్లు గణపురం ఎస్ఐ బి అశోక్ తెలిపారు.యువకుడు మనస్థాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గణపురం ఎస్సై తెలిపారు.శవాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.పోస్టు అనంతరం గ్రామంలో అంతక్రియలు నిర్వహించారు .దాదాపు22 సంవత్సరాల యువకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# సరస్వతి అంత పుష్కరాల పనుల్లో మిగిలిన పనులను బుధవారం వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి మీడియ టుడే మే 19 :**

జిల్లాలోని మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో ఈనెల 21 నుండి జూన్ 1వ తేదీ వరకు జరిగే సరస్వతి అంత్య పుష్కరాల పనుల్లో మిగిలిన పనులను బుధవారం వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.మంగళవారం కాళేశ్వరం లో సరస్వతి ఘాట్, గోదావరి నది ఒడ్డు, టెంట్ సిటీ, మ్యూజియం తదితర ప్రాంతాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాట్ల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, మిగిలిన పనులను రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.మ్యూజియం పనులు పూర్తికాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమయానికి సిద్ధం చేయాలని,పరిశుభ్రత, భద్రత,తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.భక్తులు నదిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆశోక్ కుమార్,విజయలక్ష్మి,డిఆర్వో వసంత కుమారి,డిఎస్పీ సూర్య నారాయణ,ఆర్డిఓ రవీందర్, దేవస్థానం ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాపై నిఘా

**చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కరీంనగర్ సీపీ గౌష్ ఆలం**

**రిజిస్టర్‌లు, సీసీ కెమెరాల పనితీరు పరిశీలన**

**ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి ఆదేశం**

**ఉమ్మడి కరీంనగర్**

రానున్న బక్రీద్ పండగను పురస్కరించుకుని పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం ఐపీఎస్ గారు మంగళవారంనాడు కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.?కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని కొత్తపల్లి మండలం చింతకుంట, గంగాధర మండలం తుర్కాసినగర్, మరియు చొప్పదండి మండలంలోని ఆర్నకొండ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్టులను సీపీ స్వయంగా సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.తనిఖీల్లో భాగంగా సీపీ గౌష్ ఆలం కింది అంశాలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు:క్షుణ్ణంగా వాహనాల తనిఖీ: చెక్ పోస్టుల గుండా వెళ్లే ప్రతి అనుమానాస్పద వాహనాన్ని, ముఖ్యంగా రవాణా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. చట్టవ్యతిరేకంగా పశువులను తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.రికార్డుల పరిశీలన: చెక్ పోస్టులలో నిర్వహిస్తున్న తనిఖీ రిజిస్టర్‌లను నిశితంగా పరిశీలించి, ప్రతి వాహనం వివరాలను నమోదు చేయాలని సూచించారు.సీసీ కెమెరాల నిఘా: చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును గమనించారు. నిరంతరం నిఘా కొనసాగేలా సాంకేతికతను ఉపయోగించుకోవాలన్నారు.సిబ్బందికి వసతులు: చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి కల్పించిన మౌలిక వసతులను సీపీ పరిశీలించారు. ఎండ తీవ్రత దృష్ట్యా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.